అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

ఆదివారం 08-12-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి: 10 సంచిక: 339 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెలిలో సోపతి వెల: 8.00





(ఫైల్)

దార్శనికుడు ఏచూరి

బాబ్రీ మసీదు కూల్చివేతను ముందే గ్రహించారు : సీపీఐ(ఎం)సమన్వయకర్త ప్రకాశ్ కరత్

సీతారాం ఏచూరి రచించిన పుస్తకాలు విడుదల

న్యూఢిల్లీ : సంస్కృతి, మీడియా, సైన్స్, లౌకికవాదం ఆధారంగా దివంగత సీపీఐ (ఎం) నేత సీతారాం ఏచూరి రచించిన మూడు పుస్తకాలను శుక్రవారం విడుదల చేశారు. వీటిని సఫ్దర్ హష్మీ మెమోరియల్ ట్రస్ట్, తులికా బుక్స్ ప్రచురించాయి. విడుదలైన వాటిలో 1993లో ఏచూరి రచించిన ఆంగ్ల పుస్తకానికి హిందీ అనువాదం 'హిందూ రాష్ట్ర హై క్యా'తో పాటు 'ది ఫైట్ ఫర్ ది రిపబ్లిక్', 'రిఫ్లెక్షన్స్ ఆన్ కల్చర్, మీడియా అండ్ సైన్స్' పుస్తకాలు ఉన్నాయి. 'ది ఫైట్ ఫర్ ది రిపబ్లిక్'లో మూడు వ్యాసాలు ఉన్నాయి. వీటిలో రెండు హిందుత్వకు, ఒకటి ఇండియా ఎట్ సెవెంటీ ఫైవ్‌కు చెందినది. ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్, జేఎన్‌యూ సెంటర్ ఫర్ ఎకనమిక్ స్టడీస్ అండ్ ప్లానింగ్‌లో ఎమెరిటస్ ప్రొఫెసర్ సీపీ చంద్రశేఖర్, సహమత్‌కు చెందిన రామ్ రహమాన్, న్యాయవాది రాజు రామచంద్రన్, లోక్‌లహర్ సంపాదకుడు రాజేంద్ర శర్మ సమక్షంలో సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, సమన్వయకర్త ప్రకాష్ కరత్ ఈ పుస్తకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కరత్ ప్రసంగిస్తూ 'బాబ్రీ మసీదును ధ్వంసం ...13లో

వాట్సాప్ దొంగలు

కోడ్ షేర్ చేస్తే అకౌంట్ అంతే

స్నేహితులు, బంధువులనూ ట్రాప్ చేస్తారు

సెలబ్రిటీలనూ వదలని హ్యాకర్లు



3లో..

శాఖాహార భోజనం ప్రియం

ఏడు శాతం పెరిగిన ప్లేట్ మీల్స్ వ్యయం

పెరిగిన ఆలు, టమాటా ధరల ఎఫెక్ట్

మాంసాహార థాలీ రెండు శాతం ప్రియం : క్రిసిల్ రిపోర్ట్ 13లో..



మేం ఓడినా ప్రజల్లోనే ఉన్నాం

కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోనే

మాజీ సీఎం అసెంబ్లీకి రావాలి..అనుభవాలను పంచుకోవాలి

- ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- ఎస్ఎల్‌బీసీ, ఉదయ సముద్రం పూర్తి చేస్తాం
- ప్రాజెక్టులకు గ్రీన్ చానల్ ద్వారా నిధుల విడుదల
- సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి.

కాంగ్రెస్ నేతలు ఓడినా ప్రజల్లోనే ఉన్నారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌస్‌లోనే ఉంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి..అనుభవాలను పంచుకోవాలని సూచించారు."ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎస్ఎల్‌బీసీ, ఉదయ సముద్రం ప్రాజెక్టులను పూర్తి చేస్తాం.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తున్నాం.." అని సీఎం ప్రకటించారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల వద్ద ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్‌ను శనివారం ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని 2వ యూనిట్‌ను ప్రారంభించారు. నల్లగొండ పట్టణంలో రూ.270 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల ప్రారంభం, రూ.40 కోట్లతో నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవన పనులకు శంకుస్థాపన చేశారు. నూతన గ్రంథాలయ భవనం, స్కిల్ సెంటర్, పలు మండలాల్లో నిర్మించ తలపెట్టిన జూనియర్ కళాశాలల భవనాలకు శంకుస్థాపన ...13లో

ఎర్రజెండాల పోరాటాల గడ్డ ఇది. నిజాంలను తరిమికొట్టిన సాయుధ రైతాంగ పోరాటానికి ఈ జిల్లా నాయకత్వం వహించింది. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించడంలో కూడా నల్లగొండ జిల్లా ముందు వరుసలో ఉన్నది. మలిదశ ఉద్యమంలో మంత్రి పదవి త్యాగం చేసింది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డే. ఉద్యమానికి మళ్లీ ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంతాచారిది ఈ జిల్లానే.

-సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

మాజీ సీఎం కేసీఆర్‌కు మంత్రి పొన్నం ఆహ్వానం



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలంటూ మంత్రి పొన్నం ప్రభాకర్... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. శనివారం ఈ మేరకు సిద్ధిపేట జిల్లా ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లిన పొన్నం... కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రి బృందానికి రాజ్యసభ మాజీ సభ్యులు జోగినేపల్లి సంతోశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశీధర్‌రావు తదితరులు స్వాగతం పలికారు. ఆహ్వాన పత్రిక అందుకున్న అనంతరం కేసీఆర్... పొన్నం బృందాన్ని మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించారు. మంత్రి వెంట ప్రభుత్వ ...13లో

మరోసారి భూకంపం

నాలుగు రోజుల్లో రెండోసారి

రిక్టర్ స్కేల్‌పై 3.0గా నమోదు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లాలోని దాసరిపల్లి కేంద్రంగా రిక్టారు స్కేలుపై 3.0గా భూకంపం నమోదైనట్టు అధికారులు తెలిపారు. భూమి లోపల సుమారు 10 కిలో మీటర్ల లోతున భూప్రకంపనలు వచ్చినట్టు వెల్లడించారు. నాలుగు రోజుల్లో రెండోసారి కనిపించింది. శనివారం మధ్యాహ్నం 12.15 నిమిషాలకు మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండల పరిధిలోని దాసరిపల్లి కేంద్రంగా పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఫ్యాన్లు, కుర్చీలు ఊగడం కనిపించింది. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నారాయణ, శ్రీచైతన్యలను రద్దు చేయాలి

కార్పొరేట్ విద్యాసంస్థలతో ఇంటర్ బోర్డు అధికారులు మిలాఖత్

- ఎస్ఎఫ్ఐ నేతల ఆరోపణ
- ఇంటర్ బోర్డు ఎదుట ధర్నా

విద్యార్థుల జీవితాలతో ఆటలా? సిగ్గు సిగ్గు.., ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి. కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలతో ఇంటర్‌బోర్డు అధికారుల మిలాఖత్ డౌన్ డౌన్ అంటూ విద్యార్థులు పెద్ద పెట్టున నినదించారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల్లో వరసగా కొనసాగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఆయా సంస్థలపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక్కసారిగా విద్యార్థులు దూసుకొచ్చి ఇంటర్ బోర్డు కార్యాలయం ఎదుట బైటాయించారు. దీంతో కార్యాలయ ప్రాంగణంలో టెన్షన్ వాతావరణం నెలకొన్నది. అప్పటికే మోహరించి ఉన్న పోలీసులకు తోడుగా మరింత మంది సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయం ...13లో

కాంగ్రెస్ పరాన్నజీవి

ప్రాంతీయ పార్టీల అండతో ముందుకు

ఉన్న మూడు రాష్ట్రాల్లోనూ మోసపూరిత హామీలతోనే పాలన

19 రాష్ట్రాల్లో బీజేపీ, ఎన్డీయే భాగస్వామ్య పార్టీలదే అధికారం

మాయల ఫకీరులా రేవంత్ సర్కారు మోసం : బీజేపీ బహిరంగ సభలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ పరాన్నజీవి అనీ, అన్ని రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి నెట్టుకొస్తున్నదని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ.నడ్డా విమర్శించారు. మోసపూరిత హామీలతోనే మూడు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందన్నారు. కర్నాటకలో సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య అంతర్గత పోరు నడుస్తున్నదనీ, తన సొంత రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత కరెంటు, మహిళలకు రూ.1500, ఓపీఎస్ లాంటి హామీలను అమలు చేయలేక తలలు పట్టుకుంటున్నదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాల ...13లో

చెరువులోకి దూసుకెళ్లిన కారు

యాదాద్రి జిల్లాలో ఐదుగురు యువకులు మృతి

ఒకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కారు అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు మృతిచెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పురం గ్రామంలో శనివారం జరిగింది. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ...13లో

బీఆర్ఎస్‌ది నిర్బంధ పాలన...కాంగ్రెస్‌ది స్వేచ్ఛాయుత పాలన

- త్వరలో రాజకీయ చిత్రపటం నుంచి బీఆర్ఎస్ కనుమరుగు
- పదవి కోసం కవిత... అదును కోసం హరీశ్‌రావు...
- గొప్పలు చెప్పుకునేందుకే బీజేపీ నేతల తాపత్రయం
- కులదూషణలను కాంగ్రెస్ సహించదు
- గాంధీభవన్ చుట్టూ తిరిగితే పదవులు రావు
- మన సంస్కృతికి అద్దం పట్టేలా 'తెలంగాణ తల్లి విగ్రహం'
- కాంగ్రెస్ ఏడాది పాలన ప్రజలకు సంతృప్తినిచ్చింది : నవతెలంగాణ ప్రతినిధి ప్రియ కుమార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ పదేండ్ల నిర్బంధం పాలనకు కాంగ్రెస్ పార్టీ చరమగీతం పాడిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక స్వేచ్ఛాయుత పాలనను అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర రాజకీయ చిత్రపటం నుంచి త్వరలో బీఆర్ఎస్ కనుమరుగు కాబోతున్నదని చెప్పారు. ఆ పార్టీలో మూడు ముక్కలాట నడుస్తున్నదన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదవి కోసం ఎదురు చూస్తుండగా, మాజీమంత్రి హరీశ్‌రావు అదను కోసం వేచి చూస్తున్నారని చెప్పారు. ఆ పార్టీలో అంతర్గత పోరు నడుస్తున్నదని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందంతో కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలూ పైకి విమర్శలు చేసుకున్నట్టు కనిపించినా... అంతర్గతంగా ఒకే ఆలోచనతో పని చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణకు చెందిన బీజేపీ నేతలు తమ గొప్పలు చెప్పుకునేందుకే ప్రయత్నిస్తున్నారనీ, రాష్ట్రానికి నిధులు తీసుకరావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏడాది పాలన ప్రజలకు సంతృప్తినిచ్చిందన్నారు. గాంధీభవన్ చుట్టూ తిరిగితే పార్టీ, ప్రభుత్వ పదవులు రావనీ, ప్రజల్లో కష్టపడి చేయాలని సూచించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్నదనీ, కానీ తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా దాన్ని రూపొందించారని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధి కొత్తూరు ప్రియకుమార్‌తో మాట్లాడారు.





కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై మీ కామెంట్?

ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు అభినందనలు. కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి వచ్చాం. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో విధ్వంసం జరిగింది. ఆ పార్టీ పదేండ్లలో చేయని పనులు ఏడాదిలో పూర్తి చేశాం. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ తెచ్చుకున్నాం. కానీ, బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములను ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తం చేశారు. కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగుల సమస్యలను అవగతం చేసుకుని ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశారు. గత పాలకులకు చిత్తశుద్ధి లోపించడంతో నియామకాలు ఆగిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది రోజుల్లోనే నియామకాల ప్రక్రియను ప్రారంభించాం. బీఆర్ఎస్ విద్య, వైద్యాన్ని అటకెక్కించింది.

కాంగ్రెస్‌లోని గ్రూపు తగాదాల పరిస్థితి ఎలా ఉంది? వాటిని పరిష్కరించేందుకు ఏం చేస్తున్నారు?

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలున్నా... సమయం వచ్చినప్పుడు నాయకులంతా ఒక తాటిపైకి వస్తారు. పార్టీ, ప్రభుత్వం మధ్య సమన్వయం బాగుంది. ప్రభుత్వం నుంచి కార్యకర్తలకు అందాల్సిన సేవలను అందేలా ప్రయత్నం చేస్తాం. ఇతర పార్టీల నుంచి వచ్చే వారికి పదవులు ఇస్తే మొదట్నుంచి కాంగ్రెస్ కార్యకర్తలుగా ఉన్న వారికి ప్రాధాన్యత తగ్గదు. వచ్చిన వారికీ కొంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ విధానాల పట్ల అంకితభావంతో పని చేస్తున్నది. ఎవరు కులదూషణ చేసినా సహించేది లేదు. ఇప్పటికే కులదూషణ చేసిన వారికి సంజాయిషీ నోటీసులు ఇచ్చాం. ఆయా కులాల ప్రయోజనాల కోసం మాట్లాడితే ఓకే. ఇతర కులాలను దూషిస్తే సంజాయిషీ ఇవ్వాల్సిందే.

బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ వెనకబడినట్టు ఆరోపణలున్నాయి...?

అధికార పార్టీపై బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నది. ఆ రెండు పార్టీలు సోషల్ మీడియాలో విస్తృతంగా అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నాయి. వాళ్లు ఎన్ని చేసినా ప్రజల్లో అసంతృప్తి లేదు. కాంగ్రెస్ రూ.120 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంతో పాటు వైద్యాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తున్నది. మేము వ్యవసాయంపై దృష్టి పెట్టాం. 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందిస్తున్నాం. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గొప్పలు చెప్పడమే తప్ప తాము రూ.500 కే గ్యాస్ ఇస్తుంటే సాయం చేసేందుకు ముందుకు రావడం లేదు. పెళ్లవగానే పిల్లలు పుట్టరు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది నిజమే. హామీలు ఒకటి తర్వాత ఒకటి అమలవుతున్నాయి. కొన్ని హామీలు ఇప్పటికే అమలు చేశాం. మరికొన్ని అమలు చేయబోతున్నాం. మహిళలకు రూ.2,500 సాయం, నిరుద్యోగులకు భృతి అందించాల్సి ఉంది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందనే ప్రచారంలో వాస్తవమెంత?

కేసీఆర్, కేటీఆర్‌తో అత్యంత సన్నిహితంగా ఉన్నవారు కూడా మాతో టచ్‌లో ఉన్నారు. పార్టీ పూర్తి కార్యవర్గం ఏర్పాటు, నామినేటెడ్ పోస్టుల భర్తీ త్వరలోనే జరుగుతుంది. జైలుకెళ్లి వచ్చిన కవిత మళ్లీ పదవి కోసం చూస్తుంటే, మాజీ మంత్రి హరీశ్‌రావు అదను కోసం చేస్తున్నారు. రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో అతి తక్కువ సమయంలోనే బీఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం. వేల కోట్ల రూపాయలు దోచిన వారిని ప్రజలు మళ్లీ ఆదరిస్తారని అనుకోను. ప్రపంచ చరిత్రలో అతి తక్కువ కాలంలో అంతర్ధానమైన పార్టీగా బీఆర్ఎస్ మిగులబోతుంది. మనుగడ కోసం ఆ పార్టీ పాకులాడుతున్నది. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తున్నది. అందుకే ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్, డీకే అరుణ తమ జిల్లాల్లో మాత్రమే పెత్తనం కొనసాగించాలనే తాపత్రాయం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయడం లేదు.

బీఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోబోతుందా?

ఎవడబ్బ సొమ్మని ప్రజల సొమ్మును దోచుకున్నారు. కాళేశ్వరం తదితర వాటి పేరు మీద అవినీతికి పాల్పడ్డారు. అవినీతి చేసిన కేసీఆర్, కేటీఆర్ ఎవరైనా సరే మూల్యం చెల్లించక తప్పదు. జైలుకెళ్లక తప్పదు. హరితహారంలో చెట్లు నాటే పేరు మీద అవినీతికి పాల్పడ్డారు. ఎమ్మెల్యే అయి ఉండి ఏసీపీ విధులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అడ్డుపడతారా? అందుకే హరీశ్ రావు, కేటీఆర్ విమర్శలు, కౌశిక్‌రెడ్డి అడ్డమైన భాషను మాట్లాడగలుగుతున్నారు. గతేడాది డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేశాం. ధికారంలోకి రాగానే కొద్ది నెలల్లోనే పార్లమెంటు ఎన్నికలొచ్చాయి. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల భర్తీ జరుగుతుంది. మాకు కార్యకర్తలే దేవుళ్లు. ప్రజల్లో నిరాశ లేదు. తెలంగాణ స్థానిక సంస్థల్లో 80 శాతం ఆధిక్యంలో ఉన్నాం. వంద శాతం లక్ష్యంగా పెట్టుకున్నాం. సర్వే ఆధారంగా ప్రజలతో సంబంధాలున్నవారికే టికెట్లిస్తాం. గాంధీభవన్ చుట్టూ, నాయకుల చుట్టూ తిరిగితే లాభం లేదు. జీహెచ్ఎంసీ పరిధిలో గతంలో కన్నా బలపడ్డాం. నాలుగేండ్లలో పెండింగ్ అంశాలు పూర్తి చేస్తాం. పార్లమెంటు ఎన్నికల్లోనూ గెలిచి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం.



తెలంగాణ మట్టి చైతన్యమే స్ఫూర్తి

- ఏడాది పాలన ఎంతో సంతృప్తినిచ్చింది : 'ఎక్స్'లో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి "ఎక్స్"లో భావోద్వేగమైన పోస్ట్ చేశారు. "పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు, ఆత్మబలిదానాలు, ఆకాంక్షలు, ఆశయాలన్నిం టినీ కలిపి వీలునామాగా రాసి తెలంగాణ డిసెంబర్ ఏడు, 2023న తన చేతుల్లో పెట్టిందని పేర్కొన్నారు. వారసత్వాన్ని సగర్వంగా, సమున్నతంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యతను రాష్ట్రం తనకు అప్పగించిందని తెలిపారు. "ఆక్షణం నుంచి...జన సేవకుడిగా...ప్రజా సంక్షేమ శ్రామికుడిగా ...మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో...సకల జనహితమే పరమావధి గా... జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా... సహచరుల సహకారంతో ...జనహితుల ప్రోత్సాహంతో...విమర్శలను సహిస్తూ... విద్వేషాలను ఎదురిస్తూ...స్వేచ్ఛకు రెక్కలు తొడిగి... ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి...అవనిపై అగ్ర భాగాన తెలంగాణను నిలిపేందుకు...గొప్ప లక్ష్యా ల వైపు నడుస్తూ...నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ ...నిరంతరం జ్వలించే ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా...విరామం ఎరుగక...విశ్రాంతి కోరక...ముందుకు సాగిపోతున్నాను. ఏడాది ప్రజాపాలన ఎంతో సంతృప్తి...సమస్త ప్రజల ఆకాంక్షలు ...సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి" అని సీఎం రేవంత్ ఆసక్తికరంగా పోస్ట్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE: SANGA REDDY DISTRICT, AT: SANGA REDDY
I.A.No. 275 of 2023 & I.A.No. 276 of 2023
IN
OS No. 129 OF 2023

Between:-
M/s. BSE Infratech & Engineering Rep. by its Managing Partner ...Plaintiff
AND
S. Anand Rao and others ...Defendants

To,
1) S. Anand Rao, S/o. Narsingh Rao, Age 77 Years, Occ: Agriculture R/o. Patancheruvu Village, Andal Sanga Reddy Dist.**2)** Nabi Anwar, S/o. Mohadin Saheb, Age: 82 Years, Occ: Retd. Employee, R/o: 39-A/Type-II, BHEL Township, R.C Puram, Hyd-32, T.S.**3)** P. Balaiah, S/o. P. Abbaiah, Age: 82 Years, Occ: Retd. Employee, R/o: Quarter No. 42/B,BHEL Township, Ramachandrapuram, Hyderabad, TS.**8)** Smt. Shazadi Begum, W/o. M.A Razzak, Age: 73 Years, Occ: Housewife, R/o: H. No. 18-13-132/149, Ahmad Nagar, Bandla Guda, Hyderabad, TS.**10)** J. Mallika, W/o. N. Jaya Raman, Age: 71 Years, Occ: Housewife, R/o: H. No. 141/B,Sanjeeva Reddy Nagar, Hyderabad, TS-500038.**17)** Smt. G.M Kalavathi Bai, W/o. GM Kishan Lal, Age: 77 Years, Occ: Housewife, R/o: H.No. 10-5-120/2, Faslarsa Ahmad Nagar, Hyd, TS.**19)** R. Ratnamala,W/o. R. J Hari Prasad, Age:71 Years, Occ: Household, R/o: H. No. 134-A,BHEL Township, Ramachandra Puram, Sanga Reddy District, T.S. State.**21)** K. Sreenivasa Sai, Age: 75 Years, Occ: Retd. Employee, R/o: H. No. 963, MIG Colony,BHEL, Hyderabad, TS-500032. **24)** V.V Reddy, S/o. V. Rami Reddy, Age: 69 Years, Occ: Service, R/o: H. No. 929-A,B,Ramachandrapuram Village, Sanga Reddy Dist., TS. **25)** Yedlapalli Nageshwara Rao, S/o. Tirupathaiah, Age: 53 Years,Occ: Business, R/o:137, Pragathi Nagar, Bachipale, Qutbullapur Mandal, Ranga Reddy Dist.**26)** Maganti Srikanth, S/o. Venkateshwara Rao, Age: 51 Years, Occ: Business, R/o: H. No.2-22-1/35/106, Bhagyanagar Colony, Kukatpally, Ranga Reddy Dist., TS.**27)** Y. Veerakumari, W/o. Late Y. Narsimha Rao,Age: 75 years, Occ: Housewife,R/o: FlatNo. 506, Sai Happy Home Apartments, KPHB, Phase-VI, Kukatpally, Hyd, TS. **33)** Puppala Laxmi Narasimha Swamy,S/o: Somanarsaiah, Age: 47 Years,Occ: Business,R/o: H No. 351 LIG,Bharathinagar, Ramachandrapuran town & Mandal, Sangareddy Dist.,T.S.**35)** Somanagurthi Krishna Reddy, S/o. S. Narsimaha Reddy Age 41 years, Occ BusinessR/o. H.No. 3-104/1/A, Goutham Nagar, near Hanuman temple, Patanchervu town and Mandal, Sanga Reddy Dist.**36)** Gangalapudi Dasaradha Rami Reddy, S/o. G. Venku Reddy, Age: 62 Years, Occ:Business, R/o: 90/A, Near Surya Modal School, Gokul Plots, Kukatpally, Hyderabad, T.S-500065,**43)** Bogadula Chiranjeevi Rao, S/o. B. Narasimha Rao, Age: 80 Years, Occ: BHELEmployee, R/o: Qr.No.114/A, Type-III, BHEL Township, Ramachandrapuram, Sanga Reddy Dist. T.S.**47)** G. Ravi Narayana Murthy, S/o. Late G.S Narayana Rao, Age: 68 Years, Occ: Retd employee, R/o: D. No. B-45, E-2, Vijayanagar Colony, Hyderabad-500045.**51)** Lingala Shailender, S/o. L. Shivaji, Age 45 years, Occ: software Engineer R/o Flat No. 202, Krishna Nagar Madinaguda, Miyapur, Hyd.**52)** Lingala Swapna Priya,W/o. Lingala Shailender, Age 45 years, Occ: Software Engineer,R/o: Flat No. 202, Krishna Nagar Madinaguda, Miyapur, Hyderabad.**53)** Jaya Lakshmi. K, W/o. R.G.K Murthy, Age: 87 years, Occ: Housewife, R/o: Qtr.No.201/E, Type-II, BHEL, Ramachandrapuram,Sangareddy Dist. T.S **54)** Danthuri Vijay Kumar Goud, S/o. Yadaiah Goud, Age: 68 Years, Occ: Business, R/o:Ramachandrapuram, Sanga Reddy Dist. T.S. **55)** P. Prabhakar Reddy, S/o. P. Mahipal Reddy, Occ. Business, R/o. H.No. 2-43,Kothapally Village, Shankerpally Mandal, R. R. Dist. T.S. **63)** Kodamanchili Danel, S/o. K. Vijaya Rathnam, Age: 68 Years, Occ: Retd. Employee,R/o:H. No. 3-6-600, 2nd Floor, Himayathnagar,Hyd. TS. **65)** Bandaru Anasuya, W/o. B. Mahendra Reddy, Age: 60 years, Occ: Household R/o.H.No. 5-142/1, JP Colony, Patancheruvu Mandal Sangareddy Dist., TS.**68)** Seetha Vijaya Lakshmi Kommineni, W/o. K. Rama Mohan Rao, Age: 65 Years, Occ:Housewife, R/o: H. No. 618, C4, IV BHEL Township, Ramachandrapuram, Sanga Reddy District, TS. **69)** Surya Prakash Rao, S/o. Late P. Sri Hanmantha Rao, Age: 73 Years, Occ: Retd.Employee, R/o: H. No. 438/A, BHEL, Township, Ramachandrapuram, TS.**70)** M. Tagure Prabhu, S/o. M. Subha Rao, Age 81 years, Occ Retired employee,R/o.Ramachandrapuram town mandal,Sanga Reddy Dist. TS.**74)** K. Seetha Laxmi, W/o. K.S.V.S Kantha Rao, Age 81 Years Occ. Business, R/o.QR.No.32-D/TYPE-IV, BHEL Town Ship R.C Puram Now R/o. HIG 26, Phase-I Madhaava Nagar, BHEL Ramachandrapuram Town and mandal,Sangareddy Dist. TS. **76)** Trimurthulu Allam, S/o. A. Sanyasayya Padalu, Age: 73 Years, Occ: Retd. Employee, R/o: Qtr No. 14/A, Type-A, BHEL Township, Ramachandrapuram, Sanga Reddy Dist., TS.**77)** Kusuma Swarajya Laxmi, W/o. K. Rajeshwar Rao, Age: 64 Years, Occ: Housewife, R/o: HIG-458, Road No.15, Phase-I, BHEL, Ramachandrapuram, Sanga Reddy Dist. T.S. **86)** Allam Madhava Padalu, S/o. A. Sanasayya Padalu, Age 82 years, Occ: service, R/o: Q.No.299/A, Type-II, BHEL Township, Ramachandrapuram town & Mandal, Sanga Reddy Dist.TS. **92)** Nimburi Parameshwar,S/o. N. Shippa Age 54 years, Occ: Business, R/o: H.No.8-3-17/3, Mehugadda, Mahabubnagar Dist. TS. **98)** Y. Venkata Lakshmi, W/o. Y.U. Hanmanthu, Age 77 years Occ Household, R/o. QTR No. 562/B, BHEL Township, Ramachandrapuram, Sangareddy Dist., T.S.**101)** T. Vinodha, W/o. T. Krishna Age: 69 Years Occ. House wife R/o.H.No.H.I.G74 Phase-I, Madhva Nagar BHEL Road No. 2, RC Puram mandal Sangareddy Dist., T.S.**102)** Kasarla Sahithi, D/o. Kasarla Surender Reddy, Age: 23, Occ: Student, R/o. Plot No. 49,50,61, Flat No. 305, Swayam Residency, Balaji colony, Near Ganesh Mandapam,Qutbullapur(Mandal), Nizampet, Ranga Reddy Dist. **103)** Shashikala .C, W/o. C. Chandra Sekhar, Age 66 years, Occ: Household, R/o H. No.372, EWS, Bharath Nagar, Hyderabad. R/o. H. No62, HIG Phase-I, BHELRamachandrapuram, Sangareddy Dist. TS.

Whereas the above named Plaintiff has instituted a suit for Declaration and other consequential reliefs against Defendants, along with IA No. 275 of 2023 in OS No.129 of 2023 for the relief of "Not to Interfere" and IA No. 276 of 2023 in OS No. 129 of 2023 for the relief of "Not to Alienate the Property" over the Suit Schedule Properties i.e., All that the open residential land admeasuring 5500 Sq Yardas,3500 Sq Yardas,4310 Sq Yardas, that is Total 13,310 Sq. Yards in Sy. No. 204/A, situated at Pati Village, & Grampanchayath, Patancheruvu Mandal, Sanga Reddy District, TS, before the Hon'ble II Addl. District Judge; Sanga Reddy District at Sanga Reddy and the above case along with two IA's are posted on **03/01/2025** for your appearance at 10:30 AM in the above Court. If you fail to appear on that day either in person or through pleader, the Hon'ble court will proceed in the above case in your absence.

//BY ORDER OF THE COURT//
M/s. B. VENKATESHWAR REDDY & T. RAGHUNATH REDDY
Advocates
Office: H. No. 11-13/693, Green Hills Colony Rd. No. 4, beside Ozone Hospital,Saroornagar, Hyderabad. Ph. No- 9848148961

ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపండి

ఉప ముఖ్యమంత్రికి తెలంగాణ ఉద్యోగుల జాక్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలని తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్ల యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. శనివారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో టీజీఈజేఏసీ అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావులతో కూడిన ప్రతినిధి బృందం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించింది. కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీం పునరుద్ధరించాలనీ, జీవో 317ను సమీక్షించి బాధితుల బదిలీల కొసం సూపర్ న్యూమరిక్ పోస్టులను కల్పించి స్థానికత కోల్పోయిన ఉద్యోగులను తిరిగి వారి జోన్లకు కేటాయించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుచేయాలని కోరారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లేదా ఆఫీసర్స్ కమిటీ ఏర్పాటు చేసి ప్రధాన ఉద్యోగ సంఘాలకు గుర్తింపునివ్వాలనీ, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల కోసం రాష్ట్ర స్థాయిలో మెడికల్ ఇన్వాలిడేషన్ కమిటీని ఏర్పాటు చేయాలనీ, పీఆర్సీ-2020కి సంబంధించిన బిల్లులను ఆర్థిక శాఖకు బదులుగా ట్రెజరీల ద్వారా అడ్మిట్ చేయడానికి అనుమతించాలని విన్నవించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సర్వీస్ పొడగింపు, రీ ఎంప్లాయిమెంట్‌ను నిలిపి వేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కాలాన్ని నాలుగు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు తగ్గించి ప్రమోషన్లు కల్పించాలనీ, శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లిలోని సర్వేనెంబర్ 37లో ఉన్న టీఎన్‌జీవో ఫేస్-2 యొక్క101.02 ఎకరాల స్థలాన్ని అప్పగించాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల సమాన సహకారంతో ఆరోగ్య పథకం అమలు చేయాలనీ, అన్నీ శాఖల్లో పని భారాన్ని తట్టుకోవడానికి కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో అదనపు పోస్టులను మంజూరు చేయాలనీ, ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశపెట్టిన ఉమ్మడి టైం టేబుల్‌ను మార్పు చేయడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలనీ, లగచర్ల, దిలావర్‌పూర్ సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న 54 సమస్యలను ఈ సందర్భంగా వారు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించినట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. త్వరలో ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగుల పెండింగ్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భట్టిని కలిసిన వారిలో జేఏసీ నాయకులు కె.జంగయ్య, వంగ రవిందర్‌రెడ్డి, ఎం.పర్వతరెడ్డి, పి.మధుసూధన్‌రెడ్డి, ఎండీ. అబ్దుల్లా, కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, కృష్ణుడు, రాధాకృష్ణ, పోచయ్య కృష్ణమూర్తి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

రేపు చలో అసెంబ్లీ

- తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ పిలుపు




నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 9న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపునిచ్చింది. శనివారం హైదరాబాద్‌లోని గన్‌పార్కు అమర వీరుల స్థూపానికి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశంలో తమ సమస్యలపై చర్చించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమాన్ని సర్పంచులు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో సహాయ కార్యదర్శి కేశబోయిన మల్లయ్య, మాజీ సర్పంచులు జూకంటి బాలస్వామి బీరప్ప తదితరులు పాల్గొన్నారు .

104 ఉద్యోగుల బకాయి వేతనాలు విడుదల చేయాలి

టీయూఎంహెచ్‌ఈయూ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖ పరిధిలోని 104 ఉద్యోగుల బకాయి వేతనాలను విడుదల చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయూఎంహెచ్ఈయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరు నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలని యూనియన్ చేసిన కృషి ఫలితంగా ఈ నెల 4న రూ.12.56 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. వీటిని కుటుంబ సంక్షేమ కమిషనర్ కార్యాలయం ద్వారా జిల్లాల్లోని ఉద్యోగులకు చెల్లించాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చారని వివరించారు. వేతనాలు చెల్లింపునకు కాలయాపన చేయొద్దని కోరారు. నవంబర్ నెల నుంచి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి మార్చాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారన్నారు. దీనిపైనా ఉత్తర్వులు జారీ చేసి 104 ఉద్యోగులను స్థానిక జిల్లాలకు బదిలీలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోరాట శక్తిని పెంచుకోవాలి

- బూర్జువా పార్టీలను నిలదీయాలి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య
- ముగిసిన పార్టీ ములుగు జిల్లా మహాసభ



నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదిరించాలని, పోరాడే శక్తిని పెంచుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా మహాసభ శనివారం రెండో రోజు ముగిసింది. మహాసభలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని మూలస్తంభాలైన లౌకికవాదం, ఆర్థిక స్వావలంబనను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మత ప్రాతిపదికపై విభజన తెచ్చి ప్రశ్నించే కమ్యూనిస్టులపై దాడి చేయిస్తోందన్నారు. పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి, పేదలపై భారాలు మోపుతోందని, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తోందని విమర్శించారు. ఇలాంటి ప్రమాదకర పార్టీకి సహకరిస్తే రానున్న రోజుల్లో ప్రజలకు మనుగడ లేకుండా పోతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యం తప్ప మిగతా వాటిల్లో పూర్తిగా విఫలమైందన్నారు. పోడు భూముల సమస్య రోజురోజుకూ పెరిగిపోతోందని, ఏ ప్రభుత్వం వచ్చినా హక్కు పత్రాలు, పట్టా బుక్కులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారం దక్కాలంటే మారుమూల గ్రామాల్లో సైతం ఎర్రజెండా వైపే ప్రజలు మొగ్గు చూపేలా అందరూ కృషి చేయాలని సూచించారు.

పిల్లలు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి

మూఢ నమ్మకాలను వీడాలి : ఎన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కె.రాంచంద్రయ్య

- సుందరయ్య విజ్ఞానకేంద్రం గచ్చిబౌలిలో బాలోత్సవం ముగింపు వేడుకలు
- పాల్గొన్న ఎస్వీకే కార్యదర్శి పి.ప్రభాకర్



నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

పిల్లలు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని, మూఢ నమ్మకాలను వీడాలని ఎన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కె.రాంచంద్రయ్య సూచించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే) గచ్చిబౌలిలో రెండ్రోజులపాటు బాలోత్సవం వేడుకలు నిర్వహించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు వేడుకలకు రాంచంద్రయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. సైన్స్ మరింత అభివృద్ధి చెందాలంటే భవిష్యత్‌లో గొప్ప, శాస్త్రవేత్తలు కావాలన్నారు. అందులో భాగంగానే సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిందని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా చెకుముకి పత్రికను తీసుకుని, అందులోని సైన్స్ మెలకువలను నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు డాక్టర్స్‌గా, ఇంజినీర్స్‌గా, వివిధ రంగాల్లో రాణించాలన్నారు. చదువుతోపాటు ఇతర సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలని చెప్పారు. సభ అధ్యక్షులు పి.ప్రభాకర్ మాట్లాడుతూ.. సుందరయ్య పేద ప్రజల కోసం నిరంతరం పనిచేశారని గుర్తు చేశారు. అతని పేరులోని 'రెడ్డి'ని వద్దని, సుందరయ్యగా మార్చుకున్న గొప్ప మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పెద్ద లైబ్రరీ ఉందని, అందులో లక్షల పుస్తకాలు ఉన్నాయని వాటిని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. టీచర్లు, మేధావులు, పరిశోధకులు ఉపయోగించుకోవాలన్నారు. అలాగే విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బస్తీ ట్యూషన్‌లు, మెడికల్ క్యాంపులు, ఇతర సేవా కార్యక్రమాలతోపాటు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించడానికి బాలోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. రెండ్రోజులపాటు నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, డ్యాన్స్, వ్యాసరచన, ఉపన్యాసం, జనరల్ నాలెడ్జ్, లఘు చిత్రాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గండిపేట, శేరిలింగంపల్లి, మణికొండ, షేక్‌పేట్, నార్సింగ్, దర్గా, గచ్చిబౌలి కొండాపూర్, కొత్తగూడ, లింగంపల్లి, తదితర ప్రాంతాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎంఈఓ వెంటకయ్య, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ సభ్యులు ఆర్.సాంబశివరావు, బాలోత్సవ కన్వీనర్ సి.విజయ్‌కుమార్, సాంస్కృతిక కార్యక్రమాల బాధ్యులు ఎం.శ్రీనివాస్, విజ్ఞాన కేంద్రం బాధ్యులు రవీందర్, అనిల్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభను

జయప్రదం చేయాలి

ఆహ్వాన సంఘం చైర్మెన్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

- రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో తొలిసారిగా జరుగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయాలని, ప్రతి కార్యకర్తా కష్టపడి పని చేయాలని ఆహ్వాన సంఘం చైర్మెన్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. 2025 జనవరి 25 నుంచి 28 వరకు జరగనున్న రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్‌ను శనివారం సంగారెడ్డిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో సీపీఐ(ఎం) బలమైన కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలను నిర్వహించి ప్రజల మద్దతు పొందిందన్నారు. పార్టీ విధానాలు, పోరాటాలు, ఎర్రజెండా గొప్పతనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి మహాసభను విజయవంతం చేసేందుకు ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆర్థికంగా, హార్థికంగా సహకరించాలని కోరారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సీపీఐ(ఎం) పని చేస్తోందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభలో నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, యాదగిరి, మహిపాల్, విద్యాసాగర్, రేవంత్, నాగేశ్వర్ రావు, లలిత, కృష్ణ పాల్గొన్నారు.

నిరాశపర్చింది

- బీజేపీ 'యాంటీ-మోడీ ఎజెండా' ఆరోపణలపై యూఎస్ ఎంబసీ

న్యూఢిల్లీ : బీజేపీ చేసిన 'యాంటీ-మోడీ ఎజెండా' ఆరోపణలపై యూఎస్ ఎంబసీ తీవ్రంగా స్పందించింది. సదరు ఎజెండా వెనక యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఉన్నదన్న బీజేపీ ఆరోపణలను తోసిపుచ్చింది. ఈ వ్యాఖ్యలు నిరాశపర్చినట్టు వివరించింది. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా మీడియా నివేదికలను యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ మ్యానుప్యులేట్ చేస్తున్నదన్న బీజేపీ వ్యాఖ్యలను యూఎస్ ఎంబసీ తప్పుబట్టింది. తాము ఇండిపెండెంట్ మీడియానే సపోర్ట్ చేస్తామనీ, వాటి ఎడిటోరియల్ నిర్ణయాలను ప్రభావితం చేయబోమని నొక్కి చెప్పింది. భారత్‌ను అస్థిరపర్చే ప్రయత్నాల్లో భాగంగా మోడీ, అధికార పార్టీ(బీజేపీ)లు లక్ష్యంగా జరుగుతున్న దాడుల వెనక యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఉన్నదని ఈనెల 5న బీజేపీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో వరుస పోస్టులలో ఆరోపించిన విషయం విదితమే. ఇందులో భాగంగా, కొన్ని మీడియా సంస్థలకు యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ నుంచి గణనీయమైన మొత్తంలో నిధులు అందుతున్నాయని బీజేపీ పేర్కొన్నది. ఈ ఆరోపణల పైనే యూఎస్ ఎంబసీ స్పందించింది. "భారత్‌లోని అధికార పార్టీ ఈ రకమైన ఆరోపణలు చేయటం నిరాశను కలిగించింది. యూఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు వృత్తిపరమైన అభివృద్ధి, సామర్థ్య పెంపు శిక్షణకు మద్దతు ఇచ్చే ప్రోగ్రామింగ్‌పై స్వతంత్ర సంస్థలతో కలిసి పని చేస్తుంది. ఈ ప్రోగ్రామింగ్.. ఈ సంస్థల ఎడిటోరియల్ నిర్ణయాలను ప్రభావితం చేయదు. ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వేచ్ఛ విషయంలో ఎంతో కాలం నుంచి యూఎస్ ఛాంపియన్‌గా ఉన్నది" అని యూఎస్ ఎంబసీ వివరించింది.

ప్రమాదంలో దేశం, రాజ్యాంగం

- కార్మిక చట్టాలపై దాడి చేస్తున్న బీజేపీ
- మతం ఆధారంగానే నేటి రాజకీయాలు
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-సిటీబ్యూరో/దుండిగల్

మన దేశం, రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నాయని, కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మూడో మహాసభ శనివారం ప్రగతినగర్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సుందరయ్య భవన్ నుంచి నీలా సుందరయ్య భవన్ వరకు ప్రజాప్రదర్శన నిర్వహించారు. సీతారాం ఏచూరి సహా పలువురు నాయకుల చిత్ర పటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బహిరంగ సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న సంక్షోభం తాత్కాలికమేనన్నారు. పెరుగుతున్న దారిద్ర్యం, ఆర్థిక సంక్షోభానికి పెట్టుబడిదారి విధానాలు పరిష్కారం చూపలేకపోతున్నాయని చెప్పారు. ఓ వైపు ఆకలితో పేదలు అల్లాడిపోతుంటే, మరోవైపు సంపన్నులు పెరిగిపోతున్నారని అన్నారు. శ్రీలంకలో ప్రజానాడి పట్టుకుని సమస్యలపై పోరాటం చేయడం వల్లే అక్కడ వామపక్ష ప్రభుత్వం ఏర్పడిందన్నారు. కమ్యూనిస్టులు లేని పోరాటాలు సరైన మార్గంలో సాగవన్నారు. దేశంలో పెద్దఎత్తున జరిగిన రైతు ఉద్యమానికి నాంది పలికింది కూడా కమ్యూనిస్టులే అని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో రైతులపై దాడులు పెరగడంతోపాటు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. రైతులు పెద్దఎత్తున ఉద్యమించడం వల్ల ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రజల్లో బీజేపీపై అసంతృప్తి పెరుగుతోందన్నారు. అయితే, వారు పోరాటాల్లోకి రాకుండా చేస్తున్న కుట్రలను బహిర్గతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు రాజకీయాలు, ప్రభుత్వాలు మతాల ఆధారంగానే ముందుకు సాగుతున్నాయని, ఓట్లను కూడా ఇదే తరహాలో అడుగుతున్నాయని చెప్పారు. సున్నితమైన అంశాలతో ప్రజలు కొట్టుకుంటూ ఉంటే బీజేపీ తన పని తాను చేసుకుంటూ పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ, ముస్లింల మధ్య విద్వేషాలను సృష్టిస్తోందన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు యత్నిస్తోందని అన్నారు.

రాష్ట్రంలో ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్పా ఇచ్చిన ఒక్క హామీనీ నెరవేర్చలేదన్నారు. రుణమాఫీ కానీ రైతులు ఇప్పటికీ వేల సంఖ్యలో ఉన్నారని తెలిపారు. కార్మికుల వేతన సవరణ జీఓ ఇచ్చిన ప్రభుత్వం అమలును మరిచిందన్నారు. ఇందిరాపార్కు వద్ద ధర్నాకు అనుమతినిచ్చి, అక్కడికి వచ్చే వారిని అరెస్టు చేయడమే ప్రజాస్వామ్యమా..? అని ప్రశ్నించారు. నాడు కేసీఆర్ లాగే నేడు రేవంత్‌రెడ్డి కూడా తాను ఏ జిల్లాకు వెళ్తే అక్కడ వామపక్ష నాయకులను అరెస్టు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డిజి.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

హిందూత్వ వాదుల పిటిషన్లు కొట్టివేయండి

1991 చట్టం లేకుంటే మరిన్ని వివాదాలు తలెత్తుతాయి



మత సామరస్యం దెబ్బ తింటుంది : సుప్రీంకోర్టుకు తెలిపిన జ్ఞానవాపి మసీదు కమిటీ

న్యూఢిల్లీ : 1991వ సంవత్సరం నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ హిందూత్వ వాదులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయాల్సిందిగా జ్ఞానవాపి మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి, వాటి స్థానంలో ముస్లిం ప్రార్థనా మందిరాలను నిర్మించారని హిందూత్వ వాదులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అయితే, 1991వ సంవత్సరం నాటి చట్టం తమ వాదనలను నీరుకార్చేదిగా ఉండడంతో దానిని రద్దు చేయాలని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ నేపథ్యంలో అంజుమన్ ఇంతెజా మియా మసీదు కమిటీ సుప్రీంకోర్టుకు ఓ దరఖాస్తును సమర్పించింది. నాటి చట్టాన్ని రద్దు చేస్తే దేశంలో ఇలాంటి వివాదాలే అనేకం చెలరేగుతాయనీ, మత సామరస్యం దెబ్బతింటుందని అందులో ఆందోళన వ్యక్తం చేసింది. రామ మందిర వివాదం ఉధృతంగా సాగిన సమయంలో అప్పటి పీవీ నరసింహారావు ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించింది. అయోధ్యలోని రామ జన్మభూమి-బాబ్రీ మసీదు స్థలం మినహా దేశంలోని ఏ ప్రార్థనా స్థలాన్ని అయినా ఇతరులకు బదిలీ చేయడాన్ని ఈ చట్టం నిషేధిస్తోంది.ఇప్పటికే 14 ముస్లిం ప్రార్థనా స్థలాలపై కన్నేసిన హిందూత్వవాదులు వాటిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. వీరు కోరుతున్న విధంగా చట్టాన్ని రద్దు చేసినట్టయితే ఇలాంటి వ్యక్తులే మరి కొందరు బయలుదేరి ముస్లిం స్థలాలపై పిటిషన్లు దాఖలు చేసే అవకాశమున్నదనీ, ఇది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని మసీదు కమిటీ సుప్రీంకోర్టుకు విన్నవించింది. బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన రోజును పురస్కరించుకొని సుప్రీంకోర్టుకు తాను సమర్పించిన దరఖాస్తును మసీదు కమిటీ ప్రజల ముందు ఉంచింది. బాబ్రీ మసీదు స్థలాన్ని సుప్రీంకోర్టు 2019లో హిందువులకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. దీంతో పలు ముస్లిం ప్రార్థనా స్థలాలపై దృష్టి సారించిన హిందూత్వ వాదులు సుప్రీంకోర్టులో ఇదే రకమైన పిటిషన్లను దాఖలు చేయడం మొదలు పెట్టారు. జ్ఞానవాపి సహా పలు ముస్లిం ప్రార్థనా స్థలాలు తమవేనని వాదించారు. జ్ఞానవాపి వారణాసిలోని కాశీ విశ్వేశ్వరుడి దేవాలయం పక్కనే ఉంది. ఒక స్థానిక కోర్టు ఆదేశాల మేరకు 2022లో జ్ఞానవాపిలో సర్వే నిర్వహించిన అధికారులు అక్కడ శివలింగం ఉన్నదని చెప్పడానికి ఆధారాలు ఉన్నాయని తేల్చారు. దీంతో ఈ స్థలంపై వివాదం చెలరేగింది. ప్రస్తుతం ఈ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. మధురలోని షాహీ ఈద్గా మసీదు స్థలంలో సర్వే నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు గతేడాది డిసెంబరులో ఆదేశించింది. అది శ్రీకృష్ణుడి జన్మస్థలమని, దానిని తమకు అప్పగించాలని కొందరు హిందూత్వవాదులు కోర్టును కోరారు. కాగా మధురలో సర్వేపై సుప్రీంకోర్టు జనవరిలో స్టే విధించింది. అయితే హైకోర్టులో విచారణ కొనసాగేందుకు అనుమతించింది. 1991వ సంవత్సరపు చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం ఏ ప్రార్థనా స్థలాన్నీ ఇతరులకు బదిలీ చేయకూడదు. 1947 ఆగస్టు 15న ప్రార్థనా స్థలం ఏ మతానికి చెంది ఉన్నదో దాని స్వభావాన్ని అలాగే పరిరక్షించాలని చట్టంలోని సెక్షన్ 4 చెబుతోంది. కాగా, న్యాయవాది ఫుజాయిల్ అహ్మద్ అయ్యుబి ద్వారా సుప్రీంకోర్టుకు దరఖాస్తును అందజేసిన మసీదు కమిటీ గత నెల 24న ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండను అందులో ప్రస్తావించింది. సంభాల్‌లోని దేవాలయాన్ని కూల్చివేసి జామా మసీదును నిర్మించారంటూ వచ్చిన పిటిషన్లను పురస్కరించుకొని స్థానిక కోర్టు సర్వేకు ఆదేశించిందనీ, సర్వే జరుగుతున్న సమయంలో పోలీసులతో స్థానికులు ఘర్షణ పడ్డారని, ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారని వివరించింది. చట్టాన్ని కొట్టివేస్తే దేశంలోని ప్రతి చోటా ఇలాంటి వివాదాలే తలెత్తుతాయనీ, అంతిమంగా మత సామరస్యం దెబ్బతింటుందని పేర్కొన్నది. వారణాసి, మధురతో పాటు అనేక ప్రాంతాలలో నెలకొన్న వివాదాలు సహా పలు అంశాలపై గతంలో పార్లమెంట్ చర్చించిందనీ, ఆ తర్వాతే చట్టాన్ని ఆమోదించిందని చెప్పింది. జ్ఞానవాపి, షాహీ ఈద్గా, సంభాల్ మసీదుతో పాటు ఢిల్లీ, మధ్యప్రదేశ్, యూపీ, రాజస్థాన్, కర్నాటక, గుజరాత్, తెలంగాణ రాష్ట్రాలలోని అనేక ముస్లిం ప్రార్థనా మందిరాలపై వివాదం నడుస్తోందని మసీదు కమిటీ తన దరఖాస్తులో వివరించింది.

కోడెల విక్రయాల్లో అక్రమాలు అవాస్తవం

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్టు వచ్చిన ఆరోపణల్లో నిజం లేదని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఈ అంశంలో ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొంతమంది పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరిగిందని అన్నారు. వాటి నిర్వహణ భారంగా మారడంతో కొన్ని మరణించాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భక్తుల విన్నపాల మేరకు వాటి నిర్వహణకు విధివిధానాలను రూపొందించేందుకు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మెన్‌గా, ఆలయ ఈవో కన్వీనర్‌గా కమిటి ఏర్పాటు చేశామని తెలిపారు.

కమిటీ రూపొందించిన మార్గదర్శకాల మేరకే జీవో విడుదల చేశామని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, సంబంధిత మండల వ్యవసాయ అధికారి ధ్రువీకరణ పత్రం ఉంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

వాట్సాప్ దొంగలు !

కోడ్ షేర్ చేస్తే అకౌంట్ అంతే

- స్నేహితులు, బంధువులనూ ట్రాప్ చేస్తారు
- సెలబ్రిటీలనూ వదలని హ్యాకర్లు



న్యూఢిల్లీ : దేశంలో వాట్సాప్ వినియోగదారుల సంఖ్య అక్షరాలా 59.6 కోట్లు. చాలా మంది భారతీయులు వాట్సాప్‌ను పలు రకాలుగా వాడుతున్నారు. అది వారి జీవితాలతో విడదీయలేనంతగా పెనవేసుకుపోయింది. ఎప్పుడైనా కొద్దిసేపు వాట్సాప్ పనిచేయకపోతే...? కొంపలు మునిగిపోయాయని ఆందోళన చెందుతారు. ఆనందాలు, బాధలు, సుఖాలు, దు:ఖాలు, మీమ్స్...ఇలా ఎన్నింటినో కుటుంబసభ్యులు, స్నేహితులతో పంచుకోవడానికి ఇదో మాధ్యమంగా మారింది. ముచ్చట్లకు, సమాచారాన్ని చేరవేయడానికి, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడానికి వాట్సాప్‌ను మించిన మాధ్యమం మరోటి లేదంటే అతిశయోక్తి కాదు. అలాంటి మాధ్యమంలోకి ఓ చొరబాటుదారుడు ప్రవేశించి మీ వ్యక్తిగత ఛాటింగ్స్‌ను, అనుభవాలను, సంబంధాలను దొంగిలిస్తే ఏం జరుగుతుందో ఒక్కసారి ఊహించుకోండి.

హ్యాకింగ్ ఇలా...

ఇదేదో ఊహాజనిత పరిస్థితో, పీడకలో కాదు. ఇది వాస్తవం. వాట్సాప్‌ను హ్యాకింగ్ చేస్తున్న కేసులు ఇటీవలి కాలంలో దేశంలో బాగా పెరిగిపోతున్నాయి. ఇదెలా జరుగుతుంది అని అనుకుంటున్నారా? మీరు వాట్సప్‌లో లీనమవుతున్న సమయంలో ఓ నోటిఫికేషన్ వస్తుంది. అది మీ దీర్ఘకాల స్నేహితుడిది అయి ఉంటుంది. అతను మీకు ఎన్నో సంవత్సరాల నుంచి తెలిసి ఉంటాడు. అలాంటప్పుడు మీరు ఏం చేస్తారు? ఛాట్ విండో ఓపెన్ చేస్తారు. ఉభయకుశలోపరి ముగిసిన తర్వాత మీకు ఓ సందేశం వస్తుంది. 'నేను ఒక కొత్త ఫోన్ తీసుకున్నాను. పొరబాటున నీ ఫోన్ నెంబరుకు ఒక కోడ్(ఓటీపీ) పంపానని అనుకుంటున్నాను. దానిని నాకు తిరిగి పంపగలవా?' అని అడుగుతాడు. మీకు ఎలాంటి సందేహమూ కలగదు కదా. ఎందుకంటే అతను మీ చిరకాల స్నేహితుడు. నమ్మకస్తుడు. అతనితో గతంలో ఎన్నో జ్ఞాపకాలు, అనుభవాలు పంచుకొని ఉంటారు. కాబట్టి ఎలాంటి సంకోచం లేకుండా మీరు ఓటీపీ పంపేస్తారు. అంతే...ఏం జరిగిందో తెలిసే లోగానే మీ వాట్సాప్ ఖాతా హ్యాక్ అవుతుంది.

కొంపముంచే నమ్మకం

ఓ అమాయకపు సందేశం, నమ్మకం మీ వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని దొంగిలిస్తుంది. మీ అకౌంట్ హ్యాక్ అయిన తర్వాత అది ఓ గొలుసుకట్టు మాదిరిగా సాగిపోతూనే ఉంటుంది. హ్యాకర్లు మీ అకౌంట్‌ను ఉపయోగించి, మీ కాంటాక్ట్ జాబితాలో ఉన్న ఇతరులను కూడా లక్ష్యంగా చేసుకుంటారు. మిమ్మల్ని ఎలా బుట్టలో వేసుకున్నారో వారిని కూడా అలాగే వేసుకుంటారు. ఒకరి తర్వాత ఒకరుగా మీ స్నేహితులు, బంధువులు, ఇతరులు వారి వలలో పడిపోతారు. ఫోన్ మార్చేటప్పుడు వాట్సాప్ మీకు ఆరు అంకెల సెటప్ కోడ్ పంపుతుంది. అదే మీ ఖాతా హైజాక్ కావడానికి దోహదపడుతుంది. ఇతర వినియోగదారులను వంచించడానికి ఉపయోగపడుతుంది. ఈ కుంభకోణం డొంకతిరుగుడుగా కాకుండా నేరుగానే జరుగుతున్నప్పటికీ చాలా మంది దీనికి బాధితులుగా మారిపోవడం గమనార్హం. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ మీ ఖాతాను తిరిగి పొందలేరు. ఎందుకంటే దానిపై హ్యాకర్లకు పూర్తి ఆజమాయిషీ ఉంటుంది.

సెలబ్రిటీలు సైతం...

మీ అకౌంట్‌ను హ్యాక్ చేసిన వారు మీ స్నేహితులకు కూడా సందేశాలు పంపగలరు. యూపీఐ చెల్లింపులు జరపాల్సిందిగా కోరవచ్చు. లేదా మీ వ్యక్తిగత సమాచారాన్ని అడగవచ్చు. ఒకవేళ జరిగిన మోసాన్ని మీరు సందేశాల ద్వారా స్నేహితులకు తెలియజేయాలని అనుకున్నప్పటికీ హ్యాకర్లు వాటిని వెంటనే తొలగిస్తారు. దేశంలో ఇలాంటి వాట్సాప్ హ్యాకింగులు ఎన్ని జరుగుతున్నాయని చెప్పడానికి అధికారిక గణాంకాలేవీ అందుబాటులో లేవు. కానీ, హ్యాకర్ల మోసానికి గురవుతున్న వారి సంఖ్య పెరిగిపోతూనే ఉన్నది. తాజాగా తన వాట్సాప్ హ్యాక్ అయిందంటూ ప్రముఖ నిర్మాత, సినిమాటోగ్రాఫర్ సంతోష్ శివన్ శుక్రవారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ప్రకటించారు. తన అకౌంట్ నుంచి వచ్చే సందేశాలకు స్పందించవద్దని హెచ్చరించారు.

తన ఫోన్, వాట్సప్ అకౌంట్ హ్యాక్ అయ్యాయని ఎన్సీపీ నాయకురాలు సుప్రియా సూలే ఆగస్టులో సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసిన విషయం గుర్తుండే ఉంటుంది. ప్రపంచంలో అతి పెద్ద అడ్వర్‌టైజింగ్ గ్రూప్ డబ్ల్యూపీపీ సీఈఓ మార్క్ రీడ్ కూడా హ్యాకింగ్ బాధితుడే.

ఏం చేయాలంటే...

ఫోన్ హ్యాకింగ్‌కు గురి కాకుండా చూసుకోవడం ఎంతో అవసరమని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా, మీ ఫోన్ నెంబరుకు పంపే ఆరు అంకెల కోడ్‌ను ఎట్టి పరిస్థితులలోనూ ఎవరికీ పంపకూడదు. ఎవరు, ఎందుకు, ఏ విధంగా అడిగినా స్పందించకూడదు. ఎందుకంటే ఇవన్నీ దాదాపుగా కుంభకోణాలే. మీ అకౌంట్‌ను హైజాక్ చేసి, దాని ద్వారా ఇతరులనూ లక్ష్యంగా చేసుకొని డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం అడుగుతారు. వాట్సాప్‌నకు ఉండే రెండు దశల వెరిఫికేషన్ ప్రక్రియ అదనపు భద్రతను కల్పిస్తుంది. దానిని మీరు యాక్టివేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అందుకోసం వ్యక్తిగత పిన్, ఆరు అంకెల కోడ్‌ను మీరే ఏర్పాటు చేసుకోవాలి. మీ అకౌంట్‌ను కొత్త ఫోన్‌కు మార్చేటప్పుడు ఈ రెండూ అవసరమవుతాయి. దీనితో పాటు ఈ-మెయిల్ ఐడీని మీ అకౌంట్‌తో అనుసంధానించాలి. అందుబాటులో ఉన్నట్టయితే పాస్‌కీని కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ చర్యల ద్వారా హ్యాకింగ్ బరి నుంచి బయటపడవచ్చునని సైబర్ నిపుణులు సూచించారు.

ఎంవీఏకు షాక్


- కూటమి నుంచి వైదొలగనున్న సమాజ్‌వాదీ పార్టీ
- శివసేన(యూబీటీ) ఎమ్మెల్సీ 'బాబ్రీ మసీదు కూల్చివేత' పోస్టుపై అభ్యంతరం
- తెగదెంపులకు నిర్ణయం



ముంబయి : మహారాష్ట్రలో ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)కు షాక్ తగిలింది. ఆ కూటమిలో భాగమైన సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అందులో నుంచి వైదొలగాలని నిర్ణయించింది. మహారాష్ట్ర ఎస్పీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూడా అయిన అబూ అజ్మీ ఈ విషయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రేకు అత్యంత సన్నిహితుడైన శివసేన(యూబీటీ) ఎమ్మెల్సీ మిలింద్ నర్వేకర్.. యూపీలోని బాబ్రీ మసీదు కూల్చివేత జరిగి డిసెంబర్ 6కు 32 ఏండ్లు పూర్తయిన సందర్భంలో ఆ చర్యను పొగుడుతూ ఒక పత్రికా ప్రకటనను ఇచ్చారు. బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనను పొగుడుతూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సైతం పోస్ట్ చేశారు. అయితే, ఈ చర్యలే ఎస్పీకి కోపం తెప్పించాయి. కూటమితో తెగదెంపులు చేసుకోవటానికి దారి తీశాయి. "బాబ్రీ మసీదును కూల్చివేసినవారిని అభినందిస్తూ శివసేన(యూబీటీ) ఒక ప్రకటనను ఇచ్చింది. ఆయన(ఉద్ధవ్ థాక్రే) అనుచరుడు మసీదు కూల్చివేతను పొగుడుతూ కూడా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. మేము ఎంవీఏను వీడుతున్నాం" అని అబూ అజ్మీ తెలిపారు. "ఎంవీఏలో ఎవరైనా అలాంటి భాష మాట్లాడితే.. బీజేపీకి, వారికి తేడా ఏమిటి? వారితో(ఎంవీఏ) మేము ఎందుకుండాలి?" అని అజ్మీ అన్నారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం శివసేన(యూబీటీ) హిందూత్వ ఎజెండాను అవలంభించిందని ఆయన ఆరోపించారు. సీట్ల పంపిణీలో, ఆ తర్వాత ప్రచారంలో కూడా ఎంవీఏలో సమన్వయం లేదని ఆయన విమర్శించారు. "అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి తర్వాత, శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రే అంతర్గత సమావేశంలో హిందూత్వ ఎజెండాను దూకుడుగా కొనసాగించాలని తన పార్టీ నాయకులు, కార్యకర్తలకు చెప్పారు. డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేతకు అనుకూలంగా ఆ పార్టీ సోషల్ మీడియాలో సందేశాన్ని పోస్ట్ చేసింది. దీన్ని మేం సహించం. కాబట్టి ఎంవీఏతో కొనసాగకూడదని నిర్ణయించుకున్నాం" అని అన్నారు. కాగా, కూటమితో వ్యతిరేకతను మహారాష్ట్ర అసెంబ్లీలో ఎస్పీ చూపెట్టింది. ఒకపక్క, ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎంవీఏ బహిష్కరించింది. అయితే, ఎస్పీ మాత్రం ఆ పిలుపును లెక్క చేయలేదు. రాష్ట్రంలో ఎస్పీకి ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు ఈ పిలుపును బహిష్కరించి మరీ ప్రమాణం చేయటం గమనార్హం.

జీవితంలో ఏదైనా సాధించాలనుకుంటే
అన్నీ కోల్పోవడానికి సిద్ధంగా ఉండాలి - చేగువేరా



'చిత్ర' విషాదాలు

భారీ బడ్జెటుతో సినిమా తీశారు కనక బెనిఫిట్ షోల పేరుతో టికెట్ల ధరలు విపరీతంగా పెంచుకోవడానికి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు జీవోలే జారీ చేయడం చూస్తే చిత్ర విచిత్రంగా తోస్తుంది. ఒకేసారి రూ.800లు టికెటుపై పెంచుతారా! ప్రేక్షకులను దోపిడీ చేయడానికి ప్రభుత్వాలు ఎందుకు అనుమతి నిచ్చాయి? అదేమయిన సమాజ శ్రేయస్సును, చైతన్యాన్ని, నీతిని బోధించే సినిమానా? ఎర్రచందనం దొంగ రవాణా చేసేవాళ్లను హీరోలుగా మార్చే పాయింట్‌ను తీసుకుని, ఇంకా బీభత్స కుళ్లురసాన్ని నింపిన సినిమాకు సమాజంలోని పిల్లలు, యువత,ప్రజలు బలికావాలా?

సంపాదకీయం

మనిషికి అత్యవసరాలు తిండి, బట్ట, గూడుతో పాటు అనేకమైన వాటిని నాగరిక మానవుడు సమకూర్చు కున్నాడు. విద్య, వైద్యము, వినోదమూ సామాజిక జీవనంలో అవసరాలుగానే ఉన్నాయి. ఆదిమ మానవుని నుండీ వినోదం, కళ అభివృద్ధి చెంది ఒక సాంస్కృతిక సమూహాన్ని తయారుచేసింది. అందులో భాగంగా శాస్త్ర, సాంకేతిక పెరిగిన కళగా సినిమా మనముందున్నది. సినిమా ఇప్పుడు ఒక పరిశ్రమ. అంటే ఉత్పత్తి కేంద్రం. లాభాలు దాని లక్ష్యం. లాభాలే ఏకైక లక్ష్యమైన వ్యాపారంలో నైతికతను, సజీవకళను వెతుక్కోవడం వృథాప్రయాసే. ఈ మార్కెటు మాయా వ్యూహాల్లో కళ అనే ఎరకు చిక్కిన చేపపిల్లల్లా మారుతున్న సామాన్య ప్రజలు. ప్రజలు, నిత్యజీవన వెతల మోహరింపులో సమస్యల దిగ్బంధనంలో కొన్ని గంటలైనా వెసులుబాటును, వినోదాన్ని వెతుక్కునే స్థలం సినిమా. అలాంటి చిత్ర ప్రదర్శనలు సామూహిక వెర్రినీ ప్రేరేపిస్తున్నాయి. దోపిడీకి ద్వారాలు తెరుస్తున్నాయి. అంతేకాదు, పెంచుతున్న భ్రమల వ్యామోహంలో పడి సామాన్యులు ప్రాణాలనూ బలిపెట్టుకుంటున్నారు.

ఇప్పుడు సినిమా అంటే కథకాదు. కళకాదు. సంగీత సాహిత్యాలు కానేకాదు. నేరాలు, ఘోరాలు, వైపరీత్యాలు, విధ్వంసాలు, బూతులు, వికృతచేష్టలు, అంగ విన్యాసాలు, జుగుప్స కలిగించే కదలికలు మొత్తంగా ప్రేక్షకుల్లో అనాగరికున్నీ, క్రూరత్వాన్ని పాదుగొలిపే విచిత్రకళ. అరాచక వ్యాపారం. ఈ వ్యాపారాన్ని ప్రచారం చేయటం కోసం కోట్ల రూపాయలు వెచ్చించడం. సినిమా మొత్తం హీరో చుట్టూ తిప్పడం. హీరోలపై విపరీత మోజును పెంచడం. హైప్‌ను సృష్టించడం, కోట్లాది రూపాయల్ని కొల్లగొట్టడం ఇదీ చిత్రసీమగా మారిపోయింది. అన్ని వందల కోట్లు పెట్టుబడి ఎందుకు పెడుతున్నారు! భారీ బడ్జెట్ సినిమా అనీ, హాలీవుడ్ స్థాయిలో నిర్మించిన మూవీ అని, ఇది మన సమాజానికే గర్వకారణమైనట్టు ప్రచారం చేయటం, ఫ్యాన్స్ పేరుతో పూనకాలు తెప్పించడం వెనకాల కేవలం లాభాలను సొమ్ము చేసుకోవడమే దాగుందనేది మన అభిమాన జనసందోహానికి ఎలా అర్థం కావాలి. వాళ్లు చేసే ఈ వ్యాపారానికి మన ప్రభుత్వాలూ మద్దతుగా నిలవటం, ప్రజలవైపు నుండి ఆలోచించక పోవటం ఒక విషాదం. భారీ బడ్జెటుతో సినిమా తీశారు కనక బెనిఫిట్ షోల పేరుతో టికెట్ల ధరలు విపరీతంగా పెంచుకోవడానికి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు జీవోలే జారీ చేయడం చూస్తే చిత్ర విచిత్రంగా తోస్తుంది. ఒకేసారి రూ.800లు టికెటుపై పెంచుతారా! ప్రేక్షకులను దోపిడీ చేయడానికి ప్రభుత్వాలు ఎందుకు అనుమతినిచ్చాయి? అదేమయిన సమాజ శ్రేయస్సును, చైతన్యాన్ని, నీతిని బోధించే సినిమానా? ఎర్రచందనం దొంగ రవాణా చేసేవాళ్లను హీరోలుగా మార్చే పాయింట్‌ను తీసుకుని, ఇంకా బీభత్స కుళ్లురసాన్ని నింపిన సినిమాకు సమాజంలోని పిల్లలు, యువత,ప్రజలు బలికావాలా?

పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో హైద్రాబాద్‌లో ఒక అభిమాని ప్రాణాన్ని బలితీసుకున్నది. సినిమా ప్రమో షన్‌లో భాగంగా హీరో అల్లుఅర్జున్ థియేటర్‌కు రావడం, జనం వెర్రిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ చనిపోయింది. ఆమె కుమారుడు శ్రీ తేజ్ పరిస్థితి కూడా విషమంగా ఉందని చెబుతున్నారు. ఏమిటీ దారుణం! పిల్లలూ పెద్దలు అనే తేడాలేకుండా, మొదటిరోజే సినిమా చూడాలనే పిచ్చి కోరికతో ప్రమాదంలో పడి పోవటాన్ని ప్రజలు గమనించి మేలుకోవాలి. అంతమంది జనం, అభిమానులు, సమీకరించబడుతున్నారనీ పోలీసు లకు తెలియదా! ఏ చిన్న న్యాయమైన కోర్కెను తెలపాలని గుమిగూడినా, విద్యార్థులను, యువకులను చెదరగొట్టి ప్రతాపం చూపే పోలీసులు వీటి జోలికి రాకపోవడం ఏమిటి! సంఘటన జరిగిన తర్వాత మృతికి కారకులపై చర్యలు తీసుకుంటామని ప్రకటన చేస్తున్నారు. బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోమని మంత్రులు చెబుతున్నారు. వందల కోట్ల వేటలో జరిగిన ప్రాణనష్టానికి పాతిక లక్షల పరిహారాన్ని చెల్లించి చేతులు దులుపుకుంటే సరిపోతుందా! ప్రేక్షకులు కూడా భ్రమల్లోంచి బయటపడాలి. నిజ జీవితానికి సినిమాలకు మధ్య దూరం బాగా పెరిగింది. హీరోలూ నిజమైన హీరోలు కాదనీ గుర్తెరగాలి.

ప్రయోజనాత్మక సినిమాలు తీయటంలో మన తెలుగు సినిమా వెనుకబడే ఉంది. మలయాళ, తమిళ సినిమాలను చూసైనా నేర్చుకోవాలి. చెత్త, కుళ్లు, అభూత కల్పనలు, తిరోగమన భావాల ప్రచారంతో తీసే సిని మాలు, వాటికి భారీ బడ్జెట్లు, ప్రచారార్భాటాలతో నానా హంగామాలు చేయడం తెలుగు చిత్రసీమకే చెల్లింది. ఇలాంటి వాటినుండి మన పిల్లలను, ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. మన ఆరోగ్యాలను, ఆలోచనలను చెడగొడుతున్నది పర్యావరణ కాలుష్యంతో పాటు, సాంస్కృతిక కాలుష్యమూ తోడవుతున్నదన్న వాస్తవాన్ని గమనించి అప్రమత్తమవ్వాలి.

నమో అదానీ...కుట్ర కహానీ


తెలకపల్లి రవి

జాతీయ టీవీ ప్రముఖుడైన రాజ్‌దీప్ సర్దేశాయిని మరోమీడియా ప్రముఖుడైన కరణ్ థాపర్ ఇటీవల ఇంటర్వ్యూ చేశారు. దక్షిణ భారత దేశంలో కొన్ని రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు జరపాలంటూ వస్తున్న ప్రతిపాదనపై ఏమంటారని కరణ్ ప్రశ్నించారు. అసలు పార్లమెంటు అనేది సక్రమంగా నిర్వహించితే కదా ఎక్కడ పెట్టాలనేది ఆలోచించడానికి? అని రాజ్‌దీప్ ఎదురుప్రశ్న వేశారు. ప్రధాని మోడీ అసలు సభలకు వస్తున్నారా? లోతుగా చర్చ జరిగిన అంశాలపై సమాధానాలు ఇస్తున్నారా? అదే లేనప్పుడు ఉత్తర దక్షిణ మీమాంస ఏముందని అడిగారు. గతవారం రోజులుగా లోక్‌సభ రాజ్యసభ తీరుతెన్నులు గమనించే వారెవరికైనా కలిగే సందేహమే ఇది. ఎప్పుడు మొదలై ఎప్పుడు వాయిదా పడిపోతున్నాయో..ఎంత మొక్కుబడిగా ఏకపక్షంగా ముగిసిపోతున్నాయో చూస్తుంటే ఒకప్పుడు దేశమంతా ఎదురుచూసిన ఉన్నతస్థాయి సభలు ఇవేనా అనే అనుమానం వస్తుంది. పెద్ద నోట్ల రద్దు నుంచి కాశ్మీర్ 370 రద్దు వరకూ ఎంత తీవ్రమైన మౌలికమైన అంశమైనా సరే ఎదురు దాడి తప్ప మరే ధ్యాస లేనట్టు వ్యవహరిస్తున్న బీజేపీ-ఎన్డీయే వైఖరి చూస్తే మోడీకి అసలు ఈ పార్లమెంటు అంటేనే నచ్చదని స్పష్టమవుతుంది. దానికి తగినట్టే గత పాతికేళ్లలో బీజేపీ అధ్యక్ష తరహా గురించి అనేకసార్లు చర్చకు పెట్టింది.ఇప్పుడు కూడా రాజ్యాం గంపై రెండురోజుల చర్చ చేస్తామంటున్నారు గనక ఆ సందర్భంలో మళ్లీ ఇది ముందుకు వచ్చే అవకాశముంది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' మంత్ర జపం వాస్తవానికి ఆదిశలో కేంద్రీకృత పాలన తీసుకువచ్చే కుట్రలో ఒక అడుగు మాత్రమేనని గ్రహించాల్సి వుంది. ప్రజలకూ దేశానికీ అవసరమైన రాజకీయంగా ప్రతికూలమైన అంశాలను దాట వేయడం, ప్రతిపక్షాల పీక నొక్కడం మోడీ హయాంలో పరిపాటిగా మారింది. కాకపోతే ఈ సభల్లో మరో అడుగు ముందుకేసి ప్రతిపక్షాల విమర్శకు రివర్స్‌గా తామొక పోటీ ఎజెండా తీసుకురావడం చూస్తున్నాం.

నమో అదానీ..అదే కహానీ

ఈ సమావేశాలకు కొంచెం ముందుగానే అమెరికా న్యాయశాఖ అదానీ గ్రూపునకు సంబంధించిన అదానీ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లంచాల భాగోతం బయటపెట్టింది. ఆ దేశ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్(సెక్) కూడా ఆ కంపెనీ విదేశాలలో అవినీతి కార్యకలాపాలపై వాస్తవాలను దాచిపెట్టిందని కేసులో పేర్కొంది. అమెరికా చట్టాలను ఉల్లంఘించినందుకు గాను వారు ఈ విషయం బయటకు తీసుకొచ్చినా నిజానికి దీని ప్రభావం ఎక్కువగా పడింది ఇండియాపైనా, అందులో ఏపీపైనా, పైగా అదానీ కంపెనీ అక్రమాలపై అంతర్జాతీయ స్థాయిలో రభస రేగడం ఇది మూడోసారి. గత రెండుసార్లలాగే ఇప్పుడు కూడా మోడీ సర్కారు ఈ విషయమై గప్‌చిప్‌గా వుండిపోయింది. పైగా ఇది తమ కేంద్రానికి సంబంధంలేని ప్రయివేటు వ్యవహారమని తప్పుకోజూసింది. కేంద్ర సంస్థ సెకీ, అప్పుడు సంతకాలు చేసిన ఏపీ ప్రభుత్వం,ముడుపులు లబ్ధి పొందినట్టు చెబుతున్న ఏపీ నెంబర్‌వన్ ఇవేవీ ఈ దేశానికి సంబంధం లేనివి కావే? ఈఒప్పందాలు జరగలేదనీ వారెవరూ చెప్పడం లేదే? అదానీ ఎదుగుదలతో ఆమూలాంతం ముడిపడిన పాలనా కాలం మోడీదే. దీంతో ఆయనకు కాకపోతే మరెవరికి సంబంధముంటుంది? పైగా సెకీ కేంద్ర సంస్థగానే రాష్ట్రాల మధ్య సమన్వయం చేస్తుంది గనక ఆరీత్యా కూడా బాధ్యత వహించాల్సింది కేంద్రమే కదా? ఇవన్నీ తెలుసు గనకే పార్లమెంటులో ఈ అంశంపై చర్చ దాటేయడానికి అడుగడుగునా ప్రభుత్వం అడ్డుపడింది. మూడు రోజులు ఈ అంశంపై వివాదంతోనే గడిచిపోయింది. ఈ లోగా బీజేపీయేతర పార్టీలు కూడా కొన్ని చర్చకోసం పట్టు పట్టకుండా తప్పుకోవడానికి ప్రయత్నించా యంటే అదానీల ప్రభావం ఎంతో తెలుస్తుంది. ఇదే సమయంలో సభ వెలుపల బీజేపీ నేతలు మంత్రులు వారిని నడిపించే ఆరెస్సెస్ బాసులు కూడా అదానీపై ఆరోపణలు ఉద్దేశపూర్వకమైనవని ఎదురుదాడి మొదలుపెట్టారు. మీడియాలో వ్యాసాలు రాయించారు. ఇది దేశంపైనే కుట్ర అని పల్లవి ఎత్తుకున్నారు. పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో తర్జనభర్జనల తర్వాత రాజ్యాంగంపై రెండు రోజుల పాటు చర్చ జరుపుదామని మధ్యే మార్గంలో ఒక ఒప్పందానికి వచ్చారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవమంటూ ఏకపక్షంగా జరిపేసిన ధోరణినుంచి మోడీ సర్కారు దిగిరావలసి వచ్చింది.అయితే తీరా చర్చలో వారి కోణం ఏమి టనేది వాస్తవంగా చూడాల్సిందే. కాగా కేంద్రం నిరంకుశపోకడలు నిరసించడం ప్రతిపక్షాల ఎజెండాగా వుండొచ్చు.

ప్రతిపక్షాల కుట్రా?

ఏదో ఒక చర్చకు మార్గం సుగమమైందని సంతోషించేంతలో బీజేపీ ప్రతిపక్ష నేతపైనే అతి పెద్ద దేశద్రోహి ముద్రతో రభస సృష్టించడం పరిశీలకులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు(ఒసిసిఆర్‌పి) అదానీపై తీవ్ర ఆరోపణలు తీసుకురావడం వెనక భారత్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ కుట్ర చేస్తున్న శక్తులు దాగివున్నాయని బీజేపీ నేత సంబిత్‌పాత్ర పాట ఎత్తుకున్నారు. వీరిని ప్రోత్సహిస్తున్న ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ దేశానికి ద్రోహి నెంబర్‌వన్‌గా వున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతపై సభ వెలుపల ఇంత ఆరో పణ చేయడాన్ని లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ స్పీకర్‌కు లేఖ రాసింది. మరో వంక కాంగ్రెస్ వామపక్షాలు, మరికొన్ని లౌకిక పార్టీలు మొహాలకు తొడుగులు వేసుకుని సభాప్రాంగణంలో నిరసన తెలిపాయి.అదానీ వ్యవహారాలపై చర్చ జరగాల్సిందేనని పట్టుపట్టాయి.అదే సమయంలో బీజేపీ తమ ఎక్స్(ట్విట్టర్) ఖాతాలో వరుసగా పోస్టులతో ఈ ఆరోపణలు కొనసాగించింది. జార్జి సొరేస్ అనే శతకోటీశ్వరుడు అమెరికా విదేశాంగ శాఖతో కలసి భారతదేశానికి వ్యతిరేకంగా సాగించే కుట్రలో భాగంగానే ఒసిసిఆర్‌పి నడిపిస్తున్నారనీ, దాని ఖర్చులో సగం ఆయనే భరిస్తున్నారని వ్యాఖ్యానించింది. ఈ నాలుగేండ్లలో కాంగ్రెస్ లేవనెత్తిన ప్రతి అంశం కూడా ఈ శక్తుల నుంచి వచ్చినవాటి ఆధారంగానే నడిచిందని పేర్కొంది.

విచిత్రమేమంటే వామపక్షాలు, కార్మికసంఘాలు, సమాంతర మీడియా కాంగ్రెస్‌తో నిమిత్తం లేకుండా అనేక తీవ్ర విమర్శలు చేశాయి. ప్రపంచీకరణ ముసుగులో సాగుతున్న కార్పొరేట్ భాగోతాలను బహిర్గతం చేశాయి.అయితే లౌకిక వామపక్షాల నిరసనలపై స్పందించకుండా కాంగ్రెస్‌ను ముందుపెట్టి దాడి చేయడం బీజేపీ-ఆరెస్సెస్‌ల కీలక వ్యూహం. గతంలో వైర్, న్యూస్‌క్లిక్ వంటి సంస్థలపై దాడి చేసినప్పుడు ఇదే తరహా ఆరోపణలు మరో విధంగా తీసుకువచ్చిన సంగతి గుర్తుండేవుంటుంది. (ప్రణయ్ రాయ్ దంపతుల ఎన్డీటీవీని హస్తగతం చేసుకోవడానికి కూడా బూటకపు ఆరోపణలతో ఒత్తిడి తెచ్చి అన్నీ తమకు రాయించేసుకున్నాక ఇప్పుడు ఆ కేసులు కొట్టేశారట!) ఏదైతేనేం విశ్వగురుగా అందరూ తమను పొగుడుతున్నారని టముకు వేసుకున్నప్పుడు ఇదే అమెరికా, పాశ్చాత్యదేశాల సంస్థలు గొప్పవైపోతాయి. పెగాసస్, కులగణన, ప్రమాదంలో ప్రజాస్వామ్యం, ప్రపంచ ఆకలిసూచీ లెక్కలు, మత స్వేచ్ఛలపై వేటు,మీడియాపై దాడి ఇలా వచ్చిన ఆరోపణలన్నీ కుట్రలో భాగంగా తీసుకొస్తున్నారట.

అదానీ కోసం అభాండాలా?

2020 నవంబర్ 13న బ్రిటిష్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ గౌతం అదానీ మోడీకి రాక్‌ఫెల్లర్‌లా పనిచేస్తున్నాడని, అదానీని దెబ్బతీస్తేగానీ మోడీని ఎదుర్కొవడం సాధ్యం కాదని రాసిందట. 2023లో జి20 సమావేశాలకు కాస్తముందుగా రాహుల్‌గాంధీ అదానీ సమస్యను ముందుకు తెచ్చి మోడీపై దాడి కేంద్రీకరించాడట.ఇక్కడ అదానీ సాకు మాత్రమేననీ మోడీపైనే దాడి అని బీజేపీ పోస్టు చిత్రిస్తున్నది. పెగాసస్ అంశం కూడా ఒసిసిఆర్‌పినే నివేదించింది గనక దాన్నీ అదానీ సమస్యనూ కూడా కుట్రగా చూపించే ప్రయత్నం చేస్తున్నది.ఇంతా చేసి ఈ ప్రత్యారోపణకోసం బీజేపీ ఉటంకించేది మీడియా పార్ట్ అనే ఫ్రెంచి పరిశోధనాత్మక సైట్‌ను మాత్రమే, రాఫెల్ కుంభకోణంపై అదే మీడియా పార్ట్ వెల్లడించిన అంశాలను బీజేపీ తిరస్కరించింది. అమెరికాతో అంతగా చేతులు కలిపే ఈ సర్కారు దాని విదేశాంగ శాఖను కూడా వ్యతిరేకుల జాబితాలో కలపడం జో బైడెన్ పాలన ముగియలేదు గనకే. ఇదే సమయంలో విదేశాంగ మంత్రి జైశంకర్ ట్రంప్ హయాంలో క్వాడ్ ద్వారా తమకు చాలా మేలు జరిగిందనిచెప్పడం కూడా కలిపి చూస్తే మోడీ ప్రభుత్వ వ్యూహం అర్థమవుతుంది. 'ఎక్స్'లో పోస్టుతోనే ఆగకుండా బీజేపీ ఎంపీ నిశికాంత దూబే లోక్‌సభలోనూ ఇదే విధమైన తీవ్రారోపణలు చేశారు.అధ్యక్ష స్థానంలోని బీజేపీ ప్యానల్ స్పీకర్ దిలీప్ సైకియా ఆగిపోయిన దూబే ప్రసంగాన్ని కొనసాగించాల్సిందిగా ప్రత్యేకంగా అనుమతినిచ్చారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు ఎంతగా నిరసన తెలిపినా పెడచెవిన పెట్టారు.ఈలోగా అదానీపై, సెకీపై మరిన్ని కథనాలు వచ్చాయి. ప్రత్యేకంగా వారు సౌర విద్యుత్ తక్కువ రేట్లకు సరఫరా చేసే అవకాశం కలిగించడానికే సెకీ విద్యుత్ సరఫరా చార్జీలు(ఐఎస్‌టిఎస్) మినహాయించడానికి ఒప్పుకుంది. 2021నవంబరు 30న ఈ నిర్ణయం ప్రకటించడం, డిసెంబరు1న జగన్ సర్కారు ఒప్పందంపై సంతకాలు చేయడం శరవేగంగా జరిగిపోయాయి. ఇప్పటికీ ఆ ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసుకోకపోగా మరింత వ్యవధినిచ్చింది. కనుక ఎన్‌డిఎ విధానం లోగుట్టు ఏమిటో కండ్లకు కట్టినట్టు కనిపిస్తూనే వుంది.దీన్ని దాచిపెట్టడం కోసం ప్రతిపక్షాలు దేశద్రోహానికి పాల్పడినట్టు అభాండాలు వేస్తూ ఆదానీ రక్షణ కోసం తాపత్రయపడటం మోడీకే చెల్లింది.అమెరికా కోర్టులో విచారణ కూడా మొదలైంది.

వెలుపలా కూడా

రాజ్యసభలోనూ ఇదేతంతు కొనసాగుతోంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మనుసింఘ్వీ కూచునే సీటులో 500 రూపాయల నోట్ల దొంతి దొరికిందంటూ సభాపతి జగదీప్ ధంకర్ ఉన్నఫలాన ప్రకటించడం అభ్యంతరాలకు దారితీసింది. ఏదైనా వుంటే విచారించి చెప్పాలి గాని ఇలా ఎందుకు చేశారనేది సందేహాలకు దారితీసింది. ఏపీకి సంబంధించిన విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ విషయంలోనూ ఉక్కుగనుల శాఖామంత్రి కుమారస్వామిగౌడ తనే చేసిన ప్రకటనను మర్చిపోయి పెట్టుబడులు ఉపసంహరణ కొనసాగుతున్నదని వివరించారు. వలు సందర్భాల్లో బీజేపీ-ఎన్డీయే మంత్రులు, సభ్యులు ప్రతిపక్షాలపై విరుచుకుపడటం దాడి చేయడం కనిపిస్తున్నది. మరోవంక ప్రతిపక్షాలు మాత్రం సమస్యలు దాటవేసే ప్రయత్నాలను అడ్డుకుంటూనే వున్నాయి. ఈ అందోళనలు కూడా విదేశీ ప్రేరేపితమని లోగడనే పాలకపక్షం ఆరోపించింది. ఇదే తరుణంలో సభ బయట రైతాంగ ప్రదర్శనను అణచివేయడానికి కూడా కేంద్రం రంగంలోకి దిగింది.మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన దేవేంద్ర ఫడ్నవిస్ కూడా ప్రతిపక్షాలకు మీడియా సంస్థలకూ విదేశీ సాయంపై తన దగ్గర ఆధారాలున్నాయని రిపబ్లిక్ టీవీకి చెప్పడం గమనించదగింది. కనుక అదానీ రక్షణ కోసం కేంద్రం ఎంతదూరం వెళ్తుందో వీటన్నిటినీ బట్టి గ్రహించవచ్చు. రాజ్యాంగ చర్చలో ఇవి పరాకాష్టకు చేరినా ఆశ్చర్యం లేదు. ■

అమెరికా న్యాయశాఖ అదానీ గ్రూపునకు సంబంధిం చిన అదానీ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లంచాల భాగోతం బయటపెట్టింది. ఆ దేశ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్(సెక్) కూడా ఆ కంపెనీ విదేశాలలో అవినీతి కార్యకలాపాలపై వాస్తవాలను దాచిపెట్టిందని కేసులో పేర్కొంది. అమెరికా చట్టాలను ఉల్లంఘించినందుకు గాను వారు ఈ విషయం బయటకు తీసుకొచ్చినా నిజానికి దీని ప్రభావం ఎక్కువగా పడింది ఇండియాపైనా, అందులో ఏపీపైనా, పైగా అదానీ కంపెనీ అక్రమాలపై అంతర్జాతీయ స్థాయిలో రభస రేగడం ఇది మూడోసారి. గత రెండుసార్లలాగే ఇప్పుడు కూడా మోడీ సర్కారు ఈ విషయమై గప్‌చిప్‌గా వుండిపోయింది. పైగా ఇది తమ కేంద్రానికి సంబంధంలేని ప్రయివేటు వ్యవహారమని తప్పుకోజూసింది.



2020 నవంబర్ 13న బ్రిటిష్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ గౌతం అదానీ మోడీకి రాక్‌ఫెల్లర్‌లా పనిచేస్తున్నాడని, అదానీని దెబ్బతీస్తేగానీ మోడీని ఎదుర్కొవడం సాధ్యం కాదని రాసిందట. 2023లో జి20 సమావేశాలకు కాస్తముందుగా రాహుల్‌గాంధీ అదానీ సమస్యను ముందుకు తెచ్చి మోడీపై దాడి కేంద్రీకరించాడట.ఇక్కడ అదానీ సాకు మాత్రమేననీ మోడీపైనే దాడి అని బీజేపీ పోస్టు చిత్రిస్తున్నది. పెగాసస్ అంశం కూడా ఒసిసిఆర్‌పినే నివేదించింది గనక దాన్నీ అదానీ సమస్యనూ కూడా కుట్రగా చూపించే ప్రయత్నం చేస్తున్నది.ఇంతా చేసి ఈ ప్రత్యా రోపణకోసం బీజేపీ ఉటంకించేది మీడియా పార్ట్ అనే ఫ్రెంచి పరిశోధనాత్మక సైట్‌ను మాత్రమే, రాఫెల్ కుంభకోణంపై అదే మీడియా పార్ట్ వెల్లడించిన అంశాలను బీజేపీ తిరస్కరించింది. అమెరికాతో అంతగా చేతులు కలిపే ఈ సర్కారు దాని విదేశాంగ శాఖను కూడా వ్యతిరేకుల జాబితాలో కలపడం జో బైడెన్ పాలన ముగియలేదు గనకే.

అభివృద్ధి -అధిక సంతానం!



ఆ రోజు ఆదివారం. పుష్పకుమార్ నిదానంగా పదిగంటలకు నిద్రలేచాడు. అన్నీ ముగించుకుని శ్రీమతి అందించిన కాఫీ తాగుతూ సోఫాలో కూర్చున్నాడు. ముందున్న పేపర్ అందుకుని సగం చదివాక తన ముద్దుల కొడుకు ఐదేండ్ల చంటిగాడు తనకు కనబడలేదన్న విషయం గుర్తుకొచ్చింది.

"వందనా! చంటిగాడేడి!" అన్నాడు పుష్పకుమార్.

"రాత్రి, మీ సుపుత్రుడికేదో హితబోధ చేశారు కదా! నాన్న చెప్పినట్టే చేస్తానమ్మా! అంటూ పొద్దుటే బయటికి వెళ్లాడు!" అన్నది వందన వంటింట్లోంచి.

పుష్పకుమార్ ఆనందానికి అవధులు లేవు! తన సుపుత్రుడు తన మాట, కాదు తన ఆజ్ఞలు అమలు చేయటానికి ఆదివారం క్రికెట్ ఆడటం మానేసి వెళ్లాడు. చంటిగాడు రాముడంతటి వాడు! జైశ్రీరాం అనుకున్నాడు మనసులో.

అయితే తానేమి ఆజ్ఞ ఇచ్చాడో ఎంత ప్రయత్నించినా గుర్తుకురాలేదు. చంటిగాడు వచ్చాక అడుగుదామని అనుకుంటూ పేపరు చదవటం మొదలెట్టాడు. ఇంతలో ధడాలున గేటు చప్పుడైంది. సినిమాలో విలన్ ఇంటి గేటు తోసుకుని హీరో వచ్చినట్టు చంటిగాడు వచ్చాడు.

చంటిగాడిని చూడగానే పుష్పకుమార్ ఛాతి 55 ఇంచుల వరకు పెరిగి ఆగిపోయింది! గర్వంగా చంటిగాడిని ఎత్తుకోబోయాడు. కాని చంటిగాడు తండ్రిని దులిపేశాడు.

"నీవు వెళ్లిన పని ఏమైంది చంటి!" అన్నాడు పుష్పకుమార్.

"నేను మూడు ఆఫీసులకి వెళ్లాను! అందరూ వెక్కిరించారు! ఇంత చిన్న వయసులో ఇదేం బుద్ధి అంటున్నారు! అంతా నీవల్లే!" గుర్రుమన్నాడు చంటిగాడు.

"ఆఫీసులకి ఎందుకెళ్లావు! ఎందుకు వెక్కిరించారు! నేనేం చేశాను!"అన్నాడు పుష్పకుమార్ ఆయోమయంగా.

"ఎంతమంది ఎక్కువ పిల్లల్నికంటే దేశానికి అంత మంచిదని పెద్దాయన చెప్పాడని, దాన్ని మనమంతా అమలు చేయాలని, నీవు తప్పక అమలు చేయాలని, రాత్రి నాకు చెప్పావు కదా! అపుడే మర్చిపోయావా?" చిరాగ్గా అన్నాడు చంటిగాడు.

"అవును చెప్పాను! పెద్దాయన మాటలు తప్పక అమలుచేయాల్సిందే! అయితే ఏమయ్యింది.?" అన్నాడు పుష్పకుమార్.

"పెద్దాయన మాటలు అమలు చేయాలంటే నాకు పెండ్లికావాలి కదా! అందుకే పొద్దున్నే లేచి మాట్రిమోనీ ఆఫీసులకు వెళ్లి నాకు సంబంధాలు చూడమంటే, అక్కడ వాళ్లు నన్ను వెక్కిరిస్తున్నారు. నేను పెద్దాయన మాటలు అమలు చేయాలని ప్రయత్నించడం తప్పా" అన్నాడు చంటిగాడు.

పుష్పకుమార్‌కి ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థంకాలేదు.

"నీకింకా పెండ్లి వయసు రాలేదురా!" అన్నాడు ఎలాగోలా.

"మరి నీకు పెండ్లి అయ్యిందిగా నన్ను ఒక్కడ్ని ఎందుకు కన్నారు?" ప్రశ్నించాడు చంటిగాడు.

"అపుడు పెద్దాయన ఈ మాట చెప్పలేదు! అందుకే నిన్ను ఒక్కడ్నే కన్నాము!" అన్నాడు పుష్పకుమార్.

"ఇపుడు చెప్పాడు కదా! ఇంకో ముగ్గుర్ని కనండి!" అన్నాడు చంటి.

'ఇపుడు మీ అమ్మకి పిల్లలు పుట్టరుగా!' అన్నాడు పుష్పకుమార్.

"అయితే నీవు ఇంకో పెండ్లి చేసుకుని ముగ్గురిని కని, పెద్దాయన మాటలు అమలు చేయాల్సిందే!" పంతంగా అన్నాడు చంటిగాడు.

చంటిగాడి మాటలకు ఆలోచనలో పడ్డాడు పుష్పకుమార్. తాను క్రమశిక్షణ గలవాడు. పరివార్ సభలకు, సమావేశాలకు క్రమం తప్పక హాజరై, అక్కడ చెప్పినవన్నీ తూ.చా. తప్పకుండా అమలు చేస్తాడు. ఈ మధ్య వాట్సాప్‌లో వచ్చే సందేశాలు కూడా అమలు చేస్తున్నాడు. విస్తృతంగా ఆ సందేశాలు ఇతర గ్రూపులకు పంపిస్తుంటాడు. తన కొడుకు కూడా తనను మించిన ప్రచారకుడిగా ఎదగాలని పుష్పకుమార్ బలమైన కోరిక.



చూస్తుంటే ఈ కోరిక చాలా తొందరగా తీరినట్లే కన్పిస్తోంది! పుష్పకుమార్ ఈ ఆలోచనల్లో ఉండి, కండ్లముందేమి జరుగుతుందో పరిశీలించలేదు.

చంటిగాడి మాటలకు కోపం వచ్చిన వందన వంటింట్లోంచి దూసుకొచ్చి చంటిగాడి ఎడమచెంప పెళ్లుమని వాయించింది.ఆ శబ్దానికి పుష్పకుమార్ ఈ లోకంలోకి వచ్చాడు. వందన చేయి వంద కిలోమీటర్ల వేగంతో చంటిగాడి కుడి చెంపవైపు దూసుకొస్తోంది. ప్రమాదాన్ని గుర్తించి పుత్రరత్నాన్ని లాక్కుని, వాడిని వాడి చెంపను రక్షించాడు.

"ఎందుకు వాడిని కొడుతున్నావు?" కోపంతో అన్నాడు పుష్పకుమార్.

"వాడేం మాట్లాడుతున్నాడో మీకేమైనా అర్థమైందా?" విసురుగా అన్నది వందన.

"ఆఁ చాలా బాగా అర్థమైంది! నాకు కర్తవ్యబోధ చేశాడు!" అన్నాడు చంటిగాడిని ఆరాధనగా చూస్తూ పుష్పకుమార్.

"మీరేం మాట్లాడుకున్నారో నాకు అర్థం కావటంలేదు!" అన్నది వందన.

"ఇందులో అర్థం కానంత బ్రహ్మవిద్య ఏమీ లేదు! ఎక్కువమంది పిల్లలను కని, జాతిని, మతాన్ని, దేశాన్ని అభివృద్ధి చేయాలని పెద్దాయన చెప్పాడు! అది అమలుచేయటానికి చంటిగాడికి వయసు లేదు! మనకు మరింత మంది పిల్లలు పుట్టడానికి నీకు చేసిన ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ అడ్డంకి! అందుకే రెండోపెండ్లి చేసుకోమని నా కొడుకు నాకు కర్తవ్యబోధ చేస్తున్నాడు. నా సిద్ధాంతాలను నా కొడుకు ఎంతబాగా అర్థం చేసుకున్నాడో చూడు! అర్థం చేసుకోవడమే కాదు! అమలు చేయడానికి ఎంత ప్రాక్టికల్‌గా ఆలోచిస్తున్నాడో చూడు!" అన్నాడు పుష్పకుమార్ మురిపెంగా.

"అయితే ఏమిటి?" అన్నది వందన

"ఇంకేముంది! రెండోపెండ్లి చేసుకోవటమే! ఇంతకు ముందు నా కొడుకు వెళ్లివచ్చిన మాట్రిమోనీ ఆఫీసులకు ఇప్పుడు నేను వెళ్లి, నా ఫొటో, డీటేయిల్స్ ఇచ్చి వస్తాను!" అన్నాడు పుష్పకుమార్ హుషారుగా.

"మరి నా సంగతీ!' అడిగింది వందన.

"ఎంచక్కా నాకు, నా కొత్త భార్యకు ముగ్గురు పిల్లలు పుట్టేంతవరకు, మాకు వండిపెట్టి, నా కొడుకును స్కూలుకు పంపుతూ, కృష్ణా!రామా! అనుకుంటూ వంటిల్లు జాగ్రత్తగా చూసుకో!" అన్నాడు మరింత హుషారుగా.

"కృష్ణ, రామా! అనుకునేంత వయస్సు నాకేమీ రాలేదుగానీ, మీఆలోచన ఏమీ మారదా?" అన్నది వందన.

"మారదు! మారబోదు! పెద్దాయన మాటే శిలాశాసనం! మేమంతా పాటించి తీరుతాం! అందుకు తిరుగులేదు!" అన్నాడు పుష్పకుమార్! దృఢమైన పట్టుదలతో పిడికిలి బిగించి.

"అయితే నా మాట వినండి! తర్వాత మీ పెద్దాయన శాసనాలు అమలు చేద్దురు గానీ!" అంటూ ఫోన్ తీసింది వందన.

"ఏంటీ ఫోను చేస్తున్నావు! పోలీసులకు ఫోను చేస్తావా? లేక లాయరుకు ఫోను చేస్తావా?" అంటూ పుష్పకుమార్ పగలబడి నవ్వాడు.

"చట్టం, న్యాయాలను మీరు జేబులో పెట్టుకున్నారని నాకుతెలుసు, అందుకే డాక్టర్‌కి ఫోను చేస్తున్నాను"అన్నది వందన.

"డాక్టర్‌కి ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు పుష్పకుమార్.

"నాడు మీరు చేయించిన ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌ను డాక్టర్‌తో రివర్స్ చేయించుకుంటాను. కాలేజీలో నన్ను ప్రేమించి, నేను కాదన్నందుకు ఇంకా బ్రహ్మచారిగా మిగిలిపోయి, ఆసుపత్రి పెట్టి, పేదలకు ఉచిత వైద్యం చేస్తున్న ఆదర్శమూర్తి ఆ డాక్టర్. మీరు బుద్ధిమంతుడని చెబితే నమ్మి మిమ్మల్ని పెండ్లి చేసుకున్న అప్పుడు. ఆ ఆదర్శమూర్తిని పెండ్లి చేసుకుని సరిదిద్దుకుంటాను. అన్నట్లు మేము ఇక పిల్లలను కనం. ఈ చంటి వెధవకి ఇంకనైనా బుద్ధివస్తే, వీడిని తన కొడుకుగా చూసుకోగల సంస్కారం ఆయనకు ఉంది!" అంటూ వందన ముందుకు కదిలింది! చంటిగాడు ఏడుస్తూ, తండ్రి చేయి విదిలించుకుని తల్లిచేయి అందుకుని నడిచాడు.

పుష్పకుమార్ బుర్ర గిర్రున తిరిగి ఎప్పుడో కిందపడిపోయాడు.

- ఉషాకిరణ్

"నాడు మీరు చేయించిన ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌ను డాక్టర్‌తో రివర్స్ చేయించుకుంటాను. కాలేజీలో నన్ను ప్రేమించి, నేను కాదన్నందుకు ఇంకా బ్రహ్మచారిగా మిగిలిపోయి, ఆసుపత్రి పెట్టి, పేదలకు ఉచిత వైద్యం చేస్తున్న ఆదర్శమూర్తి ఆ డాక్టర్. మీరు బుద్ధిమంతుడని చెబితే నమ్మి మిమ్మల్ని పెండ్లి చేసుకున్న అప్పుడు. ఆ ఆదర్శమూర్తిని పెండ్లి చేసుకుని సరిదిద్దుకుంటాను. అన్నట్లు మేము ఇక పిల్లలను కనం. ఈ చంటి వెధవకి ఇంకనైనా బుద్ధివస్తే, వీడిని తన కొడుకుగా చూసుకోగల సంస్కారం ఆయనకు ఉంది!"

మహిళా సాధికారతకు తోడ్పాటునందిస్తాం : మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళా సాధికారతకు తోడ్పాటునందిస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో హరిత ప్లాజాలో మహిళా యువ వ్యాపారవేత్తల ప్రోత్సాహక ప్రదర్శనలో ఆమె మాట్లాడారు. ప్రతి యేడు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో స్టార్ట్ అప్ కంపెనీల సేల్స్‌కు అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. ప్రతి జిల్లాలో మహిళా వ్యాపారవేత్తల ఉత్పత్తులు విక్రయించేలా అవకాశమిస్తామన్నారు. వేయి మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి, 150 బస్సులు కేటాయించినట్టు చెప్పారు. మహిళా సంఘాలు తయారు చేస్తున్న సాంప్రదాయ ఉత్పత్తులను అంతా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కొనుగోలు దారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తులు తయారు చేయాలన్నారు. కుట్లు అల్లికలకే పరిమితం కాకుండా మహిళలు మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళల ఎదుగుదలకు పురుషులు తోడ్పాటునందించాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసేందుకు సీఎం పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళా సంఘాలు తీసుకునే బ్యాంకు రుణాలకు ప్రభుత్వమే వడ్డీలు చెల్లిస్తున్నదని తెలిపారు.

అమెజాన్ పే గిఫ్ట్ కార్డు జారీలో 40 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : గతేడాదితో పోల్చితే 2024లో అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయంలో అమేజాన్ పే గిఫ్ట్ కార్డ్ కొనుగోళ్లలో 40 శాతం వృద్ధి చోటు చేసుకుందని ఆ సంస్థ తెలిపింది. అమేజాన్ పే గిఫ్ట్ కార్డ్స్ అందించే విలువ, సౌలభ్యంకోసం పెరుగుతున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనమని అమెజాన్ పే ప్రతినిధి నేహా గుప్తా పేర్కొన్నారు. వంద కోట్లపైగా గిఫ్ట్‌కార్డులను జారీ చేశామన్నారు.

బిజినెస్

వొడాఫోన్ ఐడియా అన్‌లిమిటెడ్ డేటా

- రూ.365 పైబడిన రీచార్జీతో ఉచితం


న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కో వొడాఫోన్ ఐడియా (విఐ) సరికొత్త ఆఫర్ 'సూపర్ హీరో ప్రీపెయిడ్'ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ ప్లాన్‌తో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత అపరిమిత డేటా పొందవచ్చని వెల్లడించింది. ప్రస్తుతం రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఉచిత డేటా ఇస్తోంది. ఎంపిక చేసిన సర్కిళ్లలో ఇకపై మరో ఆరు గంటల పాటు అదనంగా ఈ ప్లాన్ అందుబాటులోకి తెస్తోన్నట్లు వెల్లడించింది. రోజువారీ 2జిబి లేదా అంతకంటే ఎక్కువ మొత్తం డేటా కలిగిన ప్లాన్‌తో రీఛార్జి చేసుకున్న వారికి సూపర్ హీరో ప్రీపెయిడ్ ప్లాన్ ప్రయోజనాలను అందిస్తోన్నట్లు పేర్కొంది. అదే విధంగా రూ.365పైబడి రీఛార్జి చేసుకున్న వారికి ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో 'అమితాబ్ ఎఐ' సేవలు



హైదరాబాద్ : కృత్రిమ మేధా (ఎఐ) సాయంతో తమ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలను అందించాలని నిర్ణయించామని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది. తమ బ్యాంక్ శాఖల్లో ఎఐ పవర్డ్ హోలో గ్రాఫిక్ డిజిటల్ అవతార్‌ను ప్రవేశ పెట్టినట్లు తెలిపింది. తొలుత ముంబయిలోని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ జుహు శాఖలో ఈ సేవలను ప్రారంభించినట్లు వెల్లడించింది. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ రూపంతో ఇది హోలోగ్రామ్ లాగా కనిపించి వినియోగదారులకు సాయం అందించనుందని పేర్కొంది. బ్యాంకులో ఉండే హోలోగ్రాఫిక్ ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (హెచ్‌ఎక్స్‌ఆర్) పరికరం సాయంతో డిజిటల్ అవతార్‌తో నేరుగా సంభాషించొచ్చని పేర్కొంది. దీని ద్వారా బ్యాంక్ సేవలు, ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం పొందవచ్చని.. త్వరలోనే మరిన్ని శాఖల్లో ఈ ఎఐ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బిజినెస్ ఎక్స్‌లెన్స్ అండ్ కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్ శ్రీపాద్ షెండే తెలిపారు.

రేపు ఎల్ఐసీ బీమా సఖి యోజన ప్రారంభం



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) కొత్తగా అందుబాటులోకి తెస్తోన్న బీమా సఖి యోజనను ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. దీన్ని డిసెంబర్9న హర్యానాలోని పానిపట్‌లో ప్రధాని ఆవిష్కరించనున్నారని ఎల్ఐసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, హర్యానా సీఎం సహా కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారని వెల్లడించింది. బీమా రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేసింది. ఈ పథకం కింద మహిళలు ఎల్ఐసీ ఏజెంట్లుగా మారొచ్చు. తద్వారా వారు బీమాను విక్రయించి ఆదాయాన్ని పొందగలుగుతారు. మహిళా సాధికారత , ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించే విస్తృత ప్రయత్నాలలో ఈ చొరవ తీసుకున్నట్లు ఎల్ఐసీ వర్గాల సమాచారం.

మారుతి సుజుకి జిమ్నీ కార్లు రీకాల్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి ఎంతో మహీంద్రా థార్‌కు పోటీగా తయారు చేసిన జిమ్నీ కార్లను రీకాల్ చేయనుంది. ఇప్పటి వరకు మార్కెట్లో విక్రయించిన అన్ని జిమ్నీ వేరియంట్లను రీకాల్ చేసి ఉచితంగా సర్వీసు చేసి ఇవ్వనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. మారుతి సుజుకి జిమ్నీ కారు 80 కిలోమీటర్ల వేగంతో వెళు న్న సమయంలో బ్రేక్ వేస్తే వైబ్రేషన్స్ వస్తున్నట్లు వినియోగదారులు పిర్యాదు చేశారు. అదే వేగం 60 కిలోమీటర్లకు తగ్గితే వైబ్రేషన్ పోతుందని గుర్తించారు. దీంతో కంపెనీ ఈ సమస్యను పరిష్కరించడానికి రీకాల్ చేస్తోన్నట్లు తెలిపింది. ఈ సమస్యను ఉచితంగానే పరిష్కరించనున్నట్లు వెల్లడించింది. జిమ్నీ ఎక్స్‌షోరూం ధరల శ్రేణీ రూ.12.74 లక్షల నుంచి రూ.15.05 లక్షలుగా ఉంది.

పట్నం నరేందర్‌రెడ్డిని విచారించిన పోలీసులు




నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

లగచర్ల దాడి కేసులో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని వికారాబాద్ డీటీసీ సెంటర్‌లో డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శనివారం విచారించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తోపాటు ఇతర అధికారులపై దాడి ఘటనలో పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు అయి చర్లపల్లి జైల్లో ఉన్నారు. అతన్ని కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా.. కొడంగల్ కోర్టు రెండ్రోజుల కస్టడీకి అనుమతిచ్చింది. శనివారం పోలీసులు నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్ జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రానికి తరలించారు. ఉదయం ప్రారంభమైన విచారణ రాత్రి 9గంటల వరకు కొనసాగింది. సుదీర్ఘంగా సాగిన విచారణలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి పాత్ర, దాడిలో పాల్గొన్న వారికి నరేందర్‌రెడ్డికి మధ్య ఉన్న సంబంధం తదితర అంశాలపై ఆయనను విచారించినట్టు తెలుస్తోంది. అయితే, విచారణపై వివరాలు వెల్లడించేందుకు పోలీసులు నిరాకరిం చారు. ఆదివారం కూడా విచారణ కొనసాగుతుందని డీఎస్పీ తెలిపారు. సోమవారం ఉదయం 10:30 వరకు నరేందర్‌రెడ్డిని పోలీసులు విచారించ నున్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేపట్టారు.నరేందర్‌రెడ్డి తరఫున న్యాయవాది డి.లక్ష్మణ్ మాట్లాడుతూ.. న్యాయవాది సమక్షంలోనే విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించినట్టు తెలిపారు. ఒత్తిడి చేయకుండా, మానవ హక్కులకు భంగం కలగకుండా విచారించాలని కోర్టు సూచించినట్టు తెలిపారు. విచారణకు నరేందర్‌రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని చెప్పారు.

బంగాళాఖాతం దిశగా అల్పపీడనం

- ఆందోళనలో ఏపీ రైతులు



అమరావతి : హిందు మహాసముద్రంలో ఏర్పడిన తాజా అల్పపీడనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ అల్ప పీడనం డిసెంబరు 11 నాటికి నైరుతి బంగాళాఖా తానికి చేరుతుందని, దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండగా, రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగుతుండటమే దీనికి కారణం. ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో దానికి భిన్నంగా సాగుతోంది. దీంతో పలు ప్రాంతాల్లో రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. కృష్ణ జిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం, రొయ్యూరు, బొడ్డపాడు, చినపులిపాక గ్రామాలు రైతులు చేసిన ఆందోళన తాజా ఉదాహరణ. మరోవైపు బహిరంగ మార్కెట్‌లోనూ ధాన్యంకొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగడం లేదు. మిల్లర్ల వద్ద తేమ శాతం రైతు సేవాకేంద్రాల కన్నా 6, 7 శాతం అధికంగా వస్తోందన్నారు. దీంతో మిల్లర్లు ధరను తగ్గిస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకుని రంగంలోకి దిగిన దళారులు ఎక్కడికక్కడ కొనుగోళ్లలో చక్రం తిప్పుతున్నారు. మిల్లర్లు, దళారుల నుండి వస్తున్న ఒత్తిడికి తోడు, మళ్లీ అల్పపీడన హెచ్చరిక రావడం రైతుల పరిస్థితి అయోమయంగా మారింది. అల్పపీడనం ప్రభావంతో ఆదివారం (8వ తేది) నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది.

కార్పొరేట్, హిందుత్వ విధానాలపై ఐక్య పోరాటం

ఎఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కార్పొరేట్, హిందుత్వ విధానాలపై ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని ఎఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. అగర్తలలో జరిగిన త్రిపుర రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిలో 97 రోజులతో మొదటి స్థానంలో ఉన్న దేశం, ప్రస్తుతం 31 రోజులతో చివరి స్థానంలో ఉందన్నారు. ఆదివాసులు, దళితులకు, మహిళలకు రక్షణ ఉండేదని, ఇప్పుడు రక్షణ కరువైందని పేర్కొన్నారు. భూములపై పేదలకు హక్కులుంటే, వాటిని లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని విమర్శిం చారు. మతసారస్యం పోయి, మతోన్మాదం పెరిగిం దని తెలిపారు. ప్రజా పోరాటాలు, ప్రజలతో మమేక మై పోరాడితేనే ప్రజలకు రక్షణ ఉంటుందని, త్రిపుర లో నెల రోజులపాటు లక్ష కుటుంబాలను ఇంటింటికి వెళ్లి కలవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మేలో కేరళలో మహిళా వ్యవసాయ కార్మికుల సదస్సు లక్ష మందితో ఉంటుందన్నారు. భూ పంపిణీపై దేశ వ్యాప్తంగా ఉద్యమం నడపాలని సూచించారు. సీఐటీయూ, రైతు సంఘాలతో కలిసి ఐక్య పోరాటాల కు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం రెండు కోట్ల రేషన్ కార్డులను రద్దు చేసిందని, ఆరు కోట్ల లబ్ధిదారులను రద్దు చేసిందని విమర్శించారు. ఈ చర్య ఆకలి చావులను మరింత పెంచుతుందని పేర్కొన్నారు. పని, ఉపాధి, భూమి వంటి మౌలిక సదుపాయాలు లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవు తుందని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులతో పాటు రూరల్ వర్కర్స్‌ను సంఘం ఆర్గనైజ్ చేయాలని, గ్రామీణ పేదలందరికీ సంఘం సమీకరించాలని సూచించారు. 75 ఏండ్ల రాజ్యాంగ అమలు పార్ల మెంట్ చర్చలో సామాజిక న్యాయం, సమానత్వం వంటి వాటిపై కూడా చర్చ జరగాలని కోరారు.

పీఎం కిసాన్ నిధిని రూ. 12 వేలకు పెంచండి

ప్రీ బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రికి రైతుల వినతి

న్యూఢిల్లీ : తమ ఆదాయానికి మద్దతుగా పీఎం కిసాన్ సమ్మన్ నిధిని రూ. 12 వేలకు పెంచాలని, వ్యవసాయ వ్యయం తగ్గించడంలో భాగంగా ఇన్‌పుట్ మెటీరియల్ వస్తువుల ధరలు తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను రైతులు కోరారు. శనివారం రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ ఆధారిత పారిశ్రామికవేత్తలు, వ్యవసాయ ఆర్థికవేత్తలతో ప్రీ బడ్జెట్ సమావేశాలను ఆర్థిక మంత్రి నిర్వహించారు. తమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి పన్నులు తగ్గించాలని, రాయితీలు ఇవ్వాలని పరిశ్రమల ప్రతినిధులు సమావేశంలో మంత్రిని కోరారు. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ధర్మేంద్ర మాలిక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కేంద్రం అనేక ఏండ్లుగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, విద్యుత్ సకాలంలో అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కనీస మద్దతు ధరను లెక్కించేందుకు ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ నివేదికలో ఇచ్చిన ఫార్ములాను అమలు చేయాలని కోరారు.

సంఘ్ పరివార్ మద్దతుగల భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు నారాయణ్ చౌదరి కూడా మాట్లాడుతూ గత ఆరేండ్ల నుంచి కిసాన్ నిధి మొత్తాన్ని పెంచలేదని విమర్శించారు. జీఎస్టీలో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను రైతులకు కూడా కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎరువుల సబ్సిడీని ఎరువుల కంపెనీలకు అందించకుండా నేరుగా రైతులకు బదలాయించాలని కోరారు. అలాగే, వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, విత్తనాలు, మందులపై జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలని సంబంధిత పరిశ్రమలు మంత్రిని డిమాండ్ చేశాయి. పురుగుమందులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కేంద్రాన్ని కోరింది. సంస్థ చైర్మెన్ (వ్యవసాయ వ్యాపార కమిటీ) ఆర్‌జి అగర్వాల్ మాట్లాడుతూ స్మగ్లింగ్‌ను, నకిలీ పురుగుమందుల అమ్మకాలను కేంద్రం అరికట్టాలని డిమాండ్ చేశారు.

12 నుంచి 'ప్రార్థనా స్థలాల చట్టం'పై విచారణ



న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం 1991 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా శనివారం ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ 12 మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ బెంచ్ తొలి విచారణను ప్రారంభించ నుంది. సీజేఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ఈ ప్రత్యేక బెంచ్‌లో జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్ కూడా ఉన్నారు. శనివారం సుప్రీంకోర్టు ప్రచురించిన కాజ్‌లిస్టులో ఈ వివరాలు ఉన్నాయి. ఈ చట్టం ఉనికిలో ఉన్నా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో స్థానిక కోర్టులు ప్రార్థనాస్థలాల్లో జోక్యానికి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ విచారణను ప్రారంభించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రార్థనా స్థలాల చట్టానికి వ్యతిరేకంగా న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్‌తో సహా మరికొంత మంది పిటిషన్లు దాఖలు చేశారు. హిందువులతో పాటు జైనులు, బౌద్ధు లు, సిక్కులు అనాగరిక ఆక్రమణదారులు ఆక్రమిం చిన తమ ప్రార్థనా స్థలాలను 'మళ్లీ దక్కించుకోవడం' కోసం న్యాయస్థానాలను ఆశ్రయించకుండా ఈ చట్టంతో నిషేధించారని పిటిషన్లలో ఆరోపించారు. అయితే మరోవైపు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ), జమియత్ ఉలామా-ఇ- హింద్ వంటి ముస్లిం సంస్థలు ఈ పిటీషన్లను వ్యతిరేకిస్తు న్నాయి. ప్రజా ప్రయోజన వాజ్యం (పిల్) పేరుతో వేసిన ఈ పిటీషన్ల ముసుగులో రాజ్యాంగం బోధించిన సౌభ్రాతృత్వం, లౌకికవాద స్ఫూర్తిని, రాజ్యాంగ పీఠికలోని ధర్మాలను, అదేవిధంగా రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణాన్ని సవాల్ చేస్తున్నారని పేర్కొన్నాయి.

మౌనంగా ఉన్న కేంద్రం

ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టంను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం, ఇప్పటి వరకూ ఎలాంటి అఫిడవిట్‌ను దాఖలు చేయలేదు. సుప్రీంకోర్టు విచారణ తేదీని ప్రకటించిన సందర్భంగా నైనా కేంద్రం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని న్యాయరంగ నిపుణులు విజ్ఞప్తి చేస్తున్నారు.

టెక్స్‌టైల్ పార్కు భూ నిర్వాసితులకు ప్లాట్లు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటులో భూములు కోల్పోయిన 863 మంది నిర్వాసితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్లు ఇవ్వడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేటలో శనివారం కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పైలాన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, 863 ఆర్ఎస్ఆర్ ప్లాట్లు కలిగిన లేఅవుట్‌ను, వెటర్నరీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులకు, ఎమ్మెస్మీ పార్క్ (మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్)లో రోడ్లు, డ్రయినేజీ, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో సంగెం మండలం లోహిత నుంచి గోపనపల్లి గ్రామం వరకు రూ.4 కోట్ల 80 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ భూనిర్వాసిత లబ్దిదారులకు పట్టాలు అందించారు. డ్రా పద్ధతిలో లే అవుట్ ప్లాట్ల కేటాయింపు నిర్వహణను ప్రారంభించారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. టెక్స్‌టైల్ పార్క్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కనీసం 74 చదరపు గజాలు లేదా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో వరద వల్ల ముంపునకు గురికాకుండా డ్రైన్లు, రిటైనింగ్ వాల్స్ నిర్మించేందుకు సీఎం ఇటీవల నిధులు మంజూరు చేశారని తెలిపారు. టెక్స్‌టైల్ పార్కులో పూర్తిస్థాయిలో ప్రకృతి పరంగా అహ్లాదకరంగా ఉండేలా పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. పార్క్‌లో స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రాధాన్యత ఇస్తామని, స్కిల్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ ఇప్పించి టెక్స్‌టైల్ పార్క్‌లో ఉపాధి కల్పిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు పరిశ్రమల్లో ఉపాధి కల్పిస్తామన్నారు. డ్రా పద్ధతిలో కేటాయించిన లేఔట్ ప్లాట్లలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తాం.. వెనుకాడబోమని చెప్పారు. విద్య, వైద్యం, నీడ అందించాలన్నదే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పరకాల అసెంబ్లీ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు కెఆర్.నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మెన్ రావుల రాజేశ్వరరావు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కుడా చైర్మెన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను పర్యవేక్షించిన సీఎస్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పర్యవేక్షించారు. ఈనెల 9వ తేదీ సాయంత్రం ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది హాజరవుతారని అంచనా. దీనికి తగినట్టు ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. మీడియా గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక ఏర్పాట్లను కూడా పర్యవేక్షించారు. అలాగే 8వ తేదీ జరిగే ఎయిర్ షో ఏర్పాట్లనూ సమీక్షించారు. జీఏడీ కార్యదర్శి రఘునందన్‌రావు, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీశ్, అడిషనల్ సీపీ విక్రంజీత్‌మాన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, విద్యాశాఖ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ వైమానిక దళం ఏర్పాటు చేస్తున్న ఎయిర్ షోలో తొమ్మిది సూర్యకిరణ్ విమానాలు పాల్గొంటాయని తెలిపారు. ఈ తరహా విన్యాసాలు చేయగల సత్తా ప్రపంచంలో కేవలం 5 టీమ్‌లకు మాత్రమే ఉందనీ, అందులో ఒక టీమ్ హైదరాబాద్‌లో ఈ విన్యాసాలు చేస్తుందని వివరించారు.

నెక్లెస్ రోడ్‌లో ఫుడ్‌స్టాళ్లను ప్రారంభించిన స్పీకర్

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నెక్లెస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన ఫుడ్‌స్టాళ్లను రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శనివారం ప్రారంభించారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మున్సిపల్ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్, జీఏడీ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వాయనాడ్ బాధితులకు ఏచూరి భార్య సీమా చిస్తి విరాళం

న్యూఢిల్లీ : కేరళలోని వాయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో బాధితుల పునరావాసానికి లక్ష రూపాయల విరాళాన్ని సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం చూరి భార్య సీమా చిస్తి అందజేశారు. కొండచరియలు విరిగిపడటంతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ఏచూరి కోరారని సీమా చిస్తి తెలిపారు. ఆయన కోరిక మేరకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఇక్కడి కేరళ హౌస్‌లో కలిసి లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

13న జాతీయ ప్రయివేటీకరణ వ్యతిరేక దినం

- విద్యుత్ ఉద్యోగుల ఆందోళన
- ఈ పోరాటంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలి : కార్మిక, రైతు సంఘాలు, ప్రజలకు ఈఈఎఫ్ఐ పిలుపు



న్యూఢిల్లీ : ఈనెల 13న జాతీయ ప్రయివేటీకరణ వ్యతిరేక దినం పాటిస్తున్నట్లు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఈఈఎఫ్ఐ) ప్రధాన కార్యదర్శి ప్రశాంత ఎస్.చౌదరి తెలిపారు. డిసెంబర్ 25న చండీగఢ్‌లో, డిసెంబర్ 22 లక్నోలో భారీ ప్రదర్శనలు నిర్వహించబోతున్నామని వెల్లడించారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. వివిధ మార్గాలతో ప్రయివేటీకరణను వేగవంతం చేయడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశ విద్యుత్ కార్మికులు పోరాటం చేస్తున్నారని తెలిపారు. రెండు రోజుల పాటు చండీగఢ్ పవర్ వర్కర్స్, యూపీ పవర్ ఎంప్లాయిస్ ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాటాలు చేపట్టారన్నారు. ఈఈఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాడుతున్న ఉద్యోగులకు దేశవ్యాప్తంగా సంఘీభావం లభించిందని చెప్పారు. దేశవ్యాప్తంగా అపూర్వమైన ఐక్యత అందిందని తెలిపారు. డిసెంబర్ 6, 7 తేదీల్లో వేలాది మంది విద్యుత్ ఉద్యోగులు వీధుల్లోకి వచ్చారని తెలిపారు. డిసెంబర్ 6న చండీగఢ్ విద్యుత్ కార్మికులు తమపై విధించిన కఠినమైన ఎస్మాను ధిక్కరించి, విద్యుత్ వినియోగ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించారని చెప్పారు. భారీ లాభాలను ఆర్జిస్తున్న విద్యుత్ శాఖను ప్రయివేటీకరించే ప్రక్రియకు వ్యతిరేకంగా నాలుగేండ్లుగా పోరాట బాటలో ఉన్నారని వివరించారు. ప్రజా విద్యుత్ వ్యవస్థను, విద్యుత్ హక్కును పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటంలో పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని కార్మిక, రైతు సంఘాలు, ప్రజలకు ఈఈఎఫ్ఐ విజ్ఞప్తి చేస్తుందన్నారు.

జేఎన్‌టీయూహెచ్ వీసీగా డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రెక్టర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయ అనుబంధ కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు తమ విభాగాల్లో జరుగుతున్న ప్రస్తుత కార్యక్రమాలు, తదుపరి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై ప్రాథమిక సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని చెప్పారు. అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా కృషి చేస్తామన్నారు. వచ్చే రోజుల్లో అన్ని కార్యక్రమాలనూ సమీక్షించేందుకు తన పూర్తి సహాయాన్ని అందిస్తానన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఏ మార్పు కావాలన్నా, అవసరమైన సహాయం కావాలన్నా అందిస్తానన్నారు. జేఎన్‌టీయూహెచ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అందరం కలిసి కృషి చేయాలన్నారు. డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ వైస్ చాన్సలర్ చొరవను అభినందిస్తూ, విశ్వవిద్యాలయం లక్ష్యాల సాధనకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

మహాయుతి ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం

- బహిష్కరించిన ప్రతిపక్షాలు



ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) ఎమ్మెల్యేలు శనివారం బహిష్కరించారు. సభ నుంచి వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ఇవిఎంల అక్రమాలకు పాల్పడే మహాయుతి కూటమి విజయం సాధించిందని విమర్శిస్తూ ఎమ్మెల్యేలు ఈ నిర్ణయం తీసుకున్నారు. సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేతో పాటు మహయుతి కూటమి ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. వీరితోపాటు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) ఎమ్మెల్యేలు ఇద్దరూ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇది ప్రజాతీర్పు కాదు : ఉద్ధవ్ థాకరే

ఇవిఎంలలో అక్రమాలతో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నందున ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరించామని మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ థాకరే తెలిపారు. అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద మీడియాతో ఎంవిఎ నేతలు మాట్లాడారు. ఇది ప్రజల తీర్పు కాదని, ఇవిఎంల, భారత ఎన్నికల సంఘం తీర్పు అని ఉద్ధవ్ అన్నారు. కాంగ్రెస్ నేత నానా పటోల్, ఎన్‌సిపి (శరద్‌పవార్) ఎమ్మెల్యే జితేంద్ర అవద్, ఇతర ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఇవిఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లు వినియోగించి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 'ఫలితాలపై అనేక అనుమానాలు ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియ మొత్తం కలుషితమైంది.

ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. ఏదో తప్పుగా కనిపిస్తోంది' అని కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ్ వాడెట్టివార్ విమర్శించారు. ఈ నెల 5న నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు బహిష్కరించిన సంగతి తెలిసిందే. నూతనంగా ఎన్నికైన 288 మంది ఎమ్మెల్యేలతో మూడు రోజుల ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. స్పీకర్ ఎన్నిక, కొత్త ప్రభుత్వ బలనిరూపణ, గవర్నర్ ప్రసంగం ఈ సమావేశాల్లోనే నిర్వహించనున్నారు. శుక్రవారమే ప్రోటెం స్పీకర్‌గా కాళిదాస్ కలోంబ్కర్‌ను గవర్నర్ సిపి రాధాకృష్ణ నియమించారు.

సీఎంను కలసిన జక్కిడి



నవతెలంగాణ-హయత్‌నగర్

ఇటీవల యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో గెలిచిన జక్కిడి శివ చరణ్ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి.. నూతన కమిటీని ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. తర్వాత సీఎం జక్కిడి శివ చరణ్ రెడ్డిని అభినందించి శాలువాతో సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా.. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి, ఆరు గ్యారెంటీ హామీల అమలుపై, ప్రచురించిన ప్రజా పాలన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఏసీపీని పరామర్శించిన సీపీ

నవతెలంగాణ-హయత్‌నగర్



గత కొన్ని రోజులుగా ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యను శనివారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్ కూడా ఉన్నారు.

భూనిర్వాసితులకు అండగా ఉంటాం

- అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం పద్ధతి కాదు
- రైతుల కోసం పోరాడుతాం
- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు, 330 ఫీట్ల రోడ్డు కోసం భూములను కోల్పోతున్న రైతులను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్‌లు కలిసి పరామర్శించి.. వారికి మనో ధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా సర్వే నిర్వహించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, వారికి అండగా బీజేపీ ఉంటుందని హామీ ఇచ్చారు. అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే రైతుల పక్షాన పెద్దన ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహిసామని, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకూ రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అనంతరం రైతులందరూ కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, మహే శ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద పాండు జ్యోతి, బీజేపీ సీనియర్ నాయకులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పాండు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రైతు నాయకులు సుధాకర్ రెడ్డి, బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తులం బంగారం ఎక్కడ సీఎం సారూ..?



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.1లక్ష నగదుతో పాటు ఒక తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి...ఇప్పుడు చెక్కులకే పరిమితం అయ్యారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ మండల కార్యాలయంలో తహసీల్దార్ ఇందిరాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 113 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో కలసి శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని.. అందులో భాగంగానే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అని గుర్తుచేశారు. గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారని 1000 కళ్ళతో అందరు ఎదురుచూస్తున్నారని చెప్పారు. చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంవత్సర కాలంగా ఎన్ని చెక్కులు పంపిణీ చేశారో అన్ని కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్జున్, తోట శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ యాతం పవన్ కుమార్, కార్పొరేటర్లు బీమిడి స్వప్న జంగారెడ్డి, లిక్కీ మమత కృష్ణారెడ్డి, పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మీర్‌పేట్

కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు కేవలం చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని, చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, తీగల విక్రమ్ రెడ్డి, తహసీల్దార్ ఇందిరా దేవి, కమిషనర్, ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ రావు

నవతెలంగాణ - హస్తినాపురం

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ సామాజికవర్గంపై చేసిన తీవ్రమైన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని.. భేషరతుగా క్షమాపణ చెప్పాలని వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించి, హస్తినాపురం సెంట్రల్ సిగ్నల్ వద్ద రాస్తారోకో నిర్వహించి..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉడుతాల భాస్కర్ రావు సంఘీభావం తెలియజేసి, మాట్లాడారు. ఎమ్మెల్యే వెలమ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో నేడు చలో షాద్ నగర్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇంటిని ముట్టడించి తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వెలమ సామాజిక ప్రజానీకం పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



సీపీఐ(ఎం) నందనవనం శాఖ కార్యదర్శి మంథని యాదయ్య

నవతెలంగాణ-హస్తినాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నందనవనం శాఖ సీపీఐ(ఎం) కార్యదర్శి మంథని యాదయ్య కోరారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న 6 గ్యారెంటీలను అమలు పరచకుండా, రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల్లో అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తామని చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పటి వరకు రైతు బంధు, ఇతర సంక్షేమ పథకాలను అమలు పరచడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూసీ నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను హైడ్రా పేరిట భయభ్రాంతులకు గురి చేసి పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు చేస్తామని యాదయ్య హెచ్చరించారు.

అర్హులు సీఎంఆర్‌ఎఫ్‌ను వినియోగించుకోవాలి



ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

అర్హులైన పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ నందు నివాసం ఉంటున్న ధనమ్మ వెన్నుముకకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యేను సంప్రదించారు. తర్వాత వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దానికి గాను వారికి రూ. 2లక్షల ఎల్ఓసీ చెక్కు మంజూరైంది. ఈ మేరకు శనివారం ఆ చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన, అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని సుధీర్ రెడ్డి తెలిపారు.

మాతృదేవోభవ అనాథాశ్రమానికి అవార్డు



ఇప్పటికి 182 అవార్డులు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నా : వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

హేవేన్ హెూమ్స్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా హేవేన్ హెూమ్స్ సొసైటీ ఫౌండర్ జి.వరలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న సమాజసేవకులను గుర్తించి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో హైదరాబాద్, రవీంద్రభారతిలో సేవ భారత్ అవార్డ్-2024 అందించారు. ఇందులో భాగంగా మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు, అనాథలకు, తప్పిపోయిన వారిని చేరదీసి, బాగుచేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించి ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ఇందిరా దంపతులకు సిబిఐ మాజీ జెడి వి.వి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సేవ భారత్ అవార్డ్-2024ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లాడుతూ మానవతా హృదయంతో సేవ చేస్తున్న మాతృ దేవోభవ అనాథ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి ఇందిరా దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. చనిపోయిన అనాథశవాలకు సొంతకొడుకుల తలకొరివి పెట్టి, వారికి స్వయంగా అంత్యక్రియలు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. అనంతరం గట్టు గిరి ఇందిరా దంపతులు మాట్లాడుతూ ఇప్పటి వరకు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 182 అవార్డులు అందుకోవడం జరిగిందని, అదేవిధంగా మేము చేస్తున్న సేవలను గుర్తించి సేవ భారత్ అవార్డ్-2024ను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజసేవ పట్ల మరింత బాధ్యతను పెంచిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా సెషన్ జడ్జి నేరెల్ల మాల్యాద్రి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.అనురాధ మేడోజు, కీర్తి లతా గౌడ్, డా.ఎన్.ఎస్ సుధారాణి, సుధాకర్, గండె సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





ఎన్టీఆర్ నగర్‌లో ఆలేటి కిరణ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆంజనేయ స్వామి పూజకు పీసీసీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి, పార్టీ నేతలు గట్ల రవీందర్, ఖిల్లా మైసమ్మ దేవాలయం డైరెక్టర్ శ్రీశైలం, కళ్యాణ్ యాదవ్, సూర్య చంద్ర, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

బీజేపీ గుజరాత్ రాష్ట్ర అధ్యక్షుడిపై ఫిర్యాదు



నవతెలంగాణ-హయత్‌నగర్



బీజేపీ గురజాత్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర కాంత్ రఘు నాథ్ పాటిల్‌పై శనివారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమారెడ్డి, ఇబ్రాహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. బీజేపీ గుజరాత్ @BJP4Gujarat యొక్క X (ట్విట్టర్) ప్లాట్‌ఫారమ్‌లో లిఖాలే ధన్ క కిస్సా హైలి లియహ్ రాహుల్ క హిస్సా హైలి అని వ్రాసి రాహుల్ గాంధీ ఫోటో మార్ఫింగ్ చేసి విస్తృతంగా తప్పుడు ప్రసారం చేశారని చెప్పారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రకటనలు చేసినందుకు గుజరాత్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్ చంద్రకాంత్ పాటిల్ పై హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. వెంటనే కేసు నమోదు చేయించి, తక్షణం బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి నోటీసులు అందేలా చేయాలని ఇన్‌స్పెక్టర్ నాగరాజును కోరారు. ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠకు నష్టం కలిగించే విధంగా, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలక మధుసూదన్ రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీపీ బింగి దేవదాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పు తీసుకున్నారు...అడిగితే హతమార్చారు

నవతెలంగాణ-హయత్‌నగర్

వ్యాపారం కోసం ఓ వ్యక్తి వద్ద 4గురు అప్పు తీసుకున్నారు. అప్పు కట్టాలని అడిగినందుకు ఆ వ్యక్తిని హతమర్చారు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న విషయం విదితమే. ఈ మేరకు శనివారం ఇన్‌స్పెక్టర్ నాగరాజు మీడియాకు వివరాలను వెల్లడించారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీ రోడ్ నెంబర్ 3.ప్లాట్ నెంబర్ 17లో నివాసం ఉంటున్న ఎక్కలి కాశీ రావు(37). ఇతని స్వస్థలం ప్రకాశం జిల్లా. ఇతను పాత కార్లు అమ్మడం, కొనడం లాంటి వ్యాపారం చేస్తుంటాడు. ప్రస్తుతం అతను నివాసం వుండే మొదటి అంతస్తులో బ్యాచ్‌లర్స్ అయిన ఐత రాజు శంకర్, పెద్దగాని శేఖర్, సాయి, భవన సాయి ప్రసన్న కుమార్‌లు అద్దెకు ఉంటున్నారు. వీరి స్వస్థలం గట్టుప్పల్ మండలం, నల్గొండ జిల్లా. హయత్ నగర్‌లోని బొమ్మల గుడి వద్ద సాయి, శంకర్‌లు ఫాస్ట్ ఫుడ్ వ్యాపారం చేస్తున్నారు. 2023మే నెలలో 1,50,000 రూపాయలను కాశీరావు వద్ద తీసుకున్నాడు. ఈ ఏడాది జూన్ ప్రసన్న కుమార్ తన షెటర్ పత్రాలను తాకట్టు పెట్టి నెలలో మిగతా ముగ్గురు కలిసి 15లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. అట్టి నగదును గాను సెప్టెంబర్ నెల వరకు నూటికి 30రూపాయల చొప్పున వడ్డీ చెల్లించారు. ఇక మరుసటి నెల నుండి వడ్డీ కట్టక పోవడంతో తరచు కాశీరావు వారిని ఇబ్బందులు పెట్టేవాడు. పలు మార్లు కాశీరావు వెంట డబ్బులు వసూళ్లకు కూడా వెళ్లేవారు. మనం అంత డబ్బులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నాం కాబట్టి అతన్ని ఎలాగైనా హతమార్చి పోలీసులకు ఎవరు దొరికిన కూడా అట్టి నేరాన్ని ఒక్కడే ఒప్పుకునేటట్లు ఖరారు చేసుకున్నారు. ఈ నెల3న కాశీరావు బ్యాచ్‌లర్స్ ఉన్న గదికి వెళ్లగా ఉదయం9 గంటల ప్రాంతంలో నిందితులు తెచ్చిపెట్టుకున్న పెప్పర్ స్ప్రే ను కళ్ళల్లో కొట్టి సర్జికల్ బ్లేడ్‌తో గొంతు కోసి అక్కడి నుంచి మిగతా ముగ్గురు పరారయ్యారు. ఒకడు స్టేషన్‌లో లొంగిపోయాడు. చనిపోయిన కాశీరావు భార్య సుమలత నుండి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు 4గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ శనివారం రెహ్మత్ నగర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ చౌరస్తాలో పదిమందికి మూడు లక్షల 18 వేల 500 వందల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, బషీర్, ఇలియకత్, చోటు, అరుణ్, రాకేష్, సమద్, అహ్మద్, సురేందర్, వాజీద్, అర్షద్, కె. ఎస్. రెడ్డి, దనూజ, స్రవంతి, బేగం, యాదమ్మ గని, తరుణ్ మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖద్వారం కూలి.. కూలీలకు గాయాలు

నవతెలంగాణ-ఉప్పల్



రామంతపూర్ ప్రధాన రహదారి డీమార్ట్ పక్కన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మార్కండేయ స్వామి ముఖద్వారం ప్రమాదవశాత్తు కూలిపోవడంతో అక్కడ పనిచేస్తున్న కూలీలకు స్వల్ప గాయాలైనట్టు స్థానికులు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడమే ప్రమాదానికి కారణమని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పనుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు.

వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-కాప్రా



కాప్రా సర్కిల్ లయన్ పీడీజీ ఎస్.మనోహరరాజు పుట్టినరోజు సందర్భంగా కాప్రా సర్కిల్‌లో వికలాంగులకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో 320 హెచ్. డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆవుల గోపాల రావు, మనోహర్ రెడ్డి, విశ్వేశ్వర రావు, కోఆర్డినేటర్ అశోక్ కుమార్, ప్రెసిడెంట్. మల్లేష్, రజనీకాంత్, రవీంద్ర, స్వరాజ్ బాబు, లక్ష్మయ్య ప్రోగ్రాం చైర్‌పర్సన్, కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ఎన్‌వీ స్వామీనాయుడు పాల్గొన్నారు.



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పల్లె ప్యారడైజ్‌లో చైనింగ్ ఫెన్సింగ్‌కి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. భవాని నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, పల్లె ప్యారడైజ్ అధ్యక్షుడు ఏనుగు రాజీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, శ్రీకాంత్ గుప్త, దన సాగర్ రెడ్డి కాలనీ వాసులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులు పీపీ కిట్స్‌ను సద్వినియోగించుకోవాలి

- దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కీసర

మున్సిపల్ కార్మికులు పీపీ కిట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య సిబ్బందికి పీపీ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి, మున్సిపల్ మేనజర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



నూతన యూత్ కాంగ్రెస్ నాయకులకు సన్మానం

నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఎన్నికల్లో నాగారం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నల్లరాల అఖిలేష్ రెడ్డి, కీసర మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి అకిలాష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్లపటి అరవింద్ గెలుపొందారు. వీరిని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాడీ శివరాం రెడ్డి, కొత్త శుశాంత్ గౌడ్ బద్దం రుక్వర్ధన్ రెడ్డి, రాహుల్ యాదవ్ కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో సన్ సీడ్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఆరోగ్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్ష, థైరాయిడ్, డెంటల్ చెకప్, ఈసీజీ తదితర పరీక్షలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద ప్రజల కు ఎంతో ఉపయోగపడే విధంగా వైద్య శిబిరం నిర్వహించడం చాలా అభినం దనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ డాక్టర్ అన్వేష్, చైర్మెన్ డాక్టర్ సుజ్యోతి, డాక్టర్ వంశీ జనరల్ మెడిసిన్, డాక్టర్ శశికళ గైనకాల జిస్ట్, సిబ్బంది, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ -ఓల్డ్ అల్వాల్

సెయింట్ మైఖేల్ స్కూల్ సమీపంలోని శివ సాయి కాలనీలో రోడ్డు పనుల పరిశీలన నిర్వహించిన కార్పొరేటర్ రాజేంద్రనాథ్. కాలనీలోని రోడ్డు పనుల కోసం రూ.30 లక్షలు మంజూరు అయ్యాయి. మొత్తం 260 మీటర్ల రోడ్డు నిర్మించబడుతుందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకటేష్, నవీన్, రాజేందర్, దేవేందర్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగన్, మయూర్, శ్రీనివాస్, కృష్ణ కాంత్, నాగరాజ్, మోహిత్, శివ శంకర్ రెడ్డి తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగుండాలి

- నేరేడ్‌మెట్ సీఐ సందీప్ కుమార్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి సైబర్ పోర్టల్‌కి కాని, 1930 నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదును నమోదు చేయాలని నేరేడ్ మెట్ సీఐ సందీప్ కుమార్ అన్నారు. నేరేడ్ మెట్ పరిధిలోని సైబర్ మోసాలకు గురైన 47 మంది బాధితులకు సంబంధించి, సుమారు మూడు లక్షల అరవై వేల రూపాయలను (3,60,000) శనివారం నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ..సైబర్ మోసానికి గురైన బాధితులకు అతి తక్కువ కాలంలో సైబర్ పోర్టల్‌లో నమోదు చేయడం వలన, మేము వెంటనే లీగల్ ప్రాసెస్ ద్వారా పట్టి, సొమ్మును గుర్తించి, కోర్టు ద్వారా వారికి తిరిగి అకౌంటుకు రిఫండ్ అయ్యేవిధంగా ప్రాసెస్ చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన ఆర్డర్ కాపీలను బాధితులకు అందజేశామని, సైబర్ మోసాలకు గురైన రికవరీ అయినటువంటి బాధితులు ఎంతో సంతోష పడ్డారని తెలిపారు. మనీ రికవరీ కావడానికి పనిచేసిన నేరేడ్‌మెట్ సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య, నాగ లత, కోర్టు కానిస్టేబుల్ గౌతమ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రమేష్, సైదులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.





ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి అసోసియేషన్స్ ప్రతినిధులు వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్, దయానందనగర్, మల్లికార్జున నగర్, సాయి నగర్, భవాని నగర్, వాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ప్రతినిధులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ నగర్ గేటు వద్ద నిత్యం గేటు పడడంతో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దశాబ్ద కాలంగా గేటు పడడంతో అత్యవసరమైన 108, ఫైర్ వాహనాలు రావడానికి ఆలస్యం అవుతుందని, అలాగే కళాశాల పాఠశాల తోపాటు ఉద్యోగస్తులకు నిత్యం అవస్థలు తప్పడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చామని, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి గౌతమ్ నగర్‌లో ఆర్‌యూబీ లేదా ఆర్‌ఓబీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, కిరణ్ పట్నాయక్, కందిబండ నరసింహారావు, అచ్యుతరావు, నర్సింగ్ రావు, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీవితాంతం కమ్యూనిస్టుగా బతికిన బాల మల్లేష్

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్
- బాల మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-జవహర్‌నగర్



జీవితాంతం కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ బాల మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ అన్నారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షతన శంషాబాద్ ఎలైట్ హోటల్‌లో సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎంపీ అజీత్ పాష, ప్రొఫెసర్ హరగోపాల్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పాండే పార్టీ నేతలతో పాటు ప్రజా సంఘాల రాష్ట్ర నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు విలువలు పాటిస్తూ రెడ్ గార్డ్ వాలంటరీ స్థాయి నుంచి సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, యువజన సంఘం జాతీయ నాయకుడిగా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మేడ్చల్ జిల్లా బాధ్యులుగా ఇలా అనేక రకాలుగా పార్టీలో ఎన్నో బాధ్యతలు నిర్వహించి పార్టీ తరుపున ప్రజలకు ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన బాల మల్లేష్ ఆదర్శ వివాహం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని తన కుటుంబం మొత్తం పార్టీ కోసం ప్రజల కోసం నిలిచారన్నారు. శ్రమజీవుల కోసం కష్టజీవుల కోసం చేసే పోరాటాలు వారికి నిజమైన నివాళి అని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా వారి ఆశయ సాధన కోసం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

గంజాయి గ్యాంగ్ పట్టివేత



నవతెలంగాణ-కీసర

భోగారం గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న ముఠాను పట్టుకుని, వారి నుంచి ఒక కేజీ 90 గ్రాముల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన సమీర్ కుమార్ సిన్హా, ఒడిషాకు చెందిన బిష్ణు ప్రధాన్ నుండి అక్రమంగా గంజాయిని తీసుకొచ్చి చిన్న చిన్న పాకెట్స్‌గా తయారు చేసి 10 గ్రాముల గంజాయికి, రూ.600 నుండి 800 రూపాయలకు గంజాయిని తాగే వినియోగదారులకు, అతని స్నేహితుడు ఆకుల కిశోర్ ద్వారా అమ్ముతూ డబ్బులను అక్రమంగా సంపాదిస్తున్నారు. భోగారం గ్రామంలోని సూచిర్ ఇండియా వెంచర్ వద్దకు గంజాయి కోసం వట్టెల సాయి కుమార్, సినీగల్ల చింటూ గంజాయి త్రాగే అలవాటు ఉన్న వారు, గంజాయిని కొనడానికి అక్కడికి వచ్చి ఉండగా.. వారికి గంజాయి అమ్ముటకు సమీర్ కుమార్ సిన్హా, ఆకుల కిశోర్‌లు వచ్చి వారికి గంజాయిని అమ్ముతున్నారని తెలిపారు. నిందితుడు సమీర్ కుమార్ సిన్హా కీసర చుట్టూ ఉండే ప్రాంతాలకునిందితుడు సమీర్ కుమార్ సిన్హా కీసర చుట్టూ ఉండే ప్రాంతాలకు చెందిన మద్దం సుందర్, బండారి సాయి కుమార్, అమీర్ వినయ్, అమ్ముల కళ్యాణ్ బాలు, పోగో శ్యామ్, గుంజా రాజేష్, వేముల ప్రభు, ముద్దంగల సురేష్, దండుగుల రాజేష్, తోకటి పరమేశంలకు గంజాయిని అమ్ముతున్నాడని వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి జుడీషియరీ రిమాండ్‌కు తరలించినట్టు కీసర సీఐ తెలిపారు.

బీజేపీ సభకు తరలిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కీసర



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు నగరంలో బీజేపీ తలపెట్టిన సభకు నాగారం మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున్న తరలి వెళ్లారని బీజేపీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే, కార్పొరేటర్

- రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-ఉప్పల్



ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. డివిజన్‌లో రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరే టర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం మహా భాగ్యమని రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలపై ముఖ్యంగా చిల్కా నగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారు. కార్పొ రేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లోని రేణుక ఎల్లమ్మ దేవాలయ పునఃనిర్మాణ భాగంలో నూతన విగ్రహాన్ని ఇచ్చే అవకాశం మాకు దొరకడం ఎంతో మహాభాగ్యం అన్నారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు చిలకనగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు, విరిగిన కొమ్మల తొలగింపు

నవతెలంగాణ-కాప్రా



కాప్రా చెరువు నుంచి నాగారం చెరువుకు మధ్యన నాలాలో పెద్ద ఎత్తున చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయాయి. నాలా పొడవునా చెట్ల కొమ్మలు విరగడం, విరిగిన కొమ్మలు మురుగు ప్రవాహం తగ్గించడంతో కంపు వాసన వస్తోంది. నాలా పరివాహక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్ష కార్యవర్గం సభ్యులు ఇటీవల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి హిటాచి యంత్రాలతో ప్లాస్టిక్ వ్యర్థాలు మురుగు పూడిక, కూలిన చెట్లను విరిగిన కొమ్మలు తొలగిస్తున్నారు. దీంతో నాలా ప్రవాహం సాఫీగా వెళ్తుండడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ బజరంగ్ స్టోర్స్ చౌరస్తా నుంచి సరికొండ నర్సింహా రెడ్డి గార్డెన్స్ వైపు వెళ్లే రోడ్డు గతంలో నాలా పనులు చెప్పట్టారు. ఆ రోడ్డును రిస్టోర్ చెయ్యడం కోసం రూ.13 లక్షల వయ్యంతో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులను శనివారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు ట్రాఫిక్‌ను మళ్లించడానికి బారికేడ్ ఏర్పాటు చేసి, పనులు నాణ్యత పరిమానాలను పాటిస్తూ పూర్తి చెయ్యాలని, అవసరం అయిన చోట ట్రాఫిక్ పోలీసుల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ నవీన్, రమేష్, ప్రభుగుప్త, శ్రీకాంత్ గుప్త, రాజేష్, లీలావతి, పుల్లారావు, రవీందర్, స్వాతి, ఆనంద్, రవి, మురళీగౌడ్, నాగయ్య, మహేందర్, జోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు మీర్పెట్ డివిజన్ నాయకులు రంగు ప్రసాద్ గౌడ్ మాజీ రాజ్యసభ సభ్యులు జోగిని పల్లి సంతోష్ కుమార్‌కు పుట్టినరోజు సందర్భంగా తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-కాప్రా



హోలీమేరి కళాశాలలో ముగిసిన సెమినార్



నవతెలంగాణ-కీసర

భోగారం గ్రామంలోని హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సెమినార్ శనివారం ముగిసింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్.. స్పాన్సర్ చేసిన రెండు రోజుల జాతీయ సెమినార్ ది ఎథిక్స్ ఆఫ్ ఎక్స్‌ప్లోరింగ్ ది సోషల్ ఇంప్లికేషన్స్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై జరిగిన సెమినార్ విజయవంతంగా పూర్తయింది. రెండవ రోజు సెషన్‌లో హైదరాబాద్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో డేటా సైంటిస్ట్ ఎండీ హుస్సేన్, శాంతి, సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్, డిలైట్ టెక్ సొల్యూషన్స్, హైదరాబాద్, డాక్టర్ నరేందర్ సింగ్, అనురాగ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.ఎ.రజని, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఈ సెమినార్‌లో పాల్గొనిన వారికీ సర్టిఫికేట్లను అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జెబీవీ సుబ్రహ్మణ్యం, కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకట రమణ, కన్వీనర్ డేవిడ్ సోలమన్ రాజు పాల్గొన్నారు.

టీం సాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-అల్వాల్

మచ్చబొల్లారమ్ డివిజన్ కౌకూర్‌లో టీం సాయి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ పథకం ఆదర్శంగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. కిమ్స్, సన్‌షైన్ ఆస్పత్రి డాక్టర్లు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. బీజేవైఎం జాతీయ కోశాధికారి పీఎం సాయి ప్రసాద్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరం, మల్కాజ్‌గిరిలోని పలు ప్రాంతాల ప్రజలకు చేరువైంది. మౌలాలి, మచ్చబొల్లారం, వడ్డేటి యాదవ సంఘం, యాప్రాల్ బండ బస్తీ, వెంకటాపురం, మల్కాజ్‌గిరి తదితర ప్రాంతాలలో ఇలాంటి శిబిరాలు ఇంతకుముందు నిర్వహించబడ్డాయని తెలిపారు. శనివారం కౌకూర్‌లో నిర్వహించిన శిబిరానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటేష్, పద్మిని, అజిత్ సాయి, ప్రకాష్ చౌదరి, మల్లికార్జున్ యాదవ్, ఆంథోని రవి కిరణ్, డా.సత్యనారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయాన్ని సందర్శించిన సాయికుమార్ బాబా

నవతెలంగాణ-మేడ్చల్



మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని అయ్యప్ప ఆలయాన్ని శనివారం సాయిగీతా ఆశ్రమం వ్యవస్థాపకులు సాయికుమార్ బాబా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రొండా మల్లారెడ్డి గురుస్వామితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నిర్మించి స్వామి సేవలలో ఉండడం పూర్వజన్మ సుక్రుతమన్నారు. భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు పొందాలని ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ధర్మకర్త మల్లారెడ్డి బాబాను సత్కరించారు. ఘనంగా సుబ్రమణ్య షష్ఠి ఆలయంలో మల్లారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రమణ్య స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సీఎంను కలసిన జక్కిడి



నవతెలంగాణ-హయత్‌నగర్

ఇటీవల యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో గెలిచిన జక్కిడి శివ చరణ్ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి.. నూతన కమిటీని ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. తర్వాత సీఎం జక్కిడి శివ చరణ్ రెడ్డిని అభినందించి శాలువాతో సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా.. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి, ఆరు గ్యారెంటీ హామీల అమలుపై, ప్రచురించిన ప్రజా పాలన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఏసీపీని పరామర్శించిన సీపీ

నవతెలంగాణ-హయత్‌నగర్



గత కొన్ని రోజులుగా ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యను శనివారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్ కూడా ఉన్నారు.

భూనిర్వాసితులకు అండగా ఉంటాం

- అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం పద్ధతి కాదు
- రైతుల కోసం పోరాడుతాం
- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు, 330 ఫీట్ల రోడ్డు కోసం భూములను కోల్పోతున్న రైతులను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు



యాదవ్‌లు కలిసి పరామర్శించి.. వారికి మనో ధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా సర్వే నిర్వహించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, వారికి అండగా బీజేపీ ఉంటుందని హామీ ఇచ్చారు. అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే రైతుల పక్షాన పెద్దన ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహిసామని, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకూ రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అనంతరం రైతులందరూ కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, మహే శ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద పాండు జ్యోతి, బీజేపీ సీనియర్ నాయకులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పాండు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రైతు నాయకులు సుధాకర్ రెడ్డి, బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ రావు

నవతెలంగాణ - హస్తినాపురం

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ సామాజికవర్గంపై చేసిన తీవ్రమైన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని.. భేషరతుగా క్షమాపణ చెప్పాలని వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించి, హస్తినాపురం సెంట్రల్ సిగ్నల్ వద్ద రాస్తారోకో నిర్వహించి..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉడుతాల భాస్కర్ రావు సంఘీభావం తెలియజేసి, మాట్లాడారు. ఎమ్మెల్యే వెలమ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో నేడు చలో షాద్ నగర్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇంటిని ముట్టడించి తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వెలమ సామాజిక ప్రజానీకం పాల్గొన్నారు.

మాతృదేవోభవ అనాథాశ్రమానికి అవార్డు



ఇప్పటికి 182 అవార్డులు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నా : వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

హేవేన్ హెూమ్స్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా హేవేన్ హెూమ్స్ సొసైటీ ఫౌండర్ జి.వరలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగాలల్లో విశిష్ట సేవలు అందిస్తున్న సమాజసేవకులను గుర్తించి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో హైదరాబాద్, రవీంద్రభారతిలో సేవ భారత్ అవార్డ్-2024 అందించారు. ఇందులో భాగంగా మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు, అనాథలకు, తప్పిపోయిన వారిని చేరదీసి, బాగుచేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించి ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ఇందిరా



దంపతులకు సిబిఐ మాజీ జెడి వి.వి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సేవ భారత్ అవార్డ్-2024ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లాడుతూ మానవతా హృదయంతో సేవ చేస్తున్న మాతృ దేవోభవ అనాథ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి ఇందిరా దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.

చనిపోయిన అనాథశవాలకు సొంతకొడుకుల తలకొరివి పెట్టి, వారికి స్వయంగా అంత్యక్రియలు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. అనంతరం గట్టు గిరి ఇందిరా దంపతులు మాట్లాడుతూ ఇప్పటి వరకు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 182 అవార్డులు అందుకోవడం జరిగిందని, అదేవిధంగా మేము చేస్తున్న సేవలను గుర్తించి సేవ భారత్ అవార్డ్-2024ను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజసేవ పట్ల మరింత బాధ్యతను పెంచిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా సెషన్ జడ్జి నేరెల్ల మాల్యాద్రి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.అనురాధ మేడోజు, కీర్తి లతా గౌడ్, డా.ఎన్.ఎస్ సుధారాణి, సుధాకర్, గండె సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ శనివారం రెహ్మత్ నగర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ చౌరస్తాలో పదిమందికి మూడు లక్షల 18 వేల 500 వందల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, బషీర్, ఇలియకత్, చోటు, అరుణ్, రాకేష్, సమద్, అహ్మద్, సురేందర్, వాజీద్, అర్షద్, కె. ఎన్. రెడ్డి, దనూజ, స్రవంతి, బేగం, యాదమ్మ గని, తరుణ్ మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తులం బంగారం ఎక్కడ సీఎం సారూ..?



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.1లక్ష నగదుతో పాటు ఒక తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి...ఇప్పుడు చెక్కులకే పరిమితం అయ్యారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ మండల కార్యాలయంలో తహసీల్దార్ ఇందిరాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 113 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని.. అందులో భాగంగానే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అని



గుర్తుచేశారు. గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారని 1000 కళ్ళతో అందరు ఎదురుచూస్తున్నారని చెప్పారు. చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంవత్సర కాలంగా ఎన్ని చెక్కులు పంపిణీ చేశారో అన్ని కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్జున్, తోట శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ యాతం పవన్ కుమార్, కార్పొరేటర్లు బీమిడి స్వప్న జంగారెడ్డి, లిక్కీ మమత కృష్ణారెడ్డి, పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్‌పేట్

కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు కేవలం చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని, చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, తీగల విక్రమ్ రెడ్డి, తహసీల్దార్ ఇందిరా దేవి, కమిషనర్, ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



సీపీఐ(ఎం) నందనవనం శాఖ కార్యదర్శి మంథని యాదయ్య

నవతెలంగాణ-హస్తినాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నందనవనం శాఖ సీపీఐ(ఎం) కార్యదర్శి మంథని యాదయ్య కోరారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న 6 గ్యారెంటీలను అమలు పరచకుండా, రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల్లో అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తామని చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పటి వరకు రైతు బంధు, ఇతర సంక్షేమ పథకాలను అమలు పరచడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూసీ నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను హైడ్రా పేరిట భయభ్రాంతులకు గురి చేసి పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు చేస్తామని యాదయ్య హెచ్చరించారు.



ఎన్టీఆర్ నగర్‌లో ఆలేటి కిరణ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆంజనేయ స్వామి పూజకు పీసీసీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి, పార్టీ నేతలు గట్ల రవీందర్, ఖిల్లా మైసమ్మ దేవాలయం డైరెక్టర్ శ్రీశైలం, కళ్యాణ్ యాదవ్, సూర్య చంద్ర, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

అర్హులు సీఎంఆర్‌ఎఫ్‌ను వినియోగించుకోవాలి



ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

అర్హులైన పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్త కాలనీ నందు నివాసం ఉంటున్న ధనమ్మ వెన్నుముకకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యేను సంప్రదించారు. తర్వాత వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దానికి గాను వారికి రూ. 2లక్షల ఎల్ఓసీ చెక్కు మంజూరైంది. ఈ మేరకు శనివారం ఆ చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన, అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని సుధీర్ రెడ్డి తెలిపారు.

బీజేపీ గుజరాత్ రాష్ట్ర అధ్యక్షుడిపై ఫిర్యాదు



నవతెలంగాణ-హయత్‌నగర్



బీజేపీ గురజాత్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర కాంత్ రఘు నాథ్ పాటిల్‌పై శనివారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమారెడ్డి, ఇబ్రాహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. బీజేపీ గుజరాత్ @BJP4Gujarat యొక్క X (ట్విట్టర్) ప్లాట్‌ఫారమ్‌లో లిఖాలే ధన్ క కిస్సా హైలి లియహ్ రాహుల్ క హిస్సా హైలి అని వ్రాసి రాహుల్ గాంధీ ఫోటో మార్ఫింగ్ చేసి విస్తృతంగా తప్పుడు ప్రసారం చేశారని చెప్పారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రకటనలు చేసినందుకు గుజరాత్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్ చంద్రకాంత్ పాటిల్ పై హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. వెంటనే కేసు నమోదు చేయించి, తక్షణం బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి నోటీసులు అందేలా చేయాలని ఇన్‌స్పెక్టర్ నాగరాజును కోరారు. ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించే విధంగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలక మధుసూదన్ రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీపీ బింగి దేవదాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పు తీసుకున్నారు...అడిగితే హతమార్చారు

నవతెలంగాణ-హయత్‌నగర్

వ్యాపారం కోసం ఓ వ్యక్తి వద్ద 4గురు అప్పు తీసుకున్నారు. అప్పు కట్టాలని అడిగినందుకు ఆ వ్యక్తిని హతమర్చారు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న విషయం విదితమే. ఈ మేరకు శనివారం ఇన్‌స్పెక్టర్ నాగరాజు మీడియాకు వివరాలను వెల్లడించారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీ రోడ్ నెంబర్ 3.ప్లాట్ నెంబర్ 17లో నివాసం ఉంటున్న ఎక్కలి కాశీ రావు(37). ఇతని స్వస్థలం ప్రకాశం జిల్లా. ఇతను పాత కార్లు అమ్మడం, కొనడం లాంటి వ్యాపారం చేస్తుంటాడు. ప్రస్తుతం అతను నివాసం వుండే మొదటి అంతస్తులో బ్యాచ్‌లర్స్ అయిన ఐత రాజు శంకర్, పెద్దగాని శేఖర్, సాయి, భవన సాయి ప్రసన్న కుమార్‌లు అద్దెకు ఉంటున్నారు. వీరి స్వస్థలం గట్టుప్పల్ మండలం, నల్గొండ జిల్లా. హయత్ నగర్‌లోని బొమ్మల గుడి వద్ద సాయి, శంకర్‌లు ఫాస్ట్ ఫుడ్ వ్యాపారం చేస్తున్నారు. 2023మే నెలలో 1,50,000 రూపాయలను కాశీరావు వద్ద తీసుకున్నాడు. ఈ ఏడాది జూన్ ప్రసన్న కుమార్ తన షెట్టర్ పత్రాలను తాకట్టు పెట్టి నెలలో మిగతా ముగ్గురు కలిసి 15లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. అట్టి నగదును గాను సెప్టెంబర్ నెల వరకు నూటికి 30రూపాయల చొప్పున వడ్డీ చెల్లించారు. ఇక మరుసటి నెల నుండి వడ్డీ కట్టక పోవడంతో తరచు కాశీరావు వారిని ఇబ్బందులు పెట్టేవాడు. పలు మార్లు కాశీరావు వెంట డబ్బులు వసూళ్లకు కూడా వెళ్లేవారు. మనం అంత డబ్బులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నాం కాబట్టి అతన్ని ఎలాగైనా హతమార్చి పోలీసులకు ఎవరు దొరికిన కూడా అట్టి నేరాన్ని ఒక్కడే ఒప్పుకునేటట్లు ఖరారు చేసుకున్నారు. ఈ నెల3న కాశీరావు బ్యాచ్‌లర్స్ ఉన్న గదికి వెళ్లగా ఉదయం9 గంటల ప్రాంతంలో నిందితులు తెచ్చి పెట్టుకున్న పెప్పర్ స్ప్రే ను కళ్లల్లో కొట్టి సర్జికల్ బ్లేడ్‌తో గొంతు కోసి అక్కడి నుంచి మిగతా ముగ్గురు పరారయ్యాడు. ఒకడు స్టేషన్‌లో లొంగిపోయాడు. చనిపోయిన కాశీరావు భార్య సుమలత నుండి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు 4గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



ముఖద్వారం కూలి.. కూలీలకు గాయాలు

నవతెలంగాణ-ఉప్పల్



రామంతపూర్ ప్రధాన రహదారి డీమార్ట్ పక్కన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మార్కండేయ స్వామి ముఖద్వారం ప్రమాదవశాస్తు కూలిపోవడంతో అక్కడ పనిచేస్తున్న కూలీలకు స్వల్ప గాయాలైనట్టు స్థానికులు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడమే ప్రమాదానికి కారణమని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పనుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు.

వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-కాప్రా



కాప్రా సర్కిల్ లయన్ పీడీజీ ఎస్.మనోహరరాజు పుట్టినరోజు సందర్భంగా కాప్రా సర్కిల్‌లో వికలాంగులకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో 320 హెచ్. డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆవుల గోపాల రావు, మనోహర్ రెడ్డి, విశ్వేశ్వర రావు, కోఆర్డినేటర్ అశోక్ కుమార్, ప్రెసిడెంట్. మల్లేష్, రజనీకాంత్, రవీంద్ర, స్వరాజ్ బాబు, లక్ష్మయ్య ప్రోగ్రాం చైర్‌పర్సన్, కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ఎన్‌వీ స్వామీనాయుడు పాల్గొన్నారు.



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పల్లె ప్యారడైజ్‌లో చైనింగ్ ఫెన్సింగ్‌కి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. భవాని నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, పల్లె ప్యారడైజ్ అధ్యక్షుడు ఏనుగు రాజీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, శ్రీకాంత్ గుప్త, దన సాగర్ రెడ్డి కాలనీ వాసులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులు పీపీ కిట్స్‌ను సద్వినియోగించుకోవాలి

- దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కీసర

మున్సిపల్ కార్మికులు పీపీ కిట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య సిబ్బందికి పీపీ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి, మున్సిపల్ మేనేజర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



నూతన యూత్ కాంగ్రెస్ నాయకులకు సన్మానం

నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఎన్నికల్లో నాగారం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నల్లరాల అఖిలేష్ రెడ్డి, కీసర మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి అకిలాష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్లపటి అరవింద్ గెలుపొందారు. వీరిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాడీ శివరాం రెడ్డి, కొత్త శుశాంత్ గౌడ్ బద్దం రుక్వర్ధన్ రెడ్డి, రాహుల్ యాదవ్ కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో సన్ సీడ్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఆరోగ్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్ష, థైరాయిడ్, డెంటల్ చెకప్, ఈసీజీ తదితర పరీక్షలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద ప్రజల కు ఎంతో ఉపయోగపడే విధంగా వైద్య శిబిరం నిర్వహించడం చాలా అభినం దనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ డాక్టర్ అన్వేష్, చైర్మెన్ డాక్టర్ సుజ్యోతి, డాక్టర్ వంశీ జనరల్ మెడిసిన్, డాక్టర్ శశికళ గైనకాల జిస్ట్, సిబ్బంది, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ -ఓల్డ్ అల్వాల్

సెయింట్ మైఖేల్ స్కూల్ సమీపంలోని శివ సాయి కాలనీలో రోడ్డు పనుల పరిశీలన నిర్వహించిన కార్పొరేటర్ రాజేంద్రనాథ్. కాలనీలోని రోడ్డు పనుల కోసం రూ.30 లక్షలు మంజూరు అయ్యాయి. మొత్తం 260 మీటర్ల రోడ్డు నిర్మించబడుతుందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకటేష్, నవీన్, రాజేందర్, దేవేందర్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగన్, మయూర్, శ్రీనివాస్, కృష్ణ కాంత్, నాగరాజ్, మోహిత్, శివ శంకర్ రెడ్డి తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగుండాలి

- నేరేడ్‌మెట్ సీఐ సందీప్ కుమార్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి సైబర్ పోర్టల్‌కి కాని, 1930 నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదును నమోదు చేయాలని నేరేడ్ మెట్ సీఐ సందీప్ కుమార్ అన్నారు. నేరేడ్ మెట్ పరిధిలోని సైబర్ మోసాలకు గురైన 47 మంది బాధితులకు సంబంధించి, సుమారు మూడు లక్షల అరవై వేల రూపాయలను (3,60,000) శనివారం నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ..సైబర్ మోసానికి గురైన బాధితులకు అతి తక్కువ కాలంలో సైబర్ పోర్టల్‌లో నమోదు చేయడం వలన, మేము వెంటనే లీగల్ ప్రాసెస్ ద్వారా పట్టి, సొమ్మును గుర్తించి, కోర్టు ద్వారా వారికి తిరిగి అకౌంటుకు రిఫండ్ అయ్యేవిధంగా ప్రాసెస్ చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన ఆర్డర్ కాపీలను బాధితులకు అందజేశామని, సైబర్ మోసాలకు గురైన రికవరీ అయినటువంటి బాధితులు ఎంతో సంతోష పడ్డారని తెలిపారు. మనీ రికవరీ కావడానికి పనిచేసిన నేరేడ్‌మెట్ సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య, నాగ లత, కోర్టు కానిస్టేబుల్ గౌతమ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రమేష్, సైదులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి అసోసియేషన్స్ ప్రతినిధులు వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్, దయానందనగర్, మల్లికార్జున నగర్, సాయి నగర్, భవాని నగర్, వాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ప్రతినిధులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ నగర్ గేటు వద్ద నిత్యం గేటు పడడంతో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దశాబ్ద కాలంగా గేటు పడడంతో అత్యవసరమైన 108, ఫైర్ వాహనాలు రావడానికి ఆలస్యం అవుతుందని, అలాగే కళాశాల పాఠశాల తోపాటు ఉద్యోగస్తులకు నిత్యం అవస్థలు తప్పడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చామని, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే



సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి గౌతమ్ నగర్‌లో ఆర్‌యూబీ లేదా ఆర్‌ఓబీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, కిరణ్ పట్నాయక్, కందిబండ నరసింహారావు, అచ్యుతరావు, నర్సింగ్ రావు, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీవితాంతం కమ్యూనిస్టుగా బతికిన బాల మల్లేష్

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్
- బాల మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-జవహర్‌నగర్



జీవితాంతం కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ బాల మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ అన్నారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షతన శంషాబాద్ ఎలైట్ హోటల్‌లో సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎంపీ అజీత్ పాష, ప్రొఫెసర్ హరగోపాల్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పాండే పార్టీ నేతలతో పాటు ప్రజా సంఘాల రాష్ట్ర నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు విలువలు పాటిస్తూ రెడ్ గార్డ్ వాలంటరీ స్థాయి నుంచి సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, యువజన సంఘం జాతీయ నాయకుడిగా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మేడ్చల్ జిల్లా బాధ్యులుగా ఇలా అనేక రకాలుగా పార్టీలో ఎన్నో బాధ్యతలు నిర్వహించి పార్టీ తరుపున ప్రజలకు ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన బాల మల్లేష్ ఆదర్శ వివాహం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని తన కుటుంబం మొత్తం పార్టీ కోసం ప్రజల కోసం నిలిచారన్నారు. శ్రమజీవుల కోసం కష్టజీవుల కోసం చేసే పోరాటాలు వారికి నిజమైన నివాళి అని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా వారి ఆశయ సాధన కోసం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

గంజాయి గ్యాంగ్ పట్టివేత



నవతెలంగాణ-కీసర

భోగారం గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న ముఠాను పట్టుకుని, వారి నుంచి ఒక కేజీ 90 గ్రాముల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన సమీర్ కుమార్ సిన్హా ఒడిషాకు చెందిన బిష్ణు ప్రధాన్ నుండి అక్రమంగా గంజాయిని తీసుకొచ్చి చిన్న చిన్న పాకెట్స్‌గా తయారు చేసి 10 గ్రాముల గంజాయికి, రూ.600 నుండి 800 రూపాయలకు గంజాయిని తాగే వినియోగదారులకు, అతని స్నేహితుడు ఆకుల కిశోర్ ద్వారా అమ్ముతూ డబ్బులను అక్రమంగా సంపాదిస్తున్నారు. భోగారం గ్రామంలోని సూచిర్ ఇండియా వెంచర్ వద్దకు గంజాయి కోసం వట్టెల సాయి కుమార్, సినీగల్ల చింటూ గంజాయి త్రాగే అలవాటు ఉన్న వారు, గంజాయిని కొనడానికి అక్కడికి వచ్చి ఉండగా.. వారికి గంజాయి అమ్ముటకు సమీర్ కుమార్ సిన్హా, ఆకుల కిశోర్‌లు వచ్చి వారికి గంజాయిని అమ్ముతున్నారని తెలిపారు. నిందితుడు సమీర్ కుమార్ సిన్హా కీసర చుట్టూ ఉండే ప్రాంతాలకునిందితుడు సమీర్ కుమార్ సిన్హా కీసర చుట్టూ ఉండే ప్రాంతాలకు చెందిన మద్దం సుందర్, బండారి సాయి కుమార్, అమీర్ వినయ్, అమ్ముల కళ్యాణ్ బాలు, పోగో శ్యామ్, గుంజా రాజేష్, వేముల ప్రభు, ముద్దంగల సురేష్, దండుగుల రాజేష్, తోకటి పరమేశంలకు గంజాయిని అమ్ముతున్నాడని వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి జుడీషియరీ రిమాండ్‌కు తరలించినట్లు కీసర సీఐ తెలిపారు.

బీజేపీ సభకు తరలిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కీసర



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు నగరంలో బీజేపీ తలపెట్టిన సభకు నాగారం మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున్న తరలి వెళ్లారని బీజేపీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే, కార్పొరేటర్

- రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-ఉప్పల్

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. డివిజన్‌లో రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరే టర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం మహా భాగ్యమని రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలపై ముఖ్యంగా చిల్కా నగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారు. కార్పొ రేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లోని రేణుక ఎల్లమ్మ దేవాలయ పునఃనిర్మాణ భాగంలో నూతన విగ్రహాన్ని ఇచ్చే అవకాశం మాకు దొంకడం ఎంతో



మహాభాగ్యం అన్నారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు చిలకనగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు, విరిగిన కొమ్మల తొలగింపు

నవతెలంగాణ-కాప్రా



కాప్రా చెరువు నుంచి నాగారం చెరువుకు మధ్యన నాలాలో పెద్ద ఎత్తున చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయాయి. నాలా పొడవునా చెట్ల కొమ్మలు విరగడం, విరిగిన కొమ్మలు మురుగు ప్రవాహం తగ్గించడంతో కంపు వాసన వస్తోంది. నాలా పరివాహక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్ష కార్యవర్గం సభ్యులు ఇటీవల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి హిటాచి యంత్రాలతో ప్లాస్టిక్ వ్యర్థాలు మురుగు పూడిక, కూలిన చెట్లను విరిగిన కొమ్మలు తొలగిస్తున్నారు. దీంతో నాలా ప్రవాహం సాఫీగా వెళ్తుండడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ బజరంగ్ స్టోర్స్ చౌరస్తా నుంచి సరికొండ నర్సింహా రెడ్డి గార్డెన్స్ వైపు వెళ్లే రోడ్డు గతంలో నాలా పనులు చెప్పట్టారు. ఆ రోడ్డును రిస్టోర్ చెయ్యడం కోసం రూ.13 లక్షల వ్యయంతో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులను శనివారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు ట్రాఫిక్‌ను మళ్లించడానికి బారికేడ్ ఏర్పాటు చేసి, పనులు నాణ్యత పరిమాణాలను పాటిస్తూ పూర్తి చెయ్యాలని, అవసరం అయిన చోట ట్రాఫిక్ పోలీసుల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ నవీన్, రమేష్, ప్రభుగుప్త, శ్రీకాంత్ గుప్త, రాజేష్, లీలావతి, పుల్లారావు, రవీందర్, స్వాతి, ఆనంద్, రవి, మురళీగౌడ్, నాగయ్య మహేందర్, జోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు మీర్పేట్ డివిజన్ నాయకులు రంగు ప్రసాద్ గౌడ్ మాజీ రాజ్యసభ సభ్యులు జోగిని పల్లి సంతోష్ కుమార్‌కు పుట్టినరోజు సందర్భంగా తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-కాప్రా



హోలీమేరి కళాశాలలో ముగిసిన సెమినార్



నవతెలంగాణ-కీసర

భోగారం గ్రామంలోని హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సెమినార్ శనివారం ముగిసింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్.. స్పాన్సర్ చేసిన రెండు రోజుల జాతీయ సెమినార్ ది ఎథిక్స్ ఆఫ్ ఎక్స్‌ప్లోరింగ్ ది సోషల్ ఇంప్లికేషన్స్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై జరిగిన సెమినార్ విజయవంతంగా పూర్తయింది. రెండవ రోజు సెషన్‌లో హైదరాబాద్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో డేటా సైంటిస్ట్ ఎండీ హుస్సేన్, శాంతి, సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్, డిలైట్ టెక్ సొల్యూషన్స్, హైదరాబాద్, డాక్టర్ నరేందర్ సింగ్, అనురాగ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.ఎ.రజని, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఈ సెమినార్‌లో పాల్గొనిన వారికీ సర్టిఫికేట్లను అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జెబీవీ సుబ్రహ్మణ్యం, కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకట రమణ, కన్వీనర్ డేవిడ్ సోలమన్ రాజు పాల్గొన్నారు.

టీం సాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-అల్వాల్

మచ్చబొల్లారమ్ డివిజన్ కౌకూర్‌లో టీం సాయి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ పథకం ఆదర్శంగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి డాక్టర్లు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. బీజేవైఎం జాతీయ కోశాధికారి పీఎం సాయి ప్రసాద్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరం, మల్కాజ్‌గిరిలోని పలు ప్రాంతాల ప్రజలకు చేరువైంది. మౌలాలి, మచ్చబొల్లారం, వడ్డేటి యాదవ సంఘం, యాప్రాల్ బండ బస్తీ, వెంకటాపురం, మల్కాజ్‌గిరి తదితర ప్రాంతాలలో ఇలాంటి శిబిరాలు ఇంతకుముందు నిర్వహించబడ్డాయని తెలిపారు. శనివారం కౌకూర్‌లో నిర్వహించిన శిబిరానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటేష్, పద్మిని, అజిత్ సాయి, ప్రకాష్ చౌదరి, మల్లికార్జున్ యాదవ్, ఆంథోని రవి కిరణ్, డా.సత్యనారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయాన్ని సందర్శించిన సాయికుమార్ బాబా

నవతెలంగాణ-మేడ్చల్



మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని అయ్యప్ప ఆలయాన్ని శనివారం సాయిగీతా ఆశ్రమం వ్యవస్థాపకులు సాయికుమార్ బాబా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రొండా మల్లారెడ్డి గురుస్వామితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నిర్మించి స్వామి సేవలలో ఉండడం పూర్వజన్మ సుక్రుతమన్నారు. భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు పొందాలని ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ధర్మకర్త మల్లారెడ్డి బాబాను సత్కరించారు. ఘనంగా సుబ్రమణ్య షష్ఠి ఆలయంలో మల్లారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రమణ్య స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఎఫ్రాయిమ్‌పై దాడి



నవతెలంగాణ - ముషీరాబాద్

గోల్కొండ చౌరస్తాలోని ప్రతిష్టాత్మక హెబ్రోన్ చర్చ్ కార్యాలయంలో దైవ సేవకులు ఎఫ్రాయిమ్ పై కొందరు దాడి చేశారు. ఈ దాడిలో ఆయన చేయికి గాయమైంది. దీనిపై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో హెబ్రోన్ చర్చి కార్యాలయంలోకి రాగి వీరాచారి అనుచరులు జి జాన్ సుందర్రావు, స్టీవెన్ చిన్నప్ప, ఈ మ్యాతూ, రవి తిమోతి లతోపాటు సుమారు 25 మంది ప్రవేశించి దౌర్జన్యానికి దిగారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడే ఉన్న తాను ఇదేమిటని ప్రశ్నించగా తనపై పదునైన వస్తువుతో దాడి చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వికలాంగులను రాష్ట్ర కమిషనర్‌గా నియమించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

వికలాంగులను రాష్ట్ర కమిషనర్‌గా నియమించాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ అధ్యక్ష కార్యదర్శులు, వల్లవనేని ప్రసాద్, భారతి, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమోని వెంకటేష్ గౌడ్‌లు కోరారు. బాగ్‌లింగంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో వికలాంగుల జనాభా 20 లక్షలకు పైగా ఉందన్నారు. వారి హక్కుల సాధనకు వికలాంగులను సకలాంగులుగా సమాన స్థాయి 2016 చట్టం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర కమిషనర్ డైరెక్టర్ గాను 33 జిల్లాలలో సంక్షేమ శాఖ అధికారులుగా వికలాంగులను నియమించాలని డిమాండ్ చేశారు.



చేతిపంపుల సమస్యను పరిష్కరిస్తా

- కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

రాబోయే వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని అంబర్‌పేట డివిజన్ పరిధిలోని చేతిపంపులను మరమ్మతులను త్వరలోనే పూర్తి చేస్తానని అంబం పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు.శనివారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఎంసిహెచ్ కాలనీలో, ప్రేమ్ నగర్‌లో నిరుపయోగంగా ఉన్న చేతిపంపులను బాగు చేయించాలని స్థానిక బస్తీ ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో సిబ్బం దితో మాట్లాడి పనిచేయని చేతిపంపులను బాగు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే డివిజన్ పరిధిలోని చేతి పం పుల పనితీరును తిరిగి పరిశీలిస్తానని ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. స్థానిక బస్తి ప్రజలు కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగు అంజనేయులు,రంగు సతీష్ గౌడ్,షేక్ రఫీక్,సూరజ్ ముదిరాజ్,ఇంతియాజ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

- తొలుపునూరి కృష్ణాగౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనిస్తోందని పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి తోలుపునూరి కృష్ణాగౌడ్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కె.పి. మురళీకష్ణ ఆధ్వ ర్యంలో శనివారం ఆర్టీసీ బర్కత్ పురా బస్ డిపోలో డిపో అధికారులు, కార్మికు లతో కలిసి స్వీట్స్ పంపిణీ చేసి విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారంటీల అమలు దిగ్విజయంగా కొనసాగుతోందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కషి చేస్తూ మెరుగైన ప్రజాపాలన అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఎల్బీ స్టేడియం సాక్షిగా 54వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ బర్కతప్పుర డిపో మేనేజర్ ఆర్.మంజుల, అసిస్టెంట్ మేనేజర్ మిథున, ఏఈ (ఎం) జ్యోతి, ఎస్‌టీఐ జయలక్ష్మీ కాంగ్రెస్ నేతలు బి. ధన్రాజ్, బత్తుల వెంకటేష్, సిహెచ్ మురళి, కదారి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



'ఎమ్మెల్యే శంకర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి'

నవతెలంగాణ-అంబర్‌పేట

వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే ఆయన ఎమ్మెల్యే సభ్యత్వం కూడా రద్దు చేయాలని ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం నల్లకుంటలో ఏర్పాటుచేసిన సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి చెప్యాల హరీష్ రావు, మాజీ కార్యవర్గ సభ్యుడు వి.రవీందర్‌రావు, శ్రీశైలం వెలమ చౌల్టి కమిటీ మెంబర్ గోనె ప్రదీప్ రావు, నాయకులు రాముడు రాజేందర్ రావు, కారంగుల లింగారావు తదితరులు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఒక ఎమ్మెల్యే అలా మాట్లాడడం ఆక్షేపణీయమన్నారు. కులాన్ని కించపరచడం చాలా తప్పు అని పేర్కొన్నారు. ఇక ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలా మాట్లాడకుండా సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు హెచ్చరించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెలమలంతా హైదరాబాద్‌కు వచ్చి ఎమ్మెల్యే ఇంటితో పాటు అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు.

'ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ ఇంక్విలాబ్ సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీర్ మహమ్మద్ హుస్సేన్, రాష్ట్ర అధ్యక్షులు జానీ ఒమర్ శనివారం ఒక ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ అంశంపై పలువురు మంత్రులకు వినతి పత్రాలు అందజేసినట్టు వారు పేర్కొన్నారు.గత 77 ఏండ్లుగా అన్ని రాజకీయ పార్టీలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్లలో ఉంచే ఆలోచనలను విరమించుకోవాలని, ముస్లింలను షేక్, షియా, పఠాన్, సున్నీ, సయ్యద్ లుగా విభజించడం తమకు సమ్మతం కాదన్నారు.ముస్లింలను బీసీ రిజర్వేషన్లలో జోడించవద్దని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

జంపాల రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన జంపాల రాజేష్ న్యాయ శాస్త్ర విభాగంలో " లీగల్ ఇష్యూస్ రిలేటింగ్ టు బ్యాక్వర్డ్ క్లాసెస్ ఇన్ ఇండియా : స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ రాష్ట్రం " అ అనే విషయంపై విశ్రాంత ఆచార్య రామారావు పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా బడుగు సామాజిక వర్గాలకు న్యాయం ఏ విధంగా అందించాలి అనే విషయంపై పరిశోధన గ్రంథం ఉపయోగప డుతుందని... బీసీ పోరాట నాయకులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా ఈ పరిశోధనగ్రంథం ఒక మోడల్ గా వివిధ రాష్ట్రాలకు ఉపయోగపడు తుందని ప్రశంసించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిశోధనలు జంపాల రాజేష్ చేయాలని సామాజిక స్పృహ ఉన్న జంపాల రాజేష్ భవిష్యత్లో బహుజన సామాజిక వర్గాలకు సహాయ సహకారలందించాలని న్యాయ శాస్త్ర విభాగం చెందిన ప్రొఫెసర్లు సహచర రీసెర్చ్ స్కాలర్స్ కోరారు.

ఎస్టీపీలను జనవరి వరకు ప్రారంభానికి సిద్ధం చేయాలి

- జలమండలి ఎండీ అశోక్ రెడ్డి
- ఎస్టీపీ ప్రాజెక్టు సమీక్షించిన ఎండీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న జనవరి నాటికి కచ్చితంగా సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీ) ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని నిర్మాణ సంస్థలను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఎస్టీపీలను శనివారం ఎస్టీపీ విభాగ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో జలమండలి ప్రధాన కార్యాలయంలో సమీక్ష నిర్వహిం చారు.ఎస్టీపీల నిర్మాణానికి సరిపడా కార్మికులు లేకుండా పనులు ఆలస్యం చేస్తున్న నిర్మాణ సంస్థపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. సరిపడా కార్మికులను ఈ ఎస్టీపీల నిర్మాణానికి కేటాయించాలని సదరు నిర్మాణ సంస్థను ఎండీ ఆదేశించారు. వివిధ దశల్లో పనులు పూర్తి చేయడానికి నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి కాకపోతే జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు.

ఎస్టీపీల నిర్మాణంలోని వివిధ దశల పనులు అవకాశం ఉన్నంత వరకు సమాంతరంగా జరగాలని సూచించారు. అనుకున్న సమయానికి ఎలెక్ట్రో మెకానికల్ ఈక్విప్మెంట్ సమకూర్చుకోవాలని, ఇందుకు గానూ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రెండు షిఫ్టుల్లో పనులు జరగాలని సూచించారు. ఎస్టీపీల నిర్మాణంలో భద్రత విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండొద్దని పేర్కొ న్నారు. కార్మికులు కచ్చితంగా భద్రతా పరికరాలను వినియోగించేలా చూడాలని చెప్పారు. ఎస్టీపీల నిర్మాణం జరుగుతున్న ప్రదేశాల్లో తగు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వివిధ దశలో 9 ఎస్టీపీలు..

జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టుల్లో నిర్మిస్తున్న వాటిల్లో.. ఇప్పటికే 11 ఎస్టీపీలు ప్రారంభమయ్యాయి. మరో 9 ఎస్టీపీలు నిర్మాణం దశలో ఉన్నాయి. వీటిలో డిసెంబర్ లో పాలపిట్ట, వెన్నల గడ్డ ఎస్టీపీలు, జనవరిలో అంబర్ పేట్, ముల్లకత్వ చెరువు, శివాలయ నగర్, నలగండ్ల, అత్తాపూర్, రెయిన్ బో విస్తా, రామ చెరువు దగ్గర నిర్మిస్తున్న ఎస్టీపీలు ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, ఎస్టీపీ ప్రాజెక్టు సిజిఎంలు పద్మజ, సుజాత, జిఎంలు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పురుషులతో పాటు మహిళలు సమానమేనని చెప్పడమే బాలోత్సవ లక్ష్యం



- స్ఫూర్తి కాంతులు పుస్తకావిష్కరణలో వక్తలు

నవతెలంగాణ - ముషీరాబాద్

పురుషులతో పాటు మహిళలు సమానమే అని చెప్పడమే తెలంగాణ బాలోత్సవ లక్ష్యం అని స్ఫూర్తి కాం తులు పుస్తకావిష్కరణలో పలువురు వక్తలు తెలిపారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో 256 మంది ధీర వనితలు-స్ఫూర్తికాంతులు పుస్తకం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ప్రవాస భారతీయులు జాస్తి శివరామకష్ణ హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 22 న ఉదయం 10 గంటల నుంచి ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ హిమాయత్ నగర్‌లో 256 పిల్లలచే షీరోస్ వేషాధారణలతో 'జాతి గౌరవాన్ని నిలిపిన మహనీయులను మరవద్దు' అంటూ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. వీరమాతలు చూపిన మార్గంలో బాలికలు వారిని అనుసరించడం తమ కర్తవ్యం అంటూ అదేరోజు కదం తొక్కబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలో ధైర్యం పట్టుదల ఆత్మవిశ్వాసం పెంచే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఎన్టీఆర్ స్టేడియంలో అలరించే ఆలోచించే చక్కటి సాంస్కతిక కార్యక్రమంలో మనం పాల్గొని ఆనందించాలని ఆశీర్వదిద్దాం రండి అంటూ ఆహ్వానించారు. తెలంగాణ బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. 256 మంది పిల్లలకు వేయి రూపాయల విలువైన బాల సాహిత్యం అందజేస్తామని అదే తెలుగులో షీరోస్ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. చదువు తో పాటు ఆట పాటల వైవిధ్య భరితమైన విజ్ఞాన సమాజం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల సాహితి వేత్త సీఏ ప్రసాద్ తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షురాలు కే సుజావతి, కవి రచయిత రూపరుక్మిణీ కోశాధికారి జి బుచ్చిరెడ్డి, కె శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ఛే నెంబర్ చౌరస్తా వద్ద మొదలైన రాకపోకలు

- సీపీఐ(ఎం) చొరవతో..

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేట ఛే నెంబర్ చౌరస్తాలో నిర్మితమవుతున్న ఫ్లైఓవర్ కారణంగా నిలిచిపోయిన వాహనాల రాకపో కలు శనివారం ఎట్టకేలకు మళ్లీ మొదలయ్యాయి. అయితే హెవీ వెహికిల్స్ కాకుండా కేవలం ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలకు మాత్రమే ట్రాఫిక్ పోలీసులు అనుమతి చ్చారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ రహదారిని బంద్ చేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. ఇటీవలనే ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయింది. తుది మెరుగులు దిద్దుతున్నారు. ఫ్లైఓవర్ కింద నుంచి వాహనాలు వెళ్లేందుకు రోడ్డును నిర్మించి కూడా నాలుగు నెలలు పూర్తయింది. కానీ వాహనాలకు అనుమతి ఇవ్వలేదు. దీంతో ద్విచక్ర వాహనదారులు గల్లీల్లో నుంచి వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతు న్నాయి. ఒక్కోసారి గల్లీల్లో కూడా ట్రాఫిక్ జామ్లు ఏర్పడు తున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని స్థానిక సీపీఐ(ఎం) నాయకులు మహేందర్, బీఆర్ఎస్ నాయకుడు ఎర్ర బోలు నర్సింహారెడ్డి తదితరులు ఈ విషయాన్ని ట్రాఫిక్ ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లారు. ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంతోష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ లెనిన్ బాబు తదితరులు వాహనాలను అనుమతిస్తే ఎలాంటి ఇబ్బం దులు రావొచ్చనే విషయాన్ని పరిశీలించారు. క్షేత్రస్థా యిలో పర్యటించి సాధ్యాసాధ్యాలను పర్యవేక్షించారు. పెద్ద వాహనాలు కాకుండా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలకు అనుమతించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం నుంచి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్ బాబు, ఎస్సై గోపీ కిషన్ రెడ్డి లు లైట్ వెహికిల్స్‌కు అనుమతిచ్చారు.

ఈ సందర్భంగా బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి. పద్మవెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములు ముది రాజ్, కాలేరు మణికాంత్, కె.మధుసూధన్ రెడ్డి, ఎ.అనిల్, కె. రామారావుయాదవ్, కె.లింగారావు, సీపీఐ(ఎం) నాయకుడు ఎం.మహేందర్, రాములు తదితరులు ఛే నెంబర్ చౌరస్తాకు చేరుకొని వాహనాల రాకపోకలకు అనుమతిచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. నాలుగేండ్లుగా ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ఇబ్బందులు తొలిగిపోయాయన్నారు. అయితే వాహనాల అనుమతితో ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. వాహనదారులు కూడా పోలీసులకు సహకరించాలన్నారు.

వీధిన పడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీఐటీయూ నగర నాయకులు మహేందర్

నవతెలంగాణ-అంబర్‌పేట



ఫుట్ పాతుల తొలగింపుతో వీధిన పడ్డ బీట్ కమ్మరి కుటుంబాలను ప్రభుత్వ ఆదుకోవాలని సీఐటీయూ నగర నాయకులు మహేందర్ డిమాండ్ చేశారు. శివం రోడ్డులోని తిలక్ నగర్ చౌరస్తాలో గత 40 సంవత్సరాలుగా ఫుట్ పాతులపై ఇనుప సామానుతో పనిముట్లను తయారు చేస్తు న్న బీట్ కమ్మరి కుటుంబాలను అక్కడిన నుంచి తరలిం చారు. దాంతో శనివారం వారి కుటుంబాలకు మద్దతుగా అంబర్‌పేట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ అనేక సంవత్సరాలుగా ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్న పేదలను ఫుట్ పాత్‌ల ఆక్రమణ పేరుతో కొందరి స్వార్థం కోసం వారిని తొలగించి కుటుంబాలను వీధిన పడేశారని తెలిపారు. వారికి ప్రత్యామ్నా మార్గాలు చూపడం లో ప్రభుత్వం పూర్తి విఫలమైందని, దిక్కు తోచని స్థితిలో వారు సీఐటీయూ ఆఫీస్‌కు వచ్చి వాళ్ళు బాధను మొర పెట్టుకోవడంతో సీఐటీయూ నాయకత్వం అంబర్ పేట్ నియోజకవర్గ కమిటీ వారి అండగా నిలబడి వారి తరపున పోరాటం చేస్తున్నదని తెలిపారు. వారికి యధా స్థానంలో ఉపాధి పొందేందుకు ప్రభుత్వం జీహెచ్ఎంసీ సహకరించాలనికోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు, కమిటీ సభ్యులు సుబ్బారావు, బీట్ కమ్మరి నాయకులు అర్జున్ మహాదేవ్, కిషన్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

- వ్యవసాయ అధికారుల సంఘం

చైర్మెన్ బి. కృపాకర్‌రెడ్డి

నవతెలంగాణ - ముషీరాబాద్



రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకి మూలాధారమైన వ్యవసాయ రంగానికి, వ్యవసాయ దారులకు సేవలు అందిస్తున్న వ్యవసాయ అధికారులకు పదోన్నతులు, సరైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బి. కపాకర్ రెడ్డి కోరారు. అధికారులకు పదోన్నతులు కల్పించి ప్రోత్సహించినప్పుడే రైతులకు మరింత సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు. శనివారం సుంద రయ్య విజ్ఞానకేంద్రంలో వ్యవసాయ అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కపాకర్ రెడ్డి మాట్లాడుతూ. మండల వ్యవసాయ అధికారులకు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వీలుగా ప్రత్యేక నిధు లు కేటాయించాలన్నారు.దశాబ్ద కాలంకు పైగా వ్యవసాయ శాఖలో పదోన్నతులు లేకపోవడం, అర్హతలు, ఖాళీలు ఉన్నాకూడా పదోన్నతులు చేపట్టకు పోవడం బాధాకరం అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు ఇతర ప్రాంతాలకు వెళ్లి సలహాలు ఇవ్వడానికి, నిరంతరం పర్యటన చేయడానికి వాహన సౌకర్యం, ఇతర ఖర్చులు ఇవ్వకపోవడం వల్ల వ్యవసాయ అధికారులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారున్నారు. అధికారులు స్వంతంగా ఖర్చుపెట్టుకొని తిరుగాల్సి వస్తున్నదని అన్నారు. వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏమాత్రం నిధులు ఇవ్వకపోవడం వల్ల వ్యవసాయ అధికారులపై ఎంతో భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి. కపాకర్రెడ్డి, అసోసియేట్ ప్రసిడెంట్ కాంతారావు, కోశాధికారి రవీందర్రెడ్డి, ఉపాధ్యక్షులు శశిధర్‌రెడ్డి,, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేందర్రెడ్డి, ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ లాయర్‌లను హింసిస్తే సహించేది లేదు



- ట్రైబల్ లాయర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రాజ్ చౌహాన్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో ట్రైబల్ లాయార్‌లను హింసలకు గురి చేస్తే సహించేది లేదని ట్రైబల్ లాయర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రాజ్ చౌహాన్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రైబల్ లాయర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. జూరీస్ అవార్డు గ్రహీత సాయి చక్రవర్తి, సామాజిక కార్యకర్త రమేష్ జలాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్స్ పై చిన్న చూపు చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత వర్గాల వారికి ప్రభుత్వం ప్రోత్సహించినట్లు ట్రైబల్స్ అడ్వోకెట్లను గుర్తించి జీపీ ఏజీపీ కౌన్సిల్స్‌లో అవకాశం కల్పించాలని అలాగే స్టైఫండ్ కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్రైబల్ లాయర్స్ జూనియర్ అడ్వకేట్ లకు 5000 రూపాయల స్టఫండ్ ఇవ్వాలని, మలక్‌పేట్ పీఎస్ పరిధిలో చనిపోయిన గిరిజన బిడ్డ ఇస్లావత్ శ్రావ్యకు రూ. 10 లక్షల ఎక్స్ గ్రెషియాను అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక మంలో ప్రధాన కార్యదర్శి మంగు లాల్ రాథోడ్, జాయింట్ కన్వీనర్ జ్యోతి ఓధన్, పునీత్ సింగ్ చౌహన్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరులకు నగదు బదిలీ ఎప్పటిలోగా అందిస్తారు



- రాష్ట్ర గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోలో పేర్కొన్న గొర్రెల కాపరులకు రూ.2 లక్షల నగదు బదిలీని ఎప్పటి లోగా అందిస్తారో ఈ శాసన సభ సమావేశాల వేదికగా చెప్పాలని రాష్ట్ర గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సమితి ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్‌లో గొల్ల కురుమలకు అవకాశం కల్పించాలని, రాష్ట్ర, జిల్లా నామినేట్ పదవుల్లో తమ జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలని, ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహిస్తూ, నూతనంగా ఏర్పడ్డ జిల్లాలకు యూనియన్లు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్సీడీసీ ద్వారా తీసుకున్న సుమారు రూ.100 కోట్ల రుణాలను మాఫీ చేయాలని, రూ.10 వేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జిల్లాకు ఒకటి మీట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని, బెడ్ పాలక్ బీమా యోజన పథకాన్ని పునరుద్ధరించాలని, గొర్రెల పెంపకందారుల 8 నుంచి 10వ తరగతి చదువుతున్న పిల్లలకు రూ.3,000 నుంచి 5,000 వేల వరకు స్కాలర్ షిప్‌గా అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు గుండబోయిన అయోధ్య యాదవ్, నాయకులు దేశబోయిన సూర్యనారా యణ యాదవ్, వెంకటయ్య యాదవ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల పక్షాన సీఐటీయూ'

నవతెలంగాణ - ధూల్ పేట్



కార్మికుల పక్షాన సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని సీఐటీయూ రాష్ట్ర మాజీ నాయకులు అబ్బాస్ అన్నారు. సీఐటీయూ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో చాంద్రాయణ గుట్ట జోన్‌లో ఇంటింటి మెంబర్షిప్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను పరిష్కరిం చడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యన్నారు. కార్మికుల కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఎం. మీనా, కోటయ్య, జంగయ్య, బాబార్ ఖాన్, చాంద్రాయణ గుట్ట నాయకులు ఎస్. కిషన్, ఎ. క్రిష్ణ, రాంకుమార్ పాల్గొన్నారు.

చిన్నారులలో అమోఘమైన ప్రతిభ దాగుంటుంది

- కేశవ కాన్సెప్ట్ హై స్కూల్ చైర్మెన్ పి రమేష్

నవతెలంగాణ-ముషీరాబాద్



చిన్నారులలో అమోఘమైనటువంటి ప్రతిభ దాగు ఉంటుందని దానిని వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేశవ కాన్సెప్ట్ హై స్కూల్ చైర్మన్ పి రమేష్ అన్నారు. శనివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేశవ కాన్సెప్ట్ హై స్కూల్ అన్యువల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలలో చిన్నారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలలో సీతాఫల్మండి కార్పొరేటర్ శమల హేమ, చైర్మన్ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో ఆరి తేరాలన్నారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అందుకు కేశవ కాన్సెప్ట్ స్కూల్ ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన ఉత్సవాలు

నవతెలంగాణ- ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట డివిజన్ పరిధిలో కాంగ్రెస్ ప్రజా పాలన ఉత్సవాలు సికింద్రాబాద్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టితే ఆ సంక్షోభం నుండి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలకు 700 మందికి చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, ఎస్. యాదగిరి, గంట రాజు సాగర్, డి.సందీప్ రాజ్, అమర్నాద్ గౌడ్, జలందర్ రెడ్డి, అనిల్, షకీల్ ఖాన్, వహిద్, ప్రభాకర్, హరీ, కోమరమ్మ జాఫర్ పాల్గొన్నారు.

జంపాల రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-ఓయూ



ఫణిగిరి గ్రామం నాగారం మండలం సూర్యాపేట జిల్లాకు చెందిన జంపాల రాజేష్ న్యాయ శాస్త్ర విభాగంలో " లీగల్ ఇష్యుస్ రిలేటింగ్ టు బ్యాక్వర్డ్ క్లాసెస్ ఇన్ ఇండియా : స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ రాష్ట్రం" ఆ అనే విషయంపై విశ్రాంత ఆచార్య రామారావు పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా బడుగు సామాజిక వర్గాలకు న్యాయం ఏ విధంగా అందించాలి అనే విషయంపై పరిశోధన గ్రంథం ఉపయోగపడుతుందని బీసీ పోరాట నాయకులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఈ పరిశోధన గ్రంథం ఒక మోడల్‌గా వివిధ రాష్ట్రాలకు ఉపయోగపడుతుందని ప్రశంసించారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిశోధనలు జంపాల రాజేష్ చేయాలని సామాజిక స్పృహ ఉన్న జంపాల రాజేష్ భవిష్యత్‌లో బహుజన సామాజిక వర్గాలకు సాహయ సహకారలందించాలని న్యాయ శాస్త్ర విభాగం చెందిన ప్రొఫెసర్లు సహచర రీసెర్చ్ స్కాలర్స్ కోరారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ

అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేయాలి



ఏఐఎస్ఎఫ్ ఓయూ కమిటీ

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే అసెంబ్లీ సమావేశాలలో నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కరోనా సంక్షోభంలో చిక్కుకున్న సమయంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానంపై పార్లమెంటోలో ఎటువంటి చర్చ చేయకుండా నియంతత్వంగా ఏకపక్ష నియంత్రత్వ వ్యవహరిస్తూ నూతన విద్యా విధానాన్ని ఆమోదం తెలిపి దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని అన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ఆర్ఎస్ఎస్ విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యా వ్యవస్థలో మతతత్వ పోకడలను, సామాజిక అసమానతలను, సాంఘిక దురాచారాలను పెంచి పోషించే విధంగా ఉందన్నారు. నూతన విద్యా విధానం ద్వారా ప్రభుత్వ విద్యను కార్పొరేటీకరణ గావిస్తూ రాజ్యాంగ రాజ్యాంగ పీఠికలోని మౌలిక సూత్రాలకు విరుద్ధంగా నూతన విద్యా విధానం ఉందని పేర్కొన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయకూడదని విజ్ఞప్తి చేశారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓయూ సహాయ కార్యదర్శి ఆరెకంటి సాయిభగత్, అశ్విన్, రాఘవేంద్ర, సంతోష్, మహేష్, సలీం పాల్గొన్నారు..

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి



దీపాంకర్ భట్టా చార్య

నవతెలంగాణ-బంజారా హిల్స్

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీనీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టా చార్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాజ్యాంగ రక్షణ, రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచడం కోసం జనవరి 26 వరకు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు రాజ్యాంగ రక్షణ కోసం రిపబ్లిక్ బలోపేతం కోసం అవగాహన ముఖ్యమని ప్రతి ఒక్కరూ ఈ అవగాహన సదస్సులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఫాసిస్టు పాలన కొనసాగుతుందనీ ఫాసిస్టు వ్యతిరేక పోరాటాలను తీవ్రతరం చేసి, అదానిని వెంటనే అరెస్టు చేసి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్కౌంటర్లను నిలిపివేయాలనీ ఏడవ వాగ్దానమైన ప్రజాస్వామ్యాన్ని అమలు చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని సూచించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య పాల్గొని మాట్లాడుతూ... 1925 లో మన దేశంలో ఆవిర్భావించిన భారత కమ్యూనిస్ట్ పార్టీ బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలను కొనసాగిస్తూ, అనన్య త్యాగాలు చేసింది చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ, పున్నప్ర వయాలార్, నక్సల్బరి, శ్రీకాకుళ మొదలగు రైతంగ ఉద్యమాలను మిలిటెంట్ కార్మిక పోరాటలను నిర్వహించిందని తెలిపారు. ఆ పోరాట వారసత్వాన్ని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కొనసాగిస్తుందని, మనం 2025 ను శత వార్షికోత్సవ సంవత్సరంగా పాటిస్తూ దేశ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ ఉద్యమ వారసత్వాన్ని స్ఫూర్తిని ప్రజలకు చాటి చెప్పాలని ఆయన అన్నారు. భారత ప్రజల ఆకాంక్షలకు, అభిలాషాలకు విరుద్ధంగా అదే 1925 సంవత్సరంలో పుట్టిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నేడు అధికారాన్ని చేజిక్కుంచుకొని దేశంలో ఫాసిస్ట్ పాలనను కొనసాగిస్తూ భారత రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగంగా మార్చాలనే కుట్రను కొనసాగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ కుట్రను భగ్నం చేసేందుకు ఫాసిస్ట్ వ్యతిరేక ఉద్యమాన్ని ఈసంవత్సరమంతా మరింత తీవ్రతరం చేయాల్సిన చారిత్రక కర్తవ్యం ఉందన్నారు. అమెరికా ప్రభుత్వం అదాని అతని అల్లునిపై అతి పెద్ద కుంభ కోణాన్ని ఆపాదిస్తూ.. అతని అల్లుడుపై అరెస్ట్ వారెంట్ జారిచేసినా పార్లమెంటులో మోడీ ప్రభుత్వం చర్చకు ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. నేడు ఈ ప్రజా పార్లమెంట్ అదాని ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరిపి అదానిని అరెస్టు చేయాలాని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి...

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏడో గ్యారెంటీ అయినా ప్రజాస్వామ్యాన్ని తెలంగాణలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్లను కొనసాగిస్తుందని, దీనిని వెంటనే నిలిపివేయాలని అన్నారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్కౌంటర్కు పాల్పడిందని, ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రతిపక్ష వామపక్ష పార్టీల చెందిన వారిని అరెస్టులు చేస్తున్నారని, నియంత లక్షణాలు బహిర్గతమవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల కరెంటు తప్ప మిగిలిన హామీలు అమలు చేయడం లేదనన్నారు. తెలంగాణలో మతతత్వశక్తుల ప్రమాదం పెరిగిందని, బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు అనేక కుట్రలకు పాల్పడుతుందని, దీనిని నిలువరించేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలని ఆయన అన్నారు. వామపక్ష ప్రత్యామ్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందుకు సీపీఐ (యమ్ యల్) లిబరేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పొలిట్ బ్యూరో సభ్యులు శంకర్, కేంద్ర కమిటీ సభ్యులు, తెలంగాణ ఇంచార్జ్ నైనాలశెట్టి మూర్తి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా పాల్గొన్నారు.

'బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ- ఓయూ



జనవరి 2025లో జరిగే జనగణనలో బీసీ కులగణను చేయాలని కేంద్రం హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బీసీ నేతలు, జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించినట్లుగా జాజుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని కానీ మెజార్టీగా ఉన్న బీసీలకు ఎందుకు ఏర్పాటు చేయటం లేదని ప్రశ్నించారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు తోనే కులాల సాంఘీక ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జనవరి 2025లో జరిగే జనగణనలో బీసీ కులగణను చేయాలని కోరారు .కులగణనతోనే కులాల యొక్క సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుస్తాయన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ యువజన సంఘం నాయకులు ఈడిగ శ్రీనివాస్ ఉన్నారు.

ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రాం

నవతెలంగాణ-ఓయూ

ఓయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెస్సీ కెమిస్ట్రీ 2024-26 బ్యాచ్ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్ విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన విద్యార్థులకు హృదయ పూర్వక స్వాగతం పలుకుతూ, విభాగంలోని అకాడమిక్ మరియు పరిశోధన రంగాల్లోని విశిష్టతలను పరిచయం చేస్తూ, అగ్రగామిత్వాన్ని సాధించడానికి వారికి ప్రేరణ కలిగించడం లక్ష్యంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పద్మశ్రీ ప్రొఫెసర్ ఎ. హరి, విద్యార్థి సమన్వయకర్త ప్రారంభించారు. హెడ్ ప్రొ. బి. మనోహర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ప్రొ. రామ చందర్, విద్యార్థులకు స్వాగతం పలికారు. విభాగం వారసత్వం, ప్రస్తుత పరిశోధన ప్రాజెక్టులు మరియు విజయాలను వివరించారు. డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిచయం చేశారు. మొదటి సెషన్‌ "ఆటిట్యూడ్ అండ్ ఆప్టిట్యూడ్ శక్తి" అనే అంశంపై మెదలి శ్రీనివాస్, మెదలి క్లాసెస్ డైరెక్టర్ ప్రసంగించారు. ఆయన సానుకూల దృక్పథం మరియు దృఢ సంకల్పం ముఖ్యత గురించి వివరిస్తూ గొప్ప సంకేతాలను అందించారు. రెండవ సెషన్‌"ఎంపవరింగ్ ఫార్మా ఫ్యూచర్స్: కెరీర్ అండ్ జాబ్స్" అనే అంశంపై కె. గిరి, ది ఫార్మా ట్రైనింగ్ సీఈఓ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో అవకాశాలు మరియు వృత్తి అభివృద్ధి పట్ల ఉపయోగకరమైన సలహాలు అందజేశారు.ఇన్టరాక్టివ్ సెషన్లు నిర్వహించగా విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ ఇండక్షన్ ప్రోగ్రామ్ నూతన విద్యార్థుల విద్యా ప్రయాణానికి శు భారంభంగా నిలిచింది.ఓయూ విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో మరో మెట్టుగా నిలిచిందన్నారు.



లష్కర్ జిల్లాకు సహకారాన్ని అందించాలి

అరవింద్ కుమార్ గౌడ్

నవతెలంగాణ- ఓయూ

లష్కర్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ కమిటీ సభ్యులు శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అయన నివాసంలో కలిసి సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిని జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతున్న విషయాన్ని ఆయనకు సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ వివరించారు. ఈ పార్లమెంట్‌లో అసెంబ్లీ కి ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు కూడా విజ్ఞాపన పత్రాలు సమర్పించామని, వారు ముఖ్య మంత్రికి లేఖలు రాసారని వివరించారు. బీజేపీ పార్టీ కూడా పార్టీ పరంగా మహంకాళి జిల్లాను ఏర్పాటు చేసిన విషయాన్ని పవన్ కుమార్ గౌడ్ కిషన్ రెడ్డికి వివరించారు. ఈ పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న మీరు కూడా ముఖ్యమంత్రికి లేఖ రాయాలని కోరడంతో సానుకూలంగా స్పందించారు. లష్కర్ జిల్లా ఏర్పాటు విషయంలో గత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తనకు విజ్ఞాపన అంధించిన విషయాన్ని ఈ సందర్భంగా కిషన్ రెడ్డ్ కమిటీ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి ప్రసాద్ గౌడ్, కమిటీ సభ్యులు బలరాజ్ యాదవ్, జగదీష్ గౌడ్, శైలందర్, అజీజ్ లు పాల్గొన్నారు.

చేనేతకారులను మరింత ప్రోత్సహించాలి

రష్మీ ఠాకూర్

నవతెలంగాణ - బంజారాహిల్స్





చేనేతకారుల ప్రోత్సాహానికి ఇండియన్ సిల్క్ గ్యాలరీ చేస్తున్న సేవలు అభినందనీయమని, నాణ్యమైన వస్త్రాలకు చిరునామా ఇండియన్ సిల్క్ గ్యాలరీ అని ఇండియన్ హ్యాండ్లూమ్ అంబాసిడర్, మాజీ మిస్ ఏషియా రష్మీ ఠాకూర్ అన్నారు. శనివారం బంజారా హిల్స్‌లోని శ్రీనగర్ కాలనీ సత్యసాయినిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట నిర్వహిస్తున్న సిల్క్ ఎగ్జిబిషన్‌కు సంబంధించి ఫ్యాషన్ షోను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రష్మీఠాకూర్ హాజరై మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించాలని, ఇండియన్ సిల్క్గ్యాలరీలోని చీరలు సరికొత్తగా ఉంటాయని, నగరఫ్యాషన్ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటుందన్నారు. మోడల్స్, గృహిణులు ఇండియన్ సిల్క్ గ్యాలరీలోని అరుదైన, అందమైన రంగురంగుల చీరలను ధరించి హెుయలు పోయారు. ప్రత్యేకమైన పటోల, బెనారస్, గద్వాల, పోచంపల్లి, గుజరాతీ, కొల్కటా, చెందేరీ, ఇక్కత్, వెంకటగిరి చీరలు ఈ ఎగ్జిబిషన్‌లో కనువిందుచేయనున్నాయి. చేనేతకారులకు చేయూతను అందిస్తూ వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరువ చేస్తూ వారధిగా నిలుస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలనీ ఎండీ శ్రీనివాసరావు కృషిని ప్రశంశనియమని హ్యాండ్లూమ్ క్యురేటర్ శ్రీదేవి నిరుప్ అన్నారు. ఈ సిల్క్ ఎగ్జిబిషన్ 8 నుండి 15వరకు కొనసాగనుందని తెలిపారు.

ప్రజా పాలన

విద్యార్థి విజయోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- ఓయూ

ఓయూ జేఏసీ, టీజీ జేఏసీ, మరియు టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం గడిచిన సందర్భంగా పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు సంవత్సరములోపే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయడం కోసం యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్ట్స్ కాలేజ్ ఎదుట డిసెంబర్ 29న ప్రజా పాలన విద్యార్థి విజయోత్సవ భారీ సభను విజయవంతం చేయాలని శనివారం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సభ నిర్వాహకులు ఓయూ జేఏసీ, టీజీ జేఏసీ, టీపీసీసీ నాయకులు కొప్పుల ప్రతాప్ రెడ్డి, మండ్ల రవి, పూసల రమేష్, ఊట్కూరి లెనిన్, పల్లా ఆంజనేయులు గౌడ్, సంజీవ రెడ్డి, బిక్షపతి నాయక్, జానకిరామ్, శ్రీనివాస్ , విజయ్, మల్లేష్ నాయక్ మౌనిక, దివ్య, కృష్ణవేణి, అనూష పాల్గొన్నారు.

'అంబేద్కర్ స్ఫూర్తితో ఉత్తరాధిపత్యంపై యుద్ధం మొదలైంది'

నవతెలంగాణ- ఓయూ

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉత్తరాధిపత్యంపై యుద్ధం మొదలైందని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మెన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. శనివారం ఉత్తరాది ఆధిపత్యం దక్షిణాది ఉద్యమం ఎందుకు అనే అంశం ఓయూ దూరవిద్య కేంద్రం మినీ సెమినార్ హాల్ ఓయూ లో డేటా సైంటిస్ట్ సౌత్ vs నార్త్ పుస్తక నిలకంఠన్ ఆర్ఎస్ రచించిన పుస్తక సమీక్షపై ఆయన మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడిచినా హైదరాబాద్ దేశ రెండో రాజధానిగా చేయలేదని సుప్రీమ్ కోర్టు బెంచ్ ఏర్పాటు చేయలేదని, దక్షిణాదికి ప్రత్యేక రిక్రూట్మెంట్ బోర్డు అభివృద్ధి మండలి ద్రావిడ భాషల అభివృద్ధి కేంద్రం పార్లమెంట్ భవనం ఏర్పాటు చేయలేదని, ఏపీ విభజన హామీలు నెరవేర్చలేదని, 2026లో జరిగే డిలిమిటేషన్ తర్వాత 30 ఎంపీ స్థానాలు కోల్పోయి 100 సీట్లకు పరిమితం అయితే దక్షిణాది ఆస్తిసత్వం కోల్పోతుందని ఆయన విమర్శించారు. పుస్తక రచయిత ఆర్.ఎస్. నిలకంఠన్ మాట్లాడుతూ. కుటుంబ నియంత్రణ పాటించి అధిక పన్నులు కడుతున్నందుకా డాకసినాదికి ఈ శిక్షనా అని అయన విమర్శించారు. ఈ కార్యక్రమం లో దక్షిణ భారత దళిత మేధావుల ఫోరమ్ కోర్డినేటర్ డాక్టర్ ఎంఫ్ గోపీనాథ్, కర్ణాటక నుండి ద్రావిడ మూవ్మెంట్ నాయకులు అభి గౌడ బృందం ఏపీ నుండి నల్లా నాయకులు సుందర్ రాజ్ బృందం బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్ ఓయూ జాక్ నాయకులు కొత్తపల్లి తిరుపతి, డీజేఏసీ స్టేటజిస్ట్ పవన్ డిజాక్ నాయకులు బోయ శంకర్ సుంకే సంపత్ బీసీ ఎస్సీ ,ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.



కాలేజీ స్థాయి బంగారు భవిష్యత్‌కు కీలకం

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

కాలేజీ స్థాయి బంగారు భవిష్యత్‌కు కీలకం అనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శనివారం సికింద్రాబాద్ ప్యాట్నీలోని SVIT కాలేజీ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్‌లు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీ దశలో తీసుకొనే నిర్ణయాలు, కృషి మిమ్మల్ని ఎంతో ప్రయోజకులను చేస్తుందని, మీ కుటుంబాలను ఎంతో సంతోషంగా ఉంచుతుందని చెప్పారు. మీ తల్లిదండ్రుల కలలను నెరవేర్చే బాధ్యత మీపై ఉందనే విషయాన్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. 1862 సంవత్సరంలో స్కూల్‌తో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మహబూబ్ విద్యా సంస్థలు అంచెలంచెలుగా అభివృద్ధిని సాధిస్తూ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ వరకు ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కాలేజీలో ఒక్క హైదరాబాద్, సికింద్రాబాద్‌కు చెందిన వారే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా విద్యను అభ్యసించిన వారిలో ఉన్నారన్నారు. ఇక్కడ విద్యను అభ్యసించిన వారిలో అనేకమంది ఉన్నత స్థానాలలో ఉన్నారని, వేలాదిమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కాలేజీ యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు. ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్ ను అందిస్తున్న కాలేజీ అభివృద్ధికి, ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తర్వాత కాలేజీ యాజమాన్యం శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, కాలేజీ ప్రెసిడెంట్ PL శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఈశ్వర్, డైరెక్టర్ సునీల్ కుమార్, పద్మారావు, వినోద్, కాశీరత్నం, మురళి, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మరో గురవాయణం పుస్తకావిష్కరణ

- మానవీయ సంబంధాలు, సమాజం గురించి ఆలోచింపజేసే విధంగా మరో గురవాయణం పుస్తకం
- ఇది నా ఆత్మ కథ కాదు - నా అనుభవాల సంకలనం : డాక్టర్ గురవారెడ్డి



నవతెలంగాణ- బేగంపేట్

హ్యాపీనెస్...సంతోషాన్ని మించిన వరం ఇంకొకటి లేదు అలాంటి సంతోషాన్ని ఎంతమంది వారు రోజువారి జీవితంలో పొందగలుగుతున్నారని చూస్తే హ్యాపీనెస్ ఇండెక్స్ లో ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశం 126వ స్థానంలో ఉంది. మానవ సంబంధాలు దెబ్బ తినడమే ఇందుకు కారణం ఇలాంటి పరిస్థితుల్లో మానవీయ సంబంధాలు, కుటుంబం, సమాజం, గురించి ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసే విధంగా మరోసారి మన ముందుకు తీసుకువచ్చిన "మరో గురవాయణం" పుస్తకం ప్రతి ఒక్కరూ తప్పక చదవాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవి గురవారెడ్డి రచించిన మరో గురవాయణం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శాంతా వసంత ట్రస్ట్ వర ప్రసాద్ రెడ్డి, కిమ్స్ హాస్పిటల్స్ సిఎండి డాక్టర్ బి. భాస్కరరావు, యండమూరి వీరేంద్రనాథ్, గురువారెడ్డి సతీమణి డాక్టర్ భవానీలతో కలిసి మరో గురవాయణం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ మరో గురవాయణం అనేది నా ఆత్మకథ కాదు, నా అనుభవాల సంకలనం అని, 2011లో మొదటి ప్రచురణతో గురువాయణం మొదటి సంచిక ఆరుసార్లు ముద్రించి 18 వేల కాపీలను అందరికీ ఉచితంగా అందజేశామని, ఇప్పుడు మరో గురవాయణంలో నా జీవితంలో అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తులు, నా చిన్ననాటి జ్ఞాపకాలు, నేను చదివిన, మెలిగిన, నా ప్రయాణంలో నా వెన్నంటు ఉండి నడిపించిన వారు, నాకు నిత్యం సాయం చేసే సవచర్లను గుర్తు చేసుకుంటూ నాకు నచ్చిన రచయితల రచనలు ఇందులో పొందుపరిచినట్లు తెలిపారు. మరో సంవత్సరంలో మూడవ గురవాయణం తీసుకువస్తానని గురవారెడ్డి తెలిపారు. ఈ పుస్తకాన్ని చదివితే మన జీవితంలో గడిచిన బాల్యాన్ని ఒకసారి గుర్తు చేసుకోవచ్చుని, కాఫీ టేబుల్ బుక్ లాగా ఎలాంటి శైలి లేకుండా సాఫీగా సాగిపోయేలా రాసిన పుస్తకాన్ని అందరూ చదవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు తెలిపారు. నాటి జ్ఞాపకం కళ్ళల్లో మెదులుతుంటే - నేను నింగికెగిసిన గాలిపటం నేలకు దిగినట్టే అంటూ గజల్ శ్రీనివాస్, కనని బిడ్డ కడుపులో బాధపడే విషయాలను మరో మరో గురువాయణంలో అద్భుతంగా రాశారని సుద్దాల అశోక్ తేజ, డాక్టర్ గురువారెడ్డిని చూసి ప్రతి డాక్టర్ నేర్చుకోవాలని పదేపదే నేను డాక్టర్లకు సూచిస్తుంటానని కిమ్స్ హాస్పిటల్స్ సిఎండి డాక్టర్ భాస్కర్ రావులు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గంగరాజు గున్నం, నటుడు బాల ఆదిత్య, హాస్యనటుడు గుండు సుదర్శన్, జెడీ లక్ష్మీనారాయణ, మృణాళిని, డైరెక్టర్ మోహన్ కృష్ణ ఇంద్ర గంటిలతో పాటు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ వైద్యులు, గురవారెడ్డి కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

నా చావుకు కారణం 'బీఆర్ఎస్ నాయకులు'



సెల్ఫీ వీడియో పెట్టి చనిపోయిన శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ - జూబ్లీహిల్స్



బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని, బోరబండ డివిజన్ సాయి బాబా నగర్ బస్తీ నివాసి ఎరుకల శ్రీనివాస్ గౌడ్(50) శనివారం ఆత్మచేసుకున్నాడు. అయితే మృతుడు శ్రీనివాస్ గౌడ్ తన చావుకు బీఆర్ఎస్ నాయకులు రాజు, ప్రశాంత్, సాయి చరణ్ వేధింపులే కారణమని సెల్ఫీ వీడియో పెట్టి తన ఇంటిలో ఉరి వేసుకోవడం జరిగింది. గమనించిన బంధువులు వెంటనే మాదాపూర్‌లోని శ్రావణి హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్, స్తానిక కార్పొరేటర్ మరియు మాజీ డిప్యూటీ మేయర్ హుటాహుటిన మాదాపూర్ లోని శ్రావణి హాస్పిటల్‌కు చేరుకుని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, శ్రీనివాస్ గౌడ్ మరణానికి కారణమైన వారిని మరియు వారి వెనుక ఉన్న నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుంది అన్నారు. అనంతరం మృతుడు శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి కార్పొరేటర్లు మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్, మరియు రహమత్ నగర్ కార్పొరేటర్ సీ ఎస్ రెడ్డితో కలిసి వెళ్లి బోరబండ ఇన్‌స్పెక్టర్ వీరశేఖరకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా దోషులకు కఠినంగా శిక్షలు పడేలా కేసు దర్యాప్తు చేయాలని కోరారు. అనంతరం బాబా ఫసియుద్దీన్ మాట్లడుతూ, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో ఫోన్ ద్వారా మాట్లాడించడం జరిగిందన్నారు. చనిపోయిన శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి భరొసా కల్పించారన్నారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేశామని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బోరబండ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్ తెలిపారు.

నవతెలంగాణ-బేగంపేట్




శ్రీ సుబ్రహ్మణ్య షష్టి పర్వదినం సందర్భంగా మారేడ్‌పల్లిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు నాగదేవత ఆలయాన్ని ఎమ్మెల్యే శ్రీ గణేష్ దర్శించుకున్నారు. శనివారం ఆలయంలో జరిగిన స్వామి వారి అలంకరణ, అభిషేకం, యాగం మరియు కళ్యాణం (వల్లీ సేవ) లో పాల్గొన్నారు. ఆ తరువాత నాగేదేవత ఆలయాన్ని కూడా సందర్శించుకొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.


ఎవరికో ఏవో చెప్పాలని ఆమె అక్షరాలు రాయడంలేదు. కుటుంబంలో, సమాజంలో ఒత్తిడిని అధిగమించడం కోసం కలం, కాగితం పట్టుకున్నారు. ఒంటరిగా ఆవేదన చెందుతున్న సమయంలో అక్షరాలే ఆమెకు ఆప్తమిత్రులై అక్కున చేర్చుకున్నాయి. అప్పటి వరకు పుట్టిల్లు, అత్తిల్లే ప్రపంచంగా బతికిన ఆమెకు ఆ అక్షరాలే మరో ప్రపంచాన్ని చూపించాయి. స్త్రీ సమానత్వం కోసం ఆ అక్షరాలనే ఆయుధంగా మలుచుకున్నారు. సాహిత్య రంగంలో ఓ ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమే జ్వలితగా ప్రపంచానికి పరిచయమైన విజయ కుమారి. ఆమెతో మానవి






అక్షరాలే నా ఆప్తమిత్రులు







మాది గార్ల మండలం, కిష్టాపురం. ఇది చిన్న లంబాడి తండ. ఐదో తరగతి వరకు మాత్రమే ఉండేది. నాన్న బ్రహ్మయ్య, వడ్రంగిపని చేసేవారు. తత్వాలు, జానపదాలు బాగా పాడేవారు. చదవంటే ఆయనకు చాలా ఇష్టం. ఖమ్మం వెళ్ళినప్పుడు కథల పుస్తకాలు తీసుకొచ్చి మాతో చదివించేవారు. మేము ముగ్గురం పిల్లలం. నేను, అక్క, తమ్ముడు. మమ్మల్ని చదివించాలని నాన్న కోరిక. 'పేద కుటుంబం కావడంతో అమ్మ మాత్రం పనికి వెళితే డబ్బులొస్తాయి కదా, ఆడపిల్లలకు ఇంట్లో పనులు నేర్పాలి కదా' అంటుండేది. అందుకే మా అమ్మ మాకు ఎక్కడ పని చెప్తుందో అని కాపలా కూర్చునేవాడు. మా ఇంటి పక్కన ఓ ప్రభుత్వ టీచర్ ఉండేవారు. ఆమె కోసం పంచాయితీ లైబ్రరీ నుండి నవలలు తెచ్చి ఇచ్చేదాన్ని. అప్పుడు నేను ఏడో తరగతిలో ఉన్నాను. ఆ పుస్తకాలు నేను కూడా చదివేదాన్ని. నవలలు చదివితే ఆడపిల్లలు పాడైపోతారని నాన్న భయం. అందుకే దొంగతనంగా చదివేదాన్ని. మా అక్కకు ఇంటర్లో, నేను పదోతరగతి పరీక్షలు రాసిన వెంటనే పెండ్లి చేశారు. మా అక్క భర్త సీపీఐ పార్టీలో పని చేసేవారు. ఆయన అక్కను ప్రోత్సహించి చదివించారు. నాకు అలాంటి ప్రోత్సాహం లేదు. నేనే స్వయంగా చదువుకోవా లనుకున్నా. 1975లో మా పెండ్లయింది. చిన్న పిల్లల్ని తీసుకొని ఇద్దరం హైదరాబాద్ వచ్చేశాం.

ఒత్తిడి మర్చిపోవడానికి

ఆయన చిన్న ఉద్యోగం చేసేవారు. ఆదాయం సరిపోక నేను ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా చేరాను. నెలకు 60 రూపాయలు వచ్చేవి. పదోతరగతి ఫెయిల్ కావడం వల్ల తక్కువ జీతం ఇచ్చేవారు. చదువుకుంటే మంచి జీతం వస్తుందని 1987లో ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, 90లో పీజీ చేసి తెలుగుపండిట్ ట్రైనింగ్ చేశా. కుటుంబం చూసుకుంటూ, ప్రైవేట్ స్కూల్లో ఉద్యోగం చేస్తూ, ట్యూషన్లు చెప్పుకుంటూ చదువు పూర్తి చేశా. తీవ్ర ఒత్తిడికి గురయ్యేదాన్ని. ప్రైవేట్ పాఠశాలల్లో పని చేసేటప్పుడు ఒత్తిడి మరింత పెరిగింది. ఈ ఒత్తిడిని మర్చిపోవడానికి 1982లో రాయడం మొదలుపెట్టాను. అన్నీ డైరీలో రాసిపెట్టుకునేదాన్ని. అప్పట్లో ప్రచురణకు పంపించాలని తెలియదు.

ప్రపంచాన్ని తెలుసుకున్నా...

చాలా ఏండ్లు ప్రయత్నించినా ప్రభుత్వం ఉద్యోగం రాలేదు. దాంతో ఎల్ఎల్‌బీ కూడా చేశాను. చివరకు 1995లో సత్తుపల్లిలో తెలుగు పండిట్‌గా పోస్టింగ్ వచ్చింది. అక్కడ మూడేండ్లు పని చేసి కొత్తగూడెం, రామవరం వచ్చాను. అక్కడే 12 ఏండ్లు పని చేశాను. పిల్లల చదువుల కోసం ఆయన హైదరాబాద్‌లో ఉంటే నేను ఒంటరిగా అక్కడ ఉండేదాన్ని. అక్కడే ప్రపంచం అంటే ఏమిటో తెలుసుకున్నా. స్కూల్లో పెద్ద లైబ్రరీ ఉండేది. పదో తరగతిలో చదివిన నవలలన్నీ మళ్లీ అక్కడ చదివాను. రంగనాయకమ్మకు అభిమానిని. ఆమె పుస్తకాలన్నీ చదివేదాన్ని. అలాగే ఎమ్మెస్సీ సైకాలజీ, ఎమ్.ఎడ్ కూడా చేశాను. ఓ క్లబ్‌లో చేరాను. క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది కవిసమ్మేళనం నిర్వహించాము. రచయితలతో పరిచయాలు వచ్చాయి. సైకాలజీ చేయడం వల్ల పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ కూడా నడిపించాను. మహిళలకు సరైన విద్య లేక, ఆదాయం లేక అనేక సమస్యలు ఎదుర్కోవడం గమనించాను. ఇవన్నీ చూసిన తర్వాత స్త్రీవాద సాహిత్యం వైపు దృష్టి మళ్ళింది. నిరంతరం రాయడం మొదలుపెట్టాను.

జ్వలితగా మారాను

నా మొదటి కవితలు నాయన, వివిధ పత్రికల్లో అచ్చయ్యాయి. దెంచనాల విజయ కుమారి పేరుతో వస్తే 'పుట్టింటి పేరు ఎలా పెట్టుకుంటావు' అనే అంశం ముందుకు వచ్చింది. మా వారు కూడా 'ఎందుకు ఇలా రాస్తున్నావు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా రాయకూడదంటా' అంటూ బెదిరించారు. ఈ గోలంతా ఎందుకని 'జ్వలిత' అని కలం పేరు పెట్టుకున్నా. అప్పటి నుండి ప్రపంచానికి జ్వలితగా పరిచయమయ్యాను. 2007లో 'కాలాన్ని జయిస్తూ నేను' కవితా సంపుటి తీసుకొచ్చా. అదే ఏడాది 'పరివ్యాప్త' పేరుతో స్త్రీవాద సంకలం తీసుకొచ్చా. ఇంటర్ నేషనల్ రైటర్స్ క్లబ్ ద్వారా ఆగ్రా కూడా వెళ్లాను. 2008లో 'సుదీర్ఘ హత్య' ప్రచురించాను. ఇది ఇంగ్లీష్‌లోకి కూడా అనువాదం అయ్యింది. అదే సమయంలో రుంజ సంస్థకు అధ్యక్షురాలిగా పని చేశా. తెలంగాణ ఉద్యమం పెద్ద ఎత్తున జరుగుతున్న సమయంలో అమృతలత, రాజీవ గార్లతో కలిసి 'గాయాలే గేయాలు' సంకలనం తీసుకొచ్చాము.

ఉద్యమాల్లో భాగమై

కొంత కాలానికి కథలు రాయాలనే ఆలోచన వచ్చింది. నా మొదటి కథ భూమిక పోటీలకు పంపితే తృతీయ బహుమతి వచ్చింది. అలా నేను రాసిన కథలతో 'ఆత్మాన్వేషణ' సంపుటి తీసుకొచ్చా. 'అగ్నిలిపి' తెలంగాణ ఉద్యమ కవిత్వం, 'రుంజ' విశ్వకర్మల సంకలనం, 2016లో 'ఖమ్మం కథలు' పుస్తకాలకు సంపాదకత్వం వహించా. 'అక్షర పుష్పాలు-భావ సౌరభాలు' పేరుతో స్కూలు పిల్లలు రాసిన కథలు, కవితలను కూడా ఓ సంకలనంగా తీసుకొచ్చాను. నా సాహిత్య వ్యాసాలతో ఓ పుస్తకం తీసుకొచ్చాను. 2017లో రిటైర్ అయ్యేముందు నా గురించి పత్రికల్లో వచ్చిన వ్యాసాలన్నీ కలిసి 'ఓరు' ముద్రించాను. జాగృతి ఆధ్వరంలో వచ్చిన 'పూల సింగిడికి' సహసంపాదకత్వం వహించాను. సాహిత్య కార్యక్రమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో, బీసీ ఉద్యమంలో కూడా పని చేశాను. 2019లో రూపాంతం, సంగడి ముంత అనే పుస్తకాలు తీసుకొచ్చాను.

బహుళ లక్ష్యం

రిటైర్‌మెంట్ తర్వాత జేడీ పబ్లికేషన్ పెట్టాను. కరోనా సమయంలో మహిళా రచయితల అనుభవాలతో 'అవలోకనం' పేరుతో కరోనా డైరీ తీసుకొచ్చాను. అలాగే లేఖలు, గల్పికా తరువు సంకలనాలు తీసుకొచ్చాను. 139 మంది వృత్తిదారుల కథలతో మల్లెసాల తీసుకొచ్చాను. తర్వాత 'సంఘటిత' స్త్రీవాద సంకలనం తీసుకొచ్చాను. ఇది కన్నడలోకి అనువాదమవుతుంది. రెండు అనువాదాలు కూడా చేశాను. ఎర్రరంగు బురద అనే మరో పుస్తకం తీసుకొచ్చాను. కొన్ని ప్రత్యేక పరిస్థితుల మధ్య బహుజన స్త్రీల కోసం బహుళ పేరుతో ఓ పత్రిక ప్రారంభించాను. బహుజన మహిళలు అభివృద్ధి చెందాలంటే అన్ని వర్గాల సహకారం చాలా అవసరం. అదే దీని లక్ష్యం.

అక్షరాలు ప్రేమను నేర్పాలి

మహిళలు చాలా మంది రాస్తున్నారు. అయితే వ్యక్తిగతం కోసం రాసుకుంటే ప్రయోజనముండదు. మన అక్షరాలు సమాజానికి ఉపయోగపడాలి. రచనలు సమాజానికి అద్దం పట్టాలి. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, సమస్యల పరిష్కారానికి ఓ మార్గంగా ఉండాలి. మనిషి మనిషిలా బతికేలా రచనలు రావాలి. ప్రేమ మాత్రమే ప్రపంచాన్ని నిలబెడుతుంది. కనుక అక్షరం కానీ, రచన కానీ రేపటి తరానికి ప్రేమను మాత్రమే నేర్పాలి. సమస్యలపై పోరాడే మటిమను ఇవ్వాలి. నా వరకు ఆత్మీయులు, ఆప్తులు, బంధువులు అన్నీ అక్షరాలే. భవిష్యత్‌లో నా ఆత్మకథ రాయాలనుకుంటున్నాను. అలాగే రెండు నవలలు రాయాల్సి ఉంది. పత్రికను రాబోయే కాలంలో ప్రింటింగ్‌లో తీసుకురావాలి, మంత్లీ చేయాలి. నా అనంతరం కూడా పత్రికకు వారసులు తయారు చేసుకోవాలి.

- సలీమ

వారికి భరోసా ఇస్తే...

వేణు గీతికకు ప్రేమతో...

నాన్న.. ఏం చేస్తున్నావు? ఎలా ఉన్నావు? ఇవ్వాళ ఆదివారం కదా ఎక్కడికైనా ఫ్రెండ్స్‌తో వెళ్తున్నావా? కన్నా నీకో అత్యంత ముఖ్యమైన విషయం చెప్తునా.. నిన్న మన ఇంటికి ఓ అమ్మాయి వచ్చింది. పెళ్లి అయ్యింది. చిన్న వయసు కాబట్టి అమ్మాయి అన్నాను. నేను ఎవరో తనకు తెలియక పోయినా, నా గురించి ఎవరో చెప్పారట వెతుక్కుంటూ మన ఇంటికి వచ్చింది. ఆ అమ్మాయి ఎందుకు వచ్చిందో చాలా సేపు చెప్పలేదు. నెమ్మదిగా మాటలు కలుపుతూ వివరాలు అడిగాను. ఏడవటం మొదలు పెట్టింది.

కొంచెం ధైర్యం చెప్పిన తర్వాత అప్పుడు చెప్తోంది.. 'ఏమిటో అంటీ చాలా ఒంటరిగా అనిపిస్తోంది. నాకు ఎవరు

అమ్మ లేఖ



లేరనిపిస్తోంది. ఈ నరకం భరించలేకపోతున్నాను' అంది. చిన్న తనం నుండి తన జీవితంలో జరిగిన వన్నీ అడిగాను. చిన్నప్పుడు వాళ్ళ అమ్మా నాన్న తన చెల్లికి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చేవారట. అన్న దమ్ములు అంతే ఆట. తనను పట్టించుకోరంట. ఒంటరిగా అనిపించి ఒక్కోసారి చనిపోవాలనుకునేదంట. డిగ్రీ పూర్తి చేయగానే పెళ్లి చేశారు. అత్తగారి ఇంట్లో సమస్యలు. భర్త సహకారం లేదు. అక్కడా ఒంటరితనమే. నేను తనకు చాలా ధైర్యం చెప్పాను. ఎన్నో ఉదాహరణలు చెప్పాను. అప్పుడు అన్నది 'ఆంటి నా మనసు కొంచం సేద తీరింది. మీకు అప్పుడప్పుడు ఫోన్ చేయవచ్చా, కలవొచ్చా అని అడిగింది. ఏదైనా పర్వాలేదు అని చెప్పాను.

నాన్న.. ఇదంతా ఎందుకు చెప్తున్నా అంటే, ఒంటరితనం మనిషికి అతిపెద్ద శత్రువు. అలాంటి సమయంలో స్నేహితులు, శ్రేయోభిలాషులు కావాలి. సాధారణంగా ఇటువంటి వాళ్ల మోసపోయే అవకాశాలు ఎక్కువ. వీళ్ల బలహీనత ఎదుటివారికి అవకాశంగా మారుతుంది. అందుకే ఇటువంటి వారు ఎదురైనప్పుడు జీవితంపై ఆశ కల్పించాలి. ఎవరూ లేకపోయినా నీకు నువ్వుగా బతకాలని చెప్పాలి. నీకోసం ఒకరు ఉండటం కాదు, పదిమంది కోసం నువ్వు ఉండాలి. మనసుకు నచ్చిన పనులు చేసుకుంటూ, ఇష్టమైన రంగంలో రాణించటానికి కృషి చేసి ఆదర్శంగా నిలవాలని చెప్పాలి. ఇటువంటి వారు భవిష్యత్తులో నీకు ఎదురు కావొచ్చు. ధైర్యం చెప్పి, జీవితం మీద ఆశ కల్పించు. ఒక మనిషి జీవితాన్ని నిలిపిన ఆనందం మాటల్లో చెప్పలేము. తప్పకుండా ఇటువంటి వారికి నీ వంతు సహాయం చేస్తావని, వారికి అవసరమైన ప్పుడల్లా అండగా ఉంటావని ఆసిస్తూ..



ప్రేమతో అమ్మ
- పాలపర్తి సంధ్యారాణి

చెరువులోకి దూసుకెళ్లిన కారు

(మొదటిపేజీ తరువాయి)

ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన వంశీ(23), విగ్నేష్(21), బాలు (19), వినయ్(21), హర్ష (21) స్నేహితులు. శుక్రవారం అర్ధరాత్రి కారులో ఇంటి నుంచి బయల్దేరి మద్యం తాగారు. తెల్లవారుజామున ఈత కల్లు కోసం భూదాన్‌పోచంపల్లికి వచ్చారు. అయితే, భోజనం చేసేందుకు వెతకగా దొరక్కపోవడంతో మళ్లీ రంగారెడ్డి జిల్లా కొత్తగూడెంకు వెళ్లారు. టిఫిన్ చేద్దామనుకున్నా సమీపంలో లేకపోవడంతో.. వారిలో ఒకరు ఈత కల్లు తాగి వద్దామనడంతో మళ్లీ పోచంపల్లికి వైపు బయలుదేరారు. మార్గమధ్యలో జలాల్‌పురం గ్రామ చెరువు కట్టపై కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. కారు నీటిలో మునిగిపోవడంతో.. బయటకు రాలేక శ్వాస ఆడక ఐదుగురు మృతిచెందారు. మెడబోయిన మణికంఠ కారు అద్దాన్ని పగులగొట్టి బయటపడ్డాడు. మృతదేహాలను భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామస్తుల ధర్నా

పోచంపల్లి- కొత్తగూడెం రహదారి నిత్యం రద్దీగా ఉంటోందని, కనీసం మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు ఆవేదన వ్యక్తం చేశారు. జలాల్‌పురం చెరువు కట్టపై రక్షణ గోడ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ రూరల్ సీఐ రాములు, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి గ్రామస్తులకు సర్దుచెప్పి ధర్నాను విరమింపజేశారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి



(మొదటిపేజీ తరువాయి)

ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్టుమెంట్ ఆఫ్ ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులున్నారు.

అందర్నీ గౌరవించుకుంటాం : పొన్నం

కేసీఆర్‌ను కలిసిన అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ... రాజకీయాలు వేరు, వ్యక్తిగతంగా నేతల్ని ఆహ్వానించటం వేరని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను కలిసిన సమయంలో విగ్రహ ఏర్పాటుపై ఎలాంటి చర్చా జరగలేదన్నారు. ప్రభుత్వ పక్షాన అందర్నీ గౌరవించుకుంటామని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడైన కేసీఆర్‌ను హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో తాను ఆహ్వానించానని చెప్పారు. భోజన సమయంలో ఫామ్‌హౌస్‌కు వచ్చాం, ఆయనతో కలిసి భోజనం చేశామని తెలిపారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానం

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రావాలంటూ పొన్నం ప్రభాకర్... కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని దిల్‌కుశ్ అతిథి గృహంలో ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

దార్శనికుడు ఏచూరి

(మొదటిపేజీ తరువాయి)

చేసిన కొన్ని నెలల తర్వాత 1993 మార్చిలో హిందూ రాష్ట్ర అంటే ఏమిటనే అంశంపై ఏచూరి పుస్తకాన్ని రాశారు. రామ మందిర ఉద్యమానికి, బాబ్రీ మసీదు విధ్వంసానికి కారణమైన శక్తి ఏమిటో అర్థం చేసుకునేందుకు ఏచూరి తీవ్ర ప్రయత్నం చేశారు. అది ఆర్ఎస్ఎస్‌యే. అధికారాన్ని చేజిక్కించుకునేందుకు బాబ్రీ విధ్వంసంతోనే హిందూత్వ శక్తులు చెలరేగిపోయారని ఆయన అర్థం చేసుకున్నారు' అని చెప్పారు. సైన్స్‌పై ఏచూరి అవగాహనను కరత్ కొనియాడుతూ 'ఆయన సైన్స్‌ను అర్థం చేసుకున్న తీరు నన్ను ఆశ్చర్యపరచింది. ఎందుకంటే ఏచూరి ఆర్థిక శాస్త్ర విద్యార్థి' అని అన్నారు.

శాఖాహార భోజనం ప్రియం

న్యూఢిల్లీ: శాఖాహారం భోజనం మరింత ప్రియం అయ్యింది. కూరగాయల ధరలు అమాంతం ఎగిసిపడటంతో గడిచిన నవంబర్ నెలలో శాఖాహార భోజనం ప్లేట్ 'వెజ్ థాలీ' వ్యయం 7 శాతం పెరిగిందని క్రిసిల్ రీసెర్చ్ వెల్లడించింది. ముఖ్యంగా టమాట, ఆలు ధరలు పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. మొత్తం భోజనంలో వీటి వాటా 26 శాతంగా ఉంది. మరోవైపు చికెన్ రేట్లు పెరగడం వల్ల మాంసాహార ప్లేట్ ధర కూడా పెరిగింది. మాంసాహారం ప్లేట్ ధర 2 శాతం పెరిగి రూ.61.5గా నమోదయ్యింది. 2023 ఇదే నెలలో రూ.60.4గా చోటు చేసుకుంది. ఈ ఏడాది నవంబర్‌లో వెజ్ థాలీ వ్యయం 7 శాతం పెరిగి రూ.32.7కు చేరింది. గతేడాది ఇదే నెలలో రోటీ, కూరగాయలు, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్‌లతో కూడిన వెజ్ థాలీ ధర రూ.30.5గా ఉంది.

గడిచిన నెలలో టమాట ధరలు 35 శాతం పెరిగి కిలో ధర రూ.53కి చేరింది. 2023 ఇదే నెలలో కిలో ధర రూ.40గా ఉంది. క్రితం నవంబర్‌లో ఆలు ధరలు 50 శాతం ఎగిసి కిలోకు రూ.37గా నమోదయ్యాయి. 2023 ఇదే నెలలో రూ.25కే కిలో లభించాయి. పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లో ఆలు దిగుబడి తగ్గిపోవడమే ప్రధాన కారణమని క్రిసిల్ పేర్కొంది. బంగాళాదుంప సరఫరాలో 20 శాతం తగ్గుదల చోటు చేసుకుందని పేర్కొంది. ఏడాదికేడాదితో పోల్చితే పప్పుల ధరలు కూడా 10 శాతం పెరిగాయి. వంట నూనెల ధరలు 13 శాతం ఎగిశాయి. అధిక దిగుమతి సుంకాలు, పండుగలు, వివాహాల నుంచి సీజనల్ డిమాండ్ కారణంగా చమురు ధర పెరిగింది. కాగా.. గతేడాదితో పోల్చితే గడిచిన నవంబర్‌లో ఎల్‌పీజీ సిలిండర్ ధర మాత్రం 11 శాతం తగ్గి ఢిల్లీలో రూ.803గా చోటు చేసుకుంది.

అధిక ధరల పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ కూడా ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. డిసెంబర్ 4 నుంచి మూడు రోజుల పాటు సాగిన ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా అనంతరం ఆయన ద్రవ్యోల్బణం హెచ్చుగా ఉన్నందునే వడ్డీ రేట్లను తగ్గించలేకపోయామన్నారు. ముఖ్యంగా టమాట, బంగాళాదుంప ధరలు పెరిగాయని అంగీకరించారు. ఏడాదికేడాదితో పోల్చితే వీటి ధరలు వరుసగా 35 శాతం, 50 శాతం పెరగడంతో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ట స్థాయికి ఎగిసిందన్నారు. దీంతో కీలక వడ్డీ రేట్లను 6.5 శాతంగానే కొనసాగించాలని నిర్ణయించామన్నారు. 2024-25లో ద్రవ్యోల్బణ అంచనాలను ఇంతక్రితం 4.5 శాతం నుంచి 4.8 శాతానికి పెంచుతున్నామన్నారు. అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 6.21 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ఇది ఆర్బీఐ నియంత్రిత లక్ష్యం కంటే ఎక్కువ కావడం ఆందోళనకరం.

విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

ముందు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ఆత్మహత్యలకు గల కారణాలను అన్వేషించి, వెంటనే వాటిని నివారించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పోలీసుల జోక్యంతో ఎస్ఎఫ్ఐ ప్రతినిధి బృందం ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్యకు వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, టి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. అందుకు కారణమైన ఆ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంటర్ బోర్డు అధికారులు, ప్రభుత్వం స్పందించకపోవటానికి కారణాలేంటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఫీజుల వేధింపులు, ర్యాంకులు, మార్కులు కోసం తీవ్ర ఒత్తిడికి గురి చేయటం ఏ విద్యావిధానంలో భాగమో చెప్పాలని నిలదీశారు. రివిజన్ పేరుతో ఒత్తిడి పెంచి మార్కెట్ మాయజాలం కోసం రూ.కోట్ల ఫీజుల వసూళ్లకు పాల్పడుతుంటే.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలు పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటికే రాయితీలిచ్చి మరీ అడ్మిషన్లు చేస్తున్నాయనీ, ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ఆ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా జీవితంలో ఉన్న మంత్రి నారాయణ తన విద్యాసంస్థల్లో విద్యార్థులు చనిపోతున్నా కనీసం స్పందించక పోవటం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల మరణాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ అధికారులు తక్షణమే హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేసి ,అనుమతులు లేకుండా నడుస్తున్న క్యాంపస్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ పద్ధతికి అనుమతి ఇవ్వకుండానే హాస్టళ్లను నిర్వహిస్తూ లక్షలాది రూపాయల ఫీజులను వసూళు చేస్తున్నారన్నారు. వాటిపై ఐటీ దాడులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై టీమ్ వేసి విచారణ జరుపుతామనీ, వెంటనే చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు దామెర కిరణ్, కె.అశోక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, ఉపాధ్యక్షురాలు చరణశ్రీ, శ్రీమాన్, నాగేందర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివ, స్టాలిన్, లిఖిత్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం విఘ్నేష్, మనోజ్, అరుణ్, లక్ష్మణ్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పరాన్నజీవి



(మొదటిపేజీ తరువాయి)

పేరుతో బహిరంగ సభను నిర్వహించారు. ఆ సభలో నడ్డా మాట్లాడుతూ..నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాన మంత్రి అయ్యారనీ, ప్రతిసారీ తమ పార్టీ ఓట్‌బ్యాంకు పెరుగుతూ వస్తున్నదని వివరించారు. గుజరాత్‌లో ఆరు సార్లు, గోవాలో నాలుగుసార్లు, హర్యానాలో మూడు సార్లు, యూపీ, ఉత్తరాఖండ్, త్రిపుర, అస్సాం, తదితర రాష్ట్రాల్లో వరుసగా రెండు సార్ల నుంచి తమ పార్టీ అధికారంలో ఉన్నదని వివరించారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగినదానికంటే 15 ఏండ్ల బీజేపీ పాలనలోనే దేశం వేగంగా అభివృద్ధి జరిగిందని చెప్పారు. అందుకే బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కారు ప్రజలను మాయల ఫకీరులా మోసం చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యంపై కిషన్‌రెడ్డి నేతృత్వంలోని బీజేపీ తెలంగాణ టీమ్ పోరాడుతున్న తీరు బాగుందన్నారు. విద్యాభరోసా కార్డు వచ్చిందా? ఆటోడ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తున్నారా? బీసీ సబ్‌ప్లాన్ అమలవు తున్నదా? పాలకు లీటర్‌కు రూ.5 బోనస్ ఇస్తున్నదా? గొల్లకురుమలకు రూ.2 లక్షల విలువైన గొర్రెలను ఇచ్చిందా? ఎమ్‌బీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిందా? అంటూ సభికులను అడిగారు. హామీలు అమలు చేయని ప్రభుత్వంపై ప్రజల పక్షాన పోరాడాలనీ, తెలంగాణలో భవిష్యత్తు బీజేపీదేనని చెప్పారు.

తెలంగాణలో మార్పు రాలేదు : జి.కిషన్‌రెడ్డి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మార్పును ఆశించి ప్రజలు రేవంత్‌రెడ్డిని ఆశీర్వదిస్తే ఆయన సర్కారు ప్రజలను మోసం చేసిందనీ, ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేసిందని విమర్శించారు. ప్రజలు ఆశించిన మార్పు రాలేదన్నారు. కాంగ్రెస్ పాలనతో తెలంగాణలో ఆర్థిక సంక్షోభం రాబోతున్నదని చెప్పారు. 12 నెలల్లో ఒక్క కొత్త రేషన్‌కార్డు అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ అవినీతి, కుటుంబ పాలన కొనసాగిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి కోసం, ఉద్యమ కారుల ఆకాంక్షల కోసం తమ పార్టీ పనిచేస్తున్నదని చెప్పారు.

రేవంత్‌రెడ్డి సర్కార్‌కు సంకాంత్రే డెడ్‌లైన్ : బండి సంజయ్

రేవంత్‌రెడ్డి సర్కార్‌కు సంకాంత్రి వరకు డెడ్‌లైన్ విధిస్తున్నామనీ, హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ నేతలను గల్లీల్లో కూడా తిరగనివ్వబోమని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ హెచ్చరించారు. అర్బన్ నక్సల్స్ చేతిలో రేవంత్‌రెడ్డి సర్కారు కీలుబొమ్మగా మారిందన్నారు. విద్యాకమిషన్‌లోనూ, మంత్రుల్లోనూ నక్సల్స్ భావజాలమున్నవారు ఉన్నారని చెప్పారు. దీని వెనుక తెలంగాణ యువతను నక్సల్స్‌గా మార్చే కుట్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్కే(రేవంత్‌రెడ్డి, కేటీఆర్) పాలన నడుస్తున్నదనీ, ఆ రెండు కుటుంబాల మధ్య ఆర్థిక, రాజకీయ లావాదేవీలు జరుగుతున్నవని ఆరోపించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని చెప్పారు. సభలో ఎంపీలు ఈటల రాజేందర్, డాక్టర్ కె.లక్ష్మణ్, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నగేశ్, రఘునందన్‌రావు, సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు తదితరులు మాట్లాడారు.

మేం ఓడినా ప్రజల్లోనే ఉన్నాం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోనే



(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంలో గంధంవారి గూడెం వద్ద రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఫ్లోరైడ్ మహమ్మారితో బాధపడిన నల్లగొండ జిల్లాకు స్వరాష్ట్రంలో కూడా విముక్తి కల్గలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్ఎల్‌బీసీ, ఉదయ సముద్రం ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. 44 కి.మీ. సొరంగ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో వేగవంతంగా పూర్తి చేస్తామని ప్రకటించారు. 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 500పైగా గ్రామాలకు తాగు నీరు అందించే ఎస్ఎల్‌బీసీ, లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే ఉదయ సముద్రం ప్రాజెక్టును వైఎస్సార్ హయాంలో మంజూరు చేశారన్నారు. గతంలో కేసీఆర్ వీటిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. 18 ఏండ్ల నిరీక్షణ అనంతరం నేడు 50 వేల ఎకరాలకు నీరు అందించే విధంగా ప్రారంభించుకున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్లగొండ జిల్లాకు అధికంగా అన్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు గ్రీన్ చానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ, ఉదయ సముద్రం, పిలాయి కాలువ, ధర్మారెడ్డి కాల్వ మొదలగు పనులను పూర్తి చేసి.. కృష్ణా జలాలను తీసుకొస్తామన్నారు.

అసెంబ్లీకి వచ్చి ప్రశ్నించాలి

ప్రధాన ప్రతిపక్షం అసెంబ్లీకి వచ్చి ప్రశ్నించాలనీ, గతంలో తమ నాయకులు జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకులుగా పని చేశారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకు భిన్నంగా మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోనే ఉండటం సరికాదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలనీ, వారి అనుభవనాలను ప్రజల కోసం వినియోగించాలని కోరారు. ఫ్యాక్టరీ, పరిశ్రమలు, ఆర్ఆర్ఆర్, ఫ్యూచర్ సిటీ, మెడికల్ కాలేజీ, ఫాక్స్‌కాన్ కంపెనీ వంటి ప్రతి అంశానికీ ప్రతిపక్ష నాయకులు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షలు పెట్టొద్దు.. ఉద్యోగాలు ఇవ్వొద్దు.. అనే రీతిలో ఉంటే ఎలా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంలో 1200 మంది అమరుల త్యాగం వథా కారాదని చెప్పారు.

సంక్రాంతి తర్వాత రైతు భరోసా

గతంలో కేసీఆర్ చేసిన అప్పులకు మనం రూ.65 వేల కోట్ల మిత్తి, అసలు చెల్లించాం.. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి.. అని సీఎం ప్రకటించారు. ఆనాడు వైఎస్సార్ చేతుల మీదుగా రింగ్ రోడ్డు, నేడు వెంకన్న చేతుల మీదుగా రీజనల్ రింగ్ రోడ్డు, 50 వేల ఎకరాల్లో కొత్త సిటీ నిర్మించి నిరుద్యోగ సమస్య పరిష్కరించేలా అంతర్జాతీయ కంపెనీలను తీసుకొస్తామని చెప్పారు. జిల్లా ప్రజల కష్టాలు చూసి మూసీ నది ప్రక్షాళన చేస్తున్నామనీ, దీనితో పరిశ్రమల వ్యర్థాల నుంచి విముక్తి కల్పిస్తామని అన్నారు. అభివృద్ధి కావాలంటే ఎవరో ఒక్కరు కొంత భూమి కోల్పోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డి, వీరేశం, రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్, బీర్ల ఐలయ్య, మందుల సామేల్, టీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, సీతః సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీనియర్ నాయకులు నేతి విద్యాసాగర్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లా ప్రాజెక్టుల ఈఎన్‌సీ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఆటలు
నవతెలంగాణ
హైదరాబాద్ ఆదివారం 8 డిసెంబరు 2024
14

చాంపియన్ రిషిత



హైదరాబాద్ : యువ టెన్నిస్ క్రీడాకారిణి బసిరెడ్డి రిషిత రెడ్డి (16) పుణెలో జరిగిన ఐటీఎఫ్ వరల్డ్ టెన్నిస్ టూర్ జె100 టోర్నీ చాంపియన్‌గా నిలిచింది. గత రెండు వారాల్లో గువహటి, ఢిల్లీ ఐటీఎఫ్ టోర్నీల్లోనూ విజేతగా నిలిచిన రిషిత.. హ్యాట్రిక్ టైటిల్‌తో అదరగొట్టింది. శనివారం జరిగిన బాలికల సింగిల్స్ ఫైనల్లో 6-2, 7-5తో జపాన్ అమ్మాయిపై విజయం సాధించింది. హ్యాట్రిక్ టైటిళ్లు సాధించిన రిషితను ఆమె కోచ్‌లు వాసుదేవరెడ్డి, నరేంద్రనాథ్‌లు అభినందించారు.

మళ్లీ అదే తడబాటు

గులాబీ టెస్టులో టీమ్ ఇండియా పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. వరుసగా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు చేతులెత్తేయటంతో ఆతిథ్య ఆస్ట్రేలియా అడిలైడ్ టెస్టుపై పట్టు బిగించింది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో బ్యాటర్లు నిరాశపరచగా.. రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు చేజారినా భారత్ మరో 29 పరుగుల వెనుకంజలోనే కొనసాగుతుంది. ఇక అద్భుతం జరిగితే తప్ప.. అడిలైడ్‌లో భారత్ ఓటమి నుంచి తప్పించుకోలేదు!.

● కోహ్లి, రోహిత్, రాహుల్ విఫలం ● భారత్ రెండో ఇన్నింగ్స్ 128/5



నవతెలంగాణ-అడిలైడ్

కెప్టెన్ రోహిత్ శర్మ (6), విరాట్ కోహ్లి (11), కెఎల్ రాహుల్ (7) తేలిపోయారు. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో నిప్పులు చెరగిన ఆసీస్ పేసర్లు భారత్‌ను కోలుకోలేని దెబ్బకొట్టారు. రిషబ్ పంత్ (28 బ్యాటింగ్, 25 బంతుల్లో 5 ఫోర్లు), శుభ్‌మన్ గిల్ (28, 30 బంతుల్లో 3 ఫోర్లు) మెరుపులతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 128/5తో ఆడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 157 పరుగుల లోటుతో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. ఇప్పటికి 29 పరుగుల వెనుకంజలో నిలిచింది. పంత్, నితీశ్ (15 బ్యాటింగ్) పోరాడుతున్నారు. అంతకుముందు, ట్రావిశ్ హెడ్ (140, 141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్స్‌లు) ధనాధన్ సెంచరీతో చెలరేగాడు. మార్నస్ లబుషేన్ (64, 126 బంతుల్లో 9 ఫోర్లు) సైతం రాణించటంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసింది. బుమ్రా (4/61), సిరాజ్ (4/98) నాలుగు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

తప్పని నిరాశ : తొలి ఇన్నింగ్స్‌లో 157 పరుగుల భారీ లోటుతో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్ ఇండియాకు అవసరమైన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ కెఎల్ రాహుల్ (7) ఆరంభంలోనే అవుటయ్యాడు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (24) దూకుడుగా ఆడినా.. వికెట్ నిలుపుకోలేదు. దీంతో పది ఓవర్లలోపే భారత్ ఓపెనర్లను కోల్పోయింది. శుభ్‌మన్ గిల్ (28) మూడు ఫోర్లతో మెప్పించాడు. డ్రింక్స్ విరామ సమయానికి 14 ఓవర్లలో 62 పరుగులతో భారత్ ఒత్తిడిలో పడింది. కానీ రెండో రోజు చివరి పది ఓవర్లలో కీలక వికెట్లు చేజార్చుకుంది. విరాట్ కోహ్లి (7), రోహిత్ శర్మ (6) సహా శుభ్‌మన్ గిల్ సైతం పెవిలియన్‌కు చేరారు. ఈ సమయంలో రిషబ్ పంత్ (28 నాటౌట్) ఎదురుదాడి చేశాడు. ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీగా బాదిన పంత్.. స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. నితీశ్ కుమార్ రెడ్డి (15 నాటౌట్) పంత్‌కు జత కలిశాడు. దీంతో చివరి మూడు ఓవర్లలో భారత్ ఏకంగా నాలుగు బౌండరీలు సాధించింది. మరో 29 పరుగుల వెనుకంజలో కొనసాగుతున్న భారత్.. ఆస్ట్రేలియాకు సవాల్‌తో కూడిన లక్ష్యాన్ని నిర్దేశించేందుకు సైతం గొప్ప ప్రదర్శనే చేయాలి.

హెడ్ శతకం : ట్రావిశ్ హెడ్ (140) భారత్‌పై దండయాత్ర కొనసాగించాడు. 63 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన హెడ్.. పది ఫోర్లు, మూడు సిక్సర్లతో 111 బంతుల్లో సెంచరీ కొట్టాడు. మార్నస్ లబుషేన్ (64) నుంచి చక్కటి సహకారం అందటంతో హెడ్ దంచికొట్టాడు. ఎడాపెడా బౌండరీలు బాదిన ట్రావిశ్ హెడ్ ఆసీస్‌ను తిరుగులేని స్థానంలో నిలబెట్టాడు. ఖవాజ (13), మెక్‌స్వీనీ (39), స్మిత్ (2), మార్ష్ (9), అలెక్స్ కేరీ (15), కమిన్స్ (12) స్వల్ప స్కోరుకే అవుటయ్యారు. కానీ హెడ్, లబుషేన్ ఇన్నింగ్స్‌లతో ఆతిథ్య జట్టు 337 పరుగుల భారీ స్కోరు చేసింది. హెడ్, సిరాజ్ మధ్య మాటల యుద్ధం అడిలైడ్‌ను వేడెక్కించగా.. తను ఇచ్చిన ప్రశంసను సిరాజ్‌ను అపార్థం చేసుకున్నాడని హెడ్ మ్యాచ్ అనంతరం వెల్లడించాడు. బుమ్రా, సిరాజ్ నాలుగేసి వికెట్లు పడగొట్టగా.. నితీశ్, అశ్విన్‌లు చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. హర్షిత్ రానా (0/86) ఏమాత్రం ప్రభావం చూపలేదు.

స్కోరు వివరాలు :

భారత్ తొలి ఇన్నింగ్స్ : 180/10

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 337/10

భారత్ రెండో ఇన్నింగ్స్ : జైస్వాల్ (సి) కేరీ (బి) బొలాండ్ 24, రాహుల్ (సి) కేరీ (బి) కమిన్స్ 7, గిల్ (బి) స్టార్క్ 28, కోహ్లి (సి) కేరీ (బి) బొలాండ్ 11, పంత్ నాటౌట్ 28, రోహిత్ (బి) కమిన్స్ 6, నితీశ్ నాటౌట్ 15, ఎక్స్‌ట్రాలు : 9, మొత్తం : (24 ఓవర్లలో 5 వికెట్లకు) 128.

వికెట్ల పతనం : 1-12, 2-42, 3-66, 4-86, 5-105.

బౌలింగ్ : మిచెల్ స్టార్క్ 9-0-49-1, పాట్ కమిన్స్ 8-0-33-2, స్కాట్ బొలాండ్ 7-0-39-2.



సీఎం కప్ షురూ

ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్ : సీఎం కప్ 2024 పోటీలు శనివారం షురూ అయ్యాయి. నాలుగు అంచెల్లో జరుగుతున్న సీఎం కప్‌లో.. గ్రామ స్థాయి పోటీలను నల్లగొండలో శనివారం జరిగిన ప్రజా విజయోత్సవాల ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తైక్వాండో పోటీలను తిలకించిన రేవంత్ రెడ్డి యువ అథ్లెట్లతో ముచ్చటి ఉత్సాహపరిచారు. 12 వేలకు పైగా గ్రామాల్లో సీఎం కప్‌లు జరుగనుండగా.. ప్రతిభావంతులు మండల స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. సీఎం కప్ పోటీల అధికారిక గీతాన్ని సైతం ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, తుమ్మల నాగేశ్వరరావు, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి సహా ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

15న డబ్ల్యూపీఎల్ వేలం



ముంబయి : మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ప్లేయర్స్ వేలం ఈ నెల 15న బెంగళూర్‌లో జరుగనుంది. మినీ ప్లేయర్ల వేలంలో 120 మంది క్రికెటర్లు ఉండనున్నారు. 91 మంది భారత క్రికెటర్లు, 29 మంది విదేశీ క్రికెటర్లు, ముగ్గురు అసోసియేట్ దేశాల నుంచి ఉన్నారని బీసీసీఐ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. వేలంలో గరిష్ఠంగా 19 మందిని తీసుకునేందుకు అవకాశం ఉండగా.. అందులో ఐదు స్థానాలు విదేశీ క్రికెటర్లవి. డిసెంబర్ 15న సాయంత్రం 3 గంటలకు వేలం ఆరంభం అవుతుంది.

10, 11 తేదీల్లో కేరళ సంఘీభావ సభలు



పోస్టర్ ఆవిష్కరణలో రైతు, సీఐటీయూ, వ్యకాస నాయకుల పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేరళ ప్రజల హక్కులను రక్షించండి.వామపక్ష ప్రత్యామ్నాయాన్ని బలోపేతం చేయండి' అనే నినాదంతో ఈనెల 10,11 తేదీల్లో దేశవ్యాప్తంగా కేరళ సంఘీభావ సభలు, సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. శనివారం హైదారాబాద్‌లోని రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో కేరళ సంఘీభావ దినం పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేరళ ప్రజల హక్కులను అణిచివేసేందుకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతీకార, నిరంకుశ చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన నిధులు ఇవ్వకపోవడం, రుణాలు తీసుకునేందుకు అనుమతి నిరాకరించడం, గవర్నర్ కార్యాలయాన్ని దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలు, ప్రయివేటీకరణ, ప్రభుత్వ రంగ సంస్థల విక్రయం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద విధానాలు శ్రామికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. దాదాపు 400 మంది ప్రాణాలను బలిగొని, 100 మందికి పైగా తప్పిపోయిన వాయనాడ్ కొండచరియల విపత్తు బాధితులకు సహాయం అందించేందుకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరాకరించిందన్నారు. విపత్తు తీవ్రత ఉన్నప్పటికీ, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, సహాయాన్ని అందించాలని కేరళ చేసిన అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని గుర్తు చేశారు. ఈనెల 10న హైదారాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహిస్తామని చెప్పారు. సభకు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు ఎ విజయ రాఘవన్, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజ్జుకృష్ణన్ హాజరుకానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : కేజీకేఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వి వెంకటనర్సయ్య, మల్లేశంగౌడ్ శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణకు ప్రభుత్వం ఇచ్చే సేఫ్టీ కిట్టులు రూ.10 వేలు మాత్రమే పంపిణీని వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా రూ.7 కోట్ల 90 లక్షలు వెంటనే విడుదల చేయాలని కోరారు. సీఎం స్వయంగా 5 నెలల క్రితం సానుకూలంగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. నెక్లెస్ రోడ్‌లోని నీరా కేఫ్, నందనంలోని నీరా ప్రాజెక్ట్ టాడి కార్పొరేషన్ స్వాధీనం చేసుకుని తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగుపరచాలని కోరారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుంచి ఇవ్వాల్సిన ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించాలనీ, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలివ్వాలని కోరారు. సంఘం రాష్ట్ర సదస్సులో చేసిన 22 అంశాలతో కూడిన తీర్మానాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేఫ్టీ కిట్టులు అందరికీ ఇస్తామనీ, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు త్వరలో వచ్చేలా చూస్తామనీ, మిగతా అంశాలు పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

నవచిత్రం

విపరీతమైన మూర్ఖత్వం ఉంటే?



సుబ్బు మంగాదేవీ

హీరో అల్లరి నరేష్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించారు. క్రిస్మస్ సందర్భంగా ఈనెల 20న ఈ సినిమా విడుదల కానుంది.

ఈ సందర్భంగా దర్శకుడు సుబ్బు మంగాదేవీ మీడియాతో మాట్లాడుతూ, 'ఇది క్యారెక్టర్ బేస్డ్ సినిమా. మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్. ఈ కథని నిజజీవిత కథ ఆధారంగా రాసుకోలేదు. కానీ బచ్చల మల్లి అనే క్యారెక్టర్ ఉన్న మాట వాస్తవమే. చిన్నప్పుడు ఆ క్యారెక్టర్ గురించి విన్నాను. ఊరు గురించి నిలబడిన హీరోయిక్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ వైబ్‌తో కేవలం టైటిల్ మాత్రమే పెట్టాం తప్పా ఇది ఆయన కథ కాదు. కథని ఎమోషనల్‌గా చెప్పాలని 90ల బ్యాక్‌డ్రాప్ తీసుకున్నాం. అలాగే ఇందులో ఒక మంచి ప్రేమ కథ ఉంది. ఫాదర్ ఎమోషనూ మెయిన్‌గా ఉంటుంది. వెనక్కి వెళ్లి సరిదిద్దుకోలేని తప్పులు మూర్ఖత్వంతో చేయవద్దనే థీమ్‌తో ఈ కథని చాలా నిజాయితీగా చెప్పా. బచ్చల మల్లి క్యారెక్టర్‌కి అల్లరి నరేష్ పూర్తి న్యాయం చేశారు. ఆయన నటనలోని మరో కోణాన్ని ఇందులో చూస్తారు. సినిమాని అందరూ థియేటర్లలోనే చూడండి' అని తెలిపారు.



తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా నిర్మాత దిల్‌రాజుని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కీలక పదవిలో ఆయన రెండేళ్ళు పాటు కొనసాగనున్నారు. టీఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా బాధ్యతను స్వీకరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దిల్‌రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. దిల్‌రాజు నిర్మించిన 'గేమ్‌ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలు రెండూ రాబోయే సంక్రాంతికి విడులవుతున్నాయి.



ఇదంతా రాజమౌళి ప్రోత్సాహమే : సుకుమార్

'ఈ సినిమాకు ఇంత విజయం ఇచ్చినందుకు అందరికీ థ్యాంక్స్. ముఖ్యంగా రాజమౌళికి థ్యాంక్స్ చెప్పాలి. ఈ సినిమాను ఇంతగా ప్రోత్సహించింది ఆయనే. ఈ సినిమాను పాన్ ఇండియా రిలీజ్ చేయాలని చెప్పారు. దీంతో 'పుష్ప' అందరికీ బాగా రీచ్ అయ్యింది' అని దర్శకుడు సుకుమార్ చెప్పారు.

అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా సుకుమార్ దర్శకత్వంలో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'పుష్ప 2 : ది రూల్'. యలమంచిలి రవి శంకర్, ఎర్నేని నవీన్ నిర్మాతలు. ఈ చిత్రం 6 భాషలలో ప్రపంచవ్యాప్తంగా 12వేలకు పైగా స్క్రీన్స్‌లో విడుదలైంది. వరల్డ్‌వైడ్‌గా తొలిరోజు రూ. 294 కోట్ల వసూళ్లతో రికార్డు సాధించింది. పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న సందర్భంగా చిత్ర బృందం బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, 'థియేటర్‌కు వచ్చిన వాళ్ళు 3 గంటలు అంతా మర్చిపోయి 'పుష్ప' ప్రపంచంలోనే ఉండాలని నేను, నా చిత్ర బృందం చాలా కష్టపడి చేశాం. అలాగే నాకు దొరికిన అసిస్టెంట్ డైరెక్టర్స్ ఎవరికీ దొరకరు. వాళ్ళ జడ్జిమెంట్‌కి నేను చాలా విలువ ఇస్తాను. సినిమా మంచి ఆదరణ పొందుతున్నప్పటికీ నాకు 3 రోజులుగా ఆనందంగా లేదు. ఎందుకంటే జరిగిన ఘటన అలాంటిది. చనిపోయిన వారి కుటుంబానికి మేము ఎప్పుడూ అండగా ఉంటాం' అని తెలిపారు.

'ఫాస్టెస్ట్ 500 కోట్లు వసూలు చేసిన సినిమాగా రికార్డు సృష్టించింది. ఈ సినిమా ఈ స్థాయి విజయం సాధించడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ గర్వకారణం' అని నిర్మాతలు నవీన్, రవిశంకర్ అన్నారు.

> ఈ సినిమా ఇలాంటి విజయం సాధించడానికి కారణం మా దర్శకుడు సుకుమార్. సినిమా కలెక్షన్స్ చూస్తే ఎంత మంది ప్రేక్షకులు చూశారో నాకు అర్థం అవుతోంది. సపోర్ట్ చేసిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, అన్ని చిత్ర పరిశ్రమలకు థ్యాంక్స్. ముఖ్యంగా ఏపీ ఉప ముఖ్యమంత్రి, మా బాబాయ్ పవన్‌కళ్యాణ్‌కి పర్సనల్‌గా కృతజ్ఞతలు. చనిపోయిన కుటుంబం కోసం 25 లక్షలు కేవలం ఒక సాయం గా ఇస్తున్నాం. ఒక మనిషి లేని లోటు ఎవరు తీర్చలేం. అంత కుదుట పడిన తరువాత వ్యక్తిగతంగా వెళ్లి ఆ కుటుంబాన్ని కలుస్తాను.
>
> \- అల్లుఅర్జున్

భిన్న కాన్సెప్ట్‌తో 'జిన్'



అమిత్‌రావ్, రాజ్ కందుకూరి

అమిత్ రావ్ హీరోగా నటిస్తున్న సస్పెన్స్, హర్రర్ థ్రిల్లర్ 'జిన్'. ఈ చిత్రాన్ని సాదలమ్మ ఫిల్మ్ ప్రొడక్షన్స్, బిల్వ స్టూడియోస్ బ్యానర్స్ పై నిఖిల్ ఎమ్ గౌడ నిర్మిస్తున్నారు. వరదరాజ్ చిక్కబళ్లాపుర డైలాగ్స్ అందిస్తూ, కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

చిన్మయ్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. శనివారం ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. నిర్మాత రాజ్ కందుకూరి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇవ్వగా, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి కెమెరా స్విచ్చాన్ చేశారు. రాజ్ కందుకూరి, రామజోగయ్య శాస్త్రి స్క్రిప్ట్‌ను మేకర్స్‌కి అందచేశారు.

ఈ సందర్భంగా నిర్మాత నిఖిల్ ఎమ్ గౌడ మాట్లాడుతూ, 'ఈ సినిమాను తెలుగు, కన్నడ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా నిర్మిస్తున్నాం. వచ్చే వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ని హైదరాబాద్‌లోనే ప్రారంభిస్తాం' అని తెలిపారు. 'డైరెక్టర్‌గా ఇది నాకు ఫస్ట్ మూవీ. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేస్తున్నాం' అని డైరెక్టర్ చిన్మయ్ రామ్ చెప్పారు.

తెలుగు ప్రేక్షకులకు నచ్చితేనే..



హరిత గోగినేని

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటించిన సినిమా 'ఫియర్'. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మించారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్. డా. హరిత గోగినేని దర్శకురాలు. ఈ సినిమా విడుదలకు ముందే పలు అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డ్సలను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ నేపథ్యంలో డైరెక్టర్ డా॥హరిత గోగినేని మీడియాతో ముచ్చటించారు.

- మూడేళ్ల క్రితం ఈ సినిమా ఆలోచన మొదలైంది. అయితే అప్పుడు 'లక్కీ లక్ష్మణ్' ప్రాజెక్ట్ కూడా చేస్తున్నాం. అది కంప్లీట్ అయ్యాక పూర్తిగా ఈ సినిమా మీదే దృష్టి పెట్టాను. 'ముని, కాంచన 3' వంటి సినిమాల్లో వేదిక చాలా బాగా నటించింది. మా సబ్జెక్ట్‌కు ఆమె చాలా యాప్ట్. కథ విన్న తర్వాత వేదిక కూడా వెంటనే ఓకే చెప్పింది.
- సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలు యూనివర్సల్ కంటెంట్. అందరికీ నచ్చుతాయి. ఫిలిం ఫెస్టివల్స్‌లో కూడా గుర్తింపు పొందడానికి టైటిల్ ఒక కారణమైంది. ఫిలిం ఫెస్టివల్స్‌లో ఎన్ని అవార్డ్స్ వచ్చినా మన తెలుగు ఆడియెన్స్‌కు నచ్చితేనే ఎక్కువ సంతోషాన్నిస్తుంది.
- ఈ సినిమా కంప్లీట్ అయ్యాక మా సర్కిల్‌లో వాళ్లకు చూపించాం. వారిలో డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్, ఎడిటర్స్..ఇలా చాలా మంది ఉన్నారు. వారంతా మూవీ చూసి కొత్త డైరెక్టర్ చేసినట్లు లేదు. చాలా క్వాలిటీగా చేశారనే మాటలు మాకు ఎంతో ఉత్సాహాన్నిచ్చాయి.
- రెగ్యులర్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ సినిమా ఒక సరికొత్త అనుభూతిని ఇస్తుంది. సాధారణంగా సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలను ఫ్యామిలీ ఆడియెన్స్ చూసేందుకు ఇష్టపడరు. కానీ మా సినిమా అందరికీ నచ్చేలా ఉంటుంది.

300 థియేటర్లలో రిలీజ్



సుమన్ బాబు, కారుణ్య చౌదరి

బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాలయ ఎంటర్టైన్మెంట్స్, శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ఎర్రచీర - ది బిగినింగ్'. రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించిన ఈ చిత్రానికి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ, ఒక ముఖ్య పాత్ర పోషించారు.

ఈ నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం చిత్ర ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా రిలీజ్ చేశారు. నిర్మాత సి.కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దర్శకుడు, నిర్మాత, నటుడు సుమన్ బాబు మాట్లాడుతూ, 'హీరో వెంకటేష్ దగ్గర నుంచి నిర్మాత సి.కల్యాణ్ వరకు మా మూవీకి సపోర్ట్ చేస్తున్నారు. బేబి సాయి తేజస్వినీ, కారుణ్యతోపాటు మిగిలిన ఆర్టిస్టులు బాగా సపోర్ట్ చేస్తే, కమల్ కామరాజు మాకు అస్సలు సహకరించలేదు. ఈ నెల 24న ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయబోతున్నాం. ప్రేక్షకులకు ఒక కాంటెస్ట్ పెడుతున్నాం. ఫ్యామిలీ ప్యాక్ బిర్యానీ 45 నిమిషాల్లో తిన్న ప్రేక్షకుడికి రూ.10వేలు బహుమతి ఇస్తాం. దాదాపు 300 థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నాం' అని తెలిపారు.

యూనిక్ థ్రిల్లర్



చాందిని తమిళరసన్, ఆదిత్య శశికుమార్

కన్నడ హీరో శశికుమార్ తనయుడు ఆదిత్య శశికుమార్ హీరోగా నటించిన చిత్రం 'సమిధ'. చాందిని తమిళరసన్, లావణ్య సాహుకార హీరోయిన్లు.

'మర్మం, 'కనులు కలిసాయి' వంటి తదితర ఐదు అవార్డు విన్నింగ్ షార్ట్ ఫిలిమ్స్‌ని రూపొందించిన సతీష్ మాలెంపాటి కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందించడంతోపాటు దర్శకత్వం కూడా వహించారు. అరుణం ఫిలింస్ నిర్మిస్తోంది.

ఈ సినిమా ఈనెల14న తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది.

ఈ సందర్భంగా దర్శకుడు సతీష్ మాలెంపాటి మాట్లాడుతూ, 'రాజస్థాన్‌లో జరిగిన ఒక యదార్థ కథని స్ఫూర్తిగా తీసుకుని మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌గా, అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఈ సినిమా ఆద్యంతం ట్విస్ట్‌లు, టర్న్‌లతోపాటు ఛేజింగులు, యాక్షన్ సీన్స్‌తో ఎప్పటికప్పుడు ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తుంది. రెండు గంటల క్రిస్పీ రన్‌టైమ్ కచ్చితంగా ఆడియన్స్‌కి ఒక పర్ఫెక్ట్ థ్రిల్లర్ చూసిన అనుభూతినిస్తుంది. తెలుగు, కన్నడ, తమిళ బాషల్లోని ప్రముఖ నటీనటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో అలరిస్తారు. మా హీరో ఆదిత్య శశి కుమార్‌కి ఈ సినిమా తప్పకుండా మంచి విజయాన్ని అందిస్తుంది' అని తెలిపారు.

'ఇదొక యూనిక్ థ్రిల్లర్. అంతేకాదు ఇందులో ఒక ఆహ్లాదకరమైన ప్రేమకథ ఉంటుంది. ఈ సినిమా తప్పకుండా హీరోగా నాకు, దర్శకుడిగా సతీష్ మాలెంపాటికి మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను' అని హీరో ఆదిత్య శశికుమార్ చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

హోంగార్డుల వేతనాల పెంపు ఘనత కేసీఆర్‌దే

- రూ.79 పెంచి రూ.1000 అని చెబుతారా ?: మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హోంగార్డులకు వేతనాల పెంపు ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వ అధినేత కేసీఆర్‌దేనని మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యానించారు. హోంగార్డుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన విచిత్రంగా ఉందన్నారు. ఏదో ఉద్ధరిస్తారని అనుకున్నామనీ, వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపుతారని భావించామని చెప్పారు. కానీ జరగలేదన్నారు. రూ. 79 మాత్రమే పెంచి రూ. 1000 పెంచినట్టు చెప్పడం సరికాదన్నారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మేము అధికారంలో ఉన్నప్పుడే హోంగార్డులకు ప్రభుత్వ భీమా సౌకర్యం కల్పించిందన్నారు. మేము అధికారంలో వచ్చినప్పుడు రూ.9000 జీతం ఉండేదనీ, కేసీఆర్ ప్రతియేటా రూ. 1000 పెరిగేలా ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. అప్పట్లోనే రూ.20 వేల జీతం పెంచామన్నారు. తరువాత వారికి పీఆర్సీ 30 శాతం సైతం ఇవ్వడం జరిగి ందన్నారు. ట్రాఫిక్ పోలీస్ డ్యూటీ,అన్ని విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లలో పని చేసే వారికి 30 శాతం రిస్క్ అలవెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. పోలీస్‌లతో సమానంగా డ్రెస్ అలవెన్స్ కూడా ఇచ్చామని వివరించారు. ప్రత్యేక సెలవులు సైతం మంజూరు చేసి నట్టు చెప్పారు. వారిని రెగ్యులరైజ్ చేయాలని రాజీవ్ త్రివేది నేతృత్వంలో కమిటీ వేసిన విషయం అందరికీ తెలుసన్నారు. పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయలేదని గుర్తు చేశారు. చనిపోయిన వారికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇస్తారని అనుకున్నామన్నారు. హోంగార్డు లను స్పెషల్ పోలీస్ అసిస్టెంట్‌లుగా పర్మినెంట్ చేయాలని కోరారు. చనిపోయిన హోంగార్డులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రిటైరైన హోంగార్డులకు కూడా బెనిఫిట్లు అమలు చేయాలని కోరారు. పోలీసుల తరహాలోనే హోంగార్డులకు కూడా ప్రయోజనాలు కల్పించాలని, కొత్తగా హోంగార్డుల నియామకాలు వెంటనే చేపట్టాలని కోరారు.



డీజిల్ కుంభకోణంలో సస్పెండైన వ్యక్తి గుండెపోటుతో మృతి

- మృతదేహంతో బల్దియా ఎదుట కుటుంబీకుల ధర్నా

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ కుంభకోణంలో నిందితుడిగా ఉన్న సామాన్య ఉద్యోగి రఘు గుండె పోటుతో మృతిచెందారు. దీంతో మృతదేహాన్ని బల్దియా ఎదుట పెట్టి కుటుంబీకులు ధర్నా చేశారు. ఇందుకు సంబంధించి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. 2022లో డీజిల్ కుంభకోణంలో నిందితుడిగా రఘు ఉండటంతో అధికారులు సస్పెండ్ చేశారు. ఇటీవల కోర్టు బెయిల్ తీసుకొని ఇంటికి వచ్చాడు. అయితే, ఉద్యోగం నుంచి అధికారులు సస్పెండ్ చేయడంతో మనస్తాపానికి గురవ్వడంతో రఘుకు గుండెపోటు వచ్చి ప్రాణం కోల్పోయారు. దాంతో శనివారం వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట రఘు మృతదేహాన్ని పెట్టి కుటుంబీకులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న అదనపు కమిషనర్ జోన ఘటనా స్థలానికెళ్లి వారితో మాట్లాడారు. కుటుంబానికి న్యాయం చేస్తామని, కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

పాఠశాలల్లో విద్యాకమిషన్ చైర్మెన్ తనిఖీ

- సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-జైపూర్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి పర్యటించారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా తొలుత ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన శనివారం మంచిర్యాల జిల్లాలోని పాఠశాలలను సందర్శించారు. జైపూర్ ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం అమలు, తరగతి గదులు, బోధన వివరాలడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎం కప్ క్రీడాపోటీలను ప్రారంభించారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తి కలిగి వుండాలని సూచించారు. భీమారం ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాల స్థితిగతులు తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా భీమారం మండల కేంద్రంలో ఐటీఐ, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని పాఠశాల పూర్వ విద్యార్థి రాపల్లి రాజన్న యాదవ్ కోరారు. జిల్లా విద్యాధికారి యాదయ్య, ఎంఈఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుమన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినీఫక్కీలో అంబులెన్స్ చోరీ

- పోలీసులను పరుగులు పెట్టించిన దొంగ
- టేకుమట్ల వద్ద చాకచక్యంగా పట్టుకున్న కేతెపల్లి ఎస్ఐ

నవతెలంగాణ-కేతెపల్లి



హయత్‌నగర్‌లో ఓ ఆస్పత్రి ముందు అంబులెన్స్‌ను చోరీ చేసి తీసుకెళ్లిన దొంగ పట్టుబడకుండా పోలీసులను ముప్పు తిప్పలు పెట్టాడు. తనను వెంబడిస్తున్న పోలీసులకు చిక్కకుండా.. అతివేగంగా జాతీయ రహదారిపై దూసుకెళ్తూ చిట్యాల వద్ద అడ్డుకోబోయిన ఏఎస్ఐని ఢీకొట్టాడు. చివరకు టేకుమట్ల వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై నల్లగొండ జిల్లా కేతెపల్లి ఎస్ఐ శివతేజ తన సిబ్బందితో కలిసి లారీలను అడ్డుగా పెట్టి దొంగను పట్టుకున్నారు. ఈ ఘటన శనివారం జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా బయ్యారానికి చెందిన రావుల వెంకట రామనరసయ్య హైదరాబాద్ లోని హయత్‌నగర్‌లో నివాసముంటున్నాడు. హయత్‌నగర్‌లోని సన్‌రైజ్ ఆస్పత్రి ముందు అంబులెన్స్ వాహనాన్ని చోరీ చేశాడు. వాహనంతో విజయవాడ జాతీయ రహదారిపై పారిపోతున్నాడు. హయత్‌నగర్ నుంచి టేకుమట్ల దాకా పోలీసులు వెంబడించినా పట్టుబడకుండా అతివేగంగా అంబులెన్స్ సైరన్‌తో దొంగ పారిపోతుండటంతో హైవేపై ఇతర పోలీసు స్టేషన్లకు సమాచారం అందించారు. చిట్యాల, కేతెపల్లి పోలీసులు అలర్ట్ అయ్యారు. చిట్యాల వద్ద పట్టుకునే క్రమంలో ఏఎస్ఐ జాన్‌రెడ్డిని దొంగ ఢీకొట్టి పారిపోయాడు. జాన్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. కేతెపల్లి మండలం లోని కొర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద బారికేడ్స్ పెట్టినా.. వాటిని ఢీకొట్టుకుంటూ పారిపోయాడు. దాంతో సూర్యాపేట జిల్లా టేకుమట్ల గ్రామం వద్ద రోడ్డుపై అడ్డంగా లారీలను పెట్టి అంబులెన్స్ దొంగను పట్టుకున్నారు. నిందితునిపై గతంలో పలు చోరీ కేసులున్నాయి. అతన్ని హయత్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

ఆ కేసులకు 41 సీఆర్‌పీసీ వర్తింపజేయొద్దు

- జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మెన్‌కు డీబీఎఫ్ విన్నపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989, సవరణల చట్టం (2015) కింద నమోదైన కేసులకు 41 సీఆర్‌పీసీని వర్తింప చేయొద్దని దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మెన్ అంతర్‌సింగ్ ఆర్యకు వినతిపత్రాన్ని అందజేశారు. లైంగిక దాడులకు, దాడులకు పాల్పడుతున్న నిందితులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసులు స్టేషన్ బెయిల్ ఇవ్వొద్దని వారు కోరారు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో పర్యటించాలని కోరారు. ఫిబ్రవరి రెండో వారంలో పర్యటిస్తానని కమిషన్ హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేస్తున్న నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

అజిత్ పవార్‌కు ఐటీ లైన్ క్లియర్

2021లో సీజ్ అయిన ఆస్తులకు విముక్తి



అభియోగాలను తోసిపుచ్చిన అప్పీలేట్ ట్రిబ్యునల్

- డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేసిన తర్వాతి రోజే తాజా పరిణామం

ముంబయి : మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు ఆదాయ పన్ను(ఐటీ) శాఖ ఊరటను కలిగించింది. 2021లో ఆయన, ఆయన కుటుంబానికి చెందిన రూ.1000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను ఐటీ సీజ్ చేయగా.. ఇప్పుడు వాటిని క్లియర్ చేసింది. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాతి రోజే ఈ పరిణామం చోటు చేసుకోవటం గమనార్హం. అజిత్ పవార్, ఆయన కుటుంబం బినామీ ఆస్తులు కలిగి ఉన్నాయన్న ఆరోపణలను బినామీ ఆస్తి లావాదేవీల నిరోధక అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చటంతో సీజ్ అయిన ఆస్తులకు విముక్తి లభించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

బినామీ ఆస్తుల ఆరోపణలపై అజిత్ పవార్‌కు చెందిన వివిధ ప్రదేశాల్లో ఐటీ శాఖ అధికారులు 2021లో సోదాలు జరిపారు. మహారాష్ట్ర సతారాలోని చక్కెర పరిశ్రమ, ఢిల్లీలోని ఫ్లాట్, గోవాలోని రిసార్టు వంటి ఆస్తులను ఐటీ అటాచ్ చేసింది. ఆ సమయంలో అజిత్.. ఆయన పెద్దనాన్న శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ)లో ఉన్నారు. అయితే, తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ అప్పీలేట్ ట్రిబ్యునల్ అజిత్ పవార్‌పై ఉన్న అభియోగాలను తిరస్కరించింది.

గతేడాది జులైలో ఎన్సీపీని చీల్చి తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి అజిత్ పవార్.. బీజేపీ-శిండే శివసేన అధికార కూటమిలో భాగమయ్యారు. డిప్యూటీ సీఎంగా ప్రమాణం కూడా చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదికి పైగా సమయం ఉన్న తరుణంలో ఈ పరిణామం రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. తనపై ఉన్న ఆరోపణలను క్లియర్ చేసుకోవటంలో భాగంగానే ఎన్సీపీని చీల్చి మరీ బీజేపీ నేతృత్వంలోని కూటమితో చేతులు కలిపారని శరద్‌పవార్ వర్గం నేతలు ఆ సమయంలో ఆరోపించారు. ఇప్పుడు మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం ఏర్పడటం, ఆ తర్వాత ఐటీ నుంచి ఆస్తులకు లైన్ క్లియర్ కావటం ఒకదాని తర్వాత ఒకటి జరగటంతో దీనిపై ఇప్పుడు మహారాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తున్నది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. సీఎం ఎంపికపై అనేక తర్జనభర్జనల అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా శివసేన చీఫ్ ఏక్‌నాథ్ శిండే, ఎన్సీపీ అధినేత అజిత్‌పవార్‌లు ఈనెల 5న ప్రమాణస్వీకారం చేసిన విషయం విదితమే.

భావోద్వేగాలను రెచ్చగొడుతున్న బీజేపీ

సీపీఐ నేత బాల మల్లేష్ సంతాప సభలో ప్రొఫెసర్ హరగోపాల్

- వ్యవసాయాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టే కుట్ర
- రైతు కూలీల పక్షాన ప్రభుత్వాలు ఆలోచించడం లేదు
- వ్యవసాయ నల్ల చట్టాల వెనక్కి తాత్కాలికమే..
- కార్మికుల ఆలోచనల్లో మార్పు రావాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-శంషాబాద్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు దృష్టి మరల్చకుండా కుల, మత విద్వేషాలను బీజేపీ ప్రభుత్వం బహిరంగంగా రెచ్చగొడుతోందని పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. బీకేఎంయు రాష్ట్ర సమితి కార్యదర్శి బాల మల్లేష్ సంతాప సభ రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని ఎలైట్ హెూటల్‌లో శనివారం నిర్వహించారు. హరగోపాల్‌తోపాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం హరగోపాల్ మాట్లాడుతూ.. దేశంలో నేటికీ 60 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వ్యవసాయం సంక్షోభంలో పడటానికి పాలకులే ప్రధాన కారణమని చెప్పారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ రైతు వ్యతిరేక చట్టాలు చేసిందన్నారు. రైతు పోరాటాల ఫలితంగా వాటిని తాత్కాలికంగా వెనక్కి తీసుకుందని తెలిపారు. అయితే, ఈ చట్టాలు ప్రజల మెడపై వేలాడుతున్న కత్తిలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వ్యవసాయాన్ని కార్పొరేట్ల చేతిలో పెట్టే కుట్ర చేస్తోంద న్నారు. ఇప్పటికే విద్య, వైద్య రంగాలను పట్టించు కోవడం లేదని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల నుంచి ప్రతిఘటన ప్రారంభమైం దన్నారు. ఢిల్లీలో రైతులు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారని, వారికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల మధ్య విభజన రేఖలు గీస్తూ భావోద్వేగాలతో ఆటాడుకుంటున్న వారిని అడ్డుకోవాలని సూచించారు.

కార్మికుల ఆలోచనల్లో మార్పు రావాలి: సాంబశివరావు

దేశంలో కార్మికులు, వ్యవసాయ కూలీలు, అట్టడుగు వర్గాల ప్రజల ఆలోచనల్లో మార్పు రావాలని ఎమ్మెల్యే సాంబశివరావు అన్నారు. రైతులు, రైతు కూలీలకు మద్దతుగా కమ్యూనిస్టులు అనేక త్యాగాలు, పోరాటాలు చేశారని వివరించారు. అయితే, కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు ఎన్నికల సందర్భంలో పోటీలో నిలబడినప్పుడు మాత్రం కార్మికవర్గం ఓట్లు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా అనుకూలమైన మేధావులను జైల్లో వేస్తున్నారని, మైనింగ్, భూమాఫియా, కబ్జాకోరులు మాత్రం దర్జాగా చట్ట సభల్లో అడుగు పెడుతున్నారని అన్నారు. రైతు, కార్మిక సంఘం నేత ప్రసాద్ ఖమ్మం జిల్లాలో మరణించిన మరుసటి రోజే బాల మల్లేష్ కూడా దూరమవ్వడం తనను తీవ్రంగా బాధించింద న్నారు. నేటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులను తయారు చేయడం కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. బాల మల్లేష్ ఆశయాల కొనసాగింపుగా వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు నిర్మించడం, ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి నిర్మల్, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పానుగంటి పర్వతాలు, నాయకులు అజీజ్ పాషా, ఓరుగంటి యాదయ్య, అంజయ్య, పద్మ, నర్సింగరావు, శంకర్, సాగర్ గౌడ్, రమేష్, బి.జంగయ్య, గిరి పాల్గొన్నారు.

అసెంబ్లీలో లగచర్ల సమస్యను లేవనెత్తుతాం

భూ సేకరణ రద్దయ్యే వరకూ పోరాడుతాం : బాధితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల సమస్యను లేవనెత్తుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. అక్కడ భూ సేకరణ రద్దయ్యే వరకూ పోరాడుతామని ఆయన వ్యాఖ్యానించారు. లగచర్లకు చెందిన పలువురు భూ సేకరణ బాధితులు శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు వచ్చారు. కేటీఆర్‌ను కలిసి తమగోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ లగచర్ల ఘటనకు సంబంధించి అన్యాయంగా నమోదు చేసిన కేసులన్నింటినీ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ వారికి అండగా ఉంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్య వతి రాథోడ్, శ్రీనివాసగౌడ్, సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎప్పుడూ ప్రజల కోసమే పని చేస్తాం

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పని చేస్తామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్మించిన "నమ్మి నానపోస్తే" అనే లఘు చిత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ అడ్డగోలు హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్కార్ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు.

మేం మీకు అండగా ఉంటాం : ఆర్ఆర్ఆర్ బాధితులకు మాజీ మంత్రి హరీశ్‌రావు హామీ

రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) బాధితులకు తమ పార్టీ అండగా ఉంటుందంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హామీనిచ్చారు. ఆర్ఆర్ఆర్‌కు చెందిన పలువురు బాధితులు శనివారం హైదరాబాద్‌లో హరీశ్‌రావును కలిశారు. ఆర్ఆర్ఆర్‌కు సంబంధించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధలకు విరుద్ధంగా సర్వేలు చేస్తున్నారనీ, భూ సేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయిస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు వారికి ధైర్యం చెప్పారు. ఆర్ఆర్ఆర్ బాధితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ముఖమంత్రి రేవంత్‌ను, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్‌ను వదిలిపెట్టబోమనీ, బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని భరోసానిచ్చారు.

బాలమల్లేష్ మరణం వ్యవసాయ కార్మికులకు తీరని నష్టం : ఆర్ వెంకట్రాములు

నవవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బాల మల్లేష్ మరణం వ్యవసాయ కార్మిక సంఘానికి తీరని నష్టమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు. శనివారం శంషాబాద్‌లో జరిగిన బాలమల్లేశ్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ, దళితుల సమస్యలకు సంబంధించిన ఐక్య ఉద్యమాల్లో బాల మల్లేశ్‌తో కలిసి పని చేశామని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ కార్మికోద్యమాన్ని నిర్మించడంలో ఆయన సలహాలు సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. బాల మల్లేష్ స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని వ్యాఖ్యానించారు..

సీఎస్‌కు ఎయిర్ షో జ్ఞాపిక బహూకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ఎయిర్‌ఫోర్స్ అధికారులు "సూర్యకిరణ్ ఎయిర్ షో" కు సంబంధించిన కెప్టెన్ అజయ్ దాశరధి ఎయిర్ షో జ్ఞాపికను బహూకరించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి నేతృత్వంలో భారత వైమానిక దళం ప్రత్యేక ఎయిర్ షో జరగనున్నది. ఈ నేపథ్యంలో నిర్వాహకులు శుక్రవారం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ విజయవంతానికి సన్నాహాలు

- పటాన్‌చెరులో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-పటాన్‌చెరు

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ విజయవంతానికి సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సీపీఐ(ఎం) పని చేస్తోందన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎందరో జీవితాల్లో వెలుగును నింపిన వారమవుతా మన్నారు. తమ పార్టీ ప్రజా ఉద్యమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటుందని తెలిపారు. జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభ జరుగనుందని చెప్పారు. అందరూ సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి రాజు, అనిత సిస్టర్, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు రామకృష్ణ, నర్సింహులు, శాంత కుమార్, లకాన్ పాల్గొన్నారు.



సెకిపై ముందుకే..!

ఎఆర్ఆర్‌లో పొందుపరిచిన డిస్కంలు | ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్?

అమరావతి : 'అధ్యయనం చేస్తున్నాం. అన్ని విషయాలు పరిశీలించిన తరువాత నిర్ణయం తీసుకుంటాం.' అదాని కుంభకోణంలో వివాదాస్పదంగా మారిన సెకి ఒప్పందంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొద్దిరోజుల క్రితం చెప్పిన మాటలివి! అధ్యయనం సంగతి ఎలా ఉన్నప్పటికీ వేల కోట్ల అదాని అవినీతి వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సెకి ఒప్పందంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకే వెడుతోంది. రానున్న ఆర్థిక సంవత్సరం కోసం విద్యుత్ నియంత్రణమండలి (ఇఆర్‌సి)కి డిస్కమ్‌లు సమర్పించిన ఎఆర్ఆర్‌లో సెకి నుండి వచ్చే విద్యుత్‌ను కూడా పరిగణలోకి తీసుకోవడంతో ఈ విషయం స్పష్టమౌతోంది. దేశ వ్యాప్తంగా వివాదం నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఆ ఒప్పందాన్ని డిస్కమ్‌లు తమ ప్రతిపాదనల్లో పొందు పరచలేవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎఆర్ఆర్ లో భాగంగా సమర్పించిన విద్యుత్ కొనుగోలు ధర అంచనాలు(పవర్ పర్చేజ్ కాస్ట్ ప్రొజెక్షన్స్)లో సెకి నుండి విద్యుత్ వివరాలను డిస్కమ్‌లు ప్రస్తావించడంతో పాటు, సెకి ఒప్పందం ఎప్పటి నుండి అమలులోకి రావాల్సిఉంది? సాప్యం ఎందుకు జరిగింది? ఎప్పటి నుండి అమలులోకి వస్తుంది? ఎంత విద్యుత్ తొలి విడతలో వస్తుందన్న అంశాలను డిస్కమ్‌లు వివరంగా పేర్కొనడం విశేషం...!



b) SECI-Solar Power- 4000 MW out of 7000 MW PSA:

With an intention to supply free Agriculture power to the farming community on sustainable basis and to reduce power procurement cost and subsidy burden on the Government, the Govt of AP and the three APDISCOMs in the state have entered into PSA with SECI on 01.12.2021 for procurement of 7000 MW (17000 MU) in three tranches effective from October_2024-3000 MW, October_2025-3000 MW and October 2026-1000 MW. The cost of procurement under this PSA is to be borne by the State Government.GoAP is also a party signatory in the PSA. The Solar power developers under the subject PSA are setting up the plants in the state of Rajasthan & Gujarat

The levelized tariff for the procurement is Rs 2.49/Unit including Trading margin, for a period of 25 years. Hon'ble APERC has approved the procurement and the PSA **vide orders dated12.04.2024**. Hon'ble CERC has adopted the tariff discovered through the process of competitive bidding conducted by M/s SECI which is a GoI undertaking. GoAP has established a separate company to channelize this solar procurement to the free supply agriculture consumers through a separate entity called AP Rural Agriculture Power Limited (APRAPL) and the same is in the process of obtaining a license and fulfilling the other establishment activities. Subsequent to fully operationalization of APRAPL, the aforesaid Power Sale Agreement will be transferred from APDISCOMs to APRAPL for supply of power to the Agricultural consumers.

As per the terms of the PSA, 3000 MW power is to be supplied from Oct'2024 in the 1st phase another 3000 MW from Oct'2025 in 2nd phase & balance 1000 MW from Oct'2026 in 3rd phase. But due to delay in completion of transmission elements by CTUIL, SECI has informed that, 1000 MW will be supplied from 15th Jan'2025 onwards, 3000 MW in 2025-26 and balance 3000 MW in 2026-27.

APCPDCL Page 15

'అదాని' పేరు ప్రస్తావించకుండానే....!

అదాని గ్రీన్ ఎనర్జీలో ఉత్పత్తయ్యే సౌర విద్యుత్‌ను ఒప్పందంలో భాగంగా సెకి రాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేయనున్న విషయం తెలిసిందే. ఈ ప్రక్రియలో భాగంగానే వేల కోట్ల రూపాయల మొత్తాన్ని గత ప్రభుత్వంలోని కీలక వ్యక్తులకు అదాని లంచంగా ఇచ్చారని అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు ఆరోపించడంతోపాటు, అక్కడి న్యాయస్థానాల్లో కేసు కూడా నమోదు చేశాయి. ఈ నేపథ్యంలోనే సెకి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలన్న డిమాండ్ తెరమీదకు వచ్చింది. తాజాగా ఇఆర్‌సికి సమర్పించిన ప్రతిపాదనల్లో అదాని పేరు ప్రస్తావించకుండా డిస్కమ్‌లు జాగ్రత్త పడ్డాయి. 'పవర్ సేల్ అగ్రిమెంట్ (పిఎస్ఎ)లో భాగంగా 'సోలార్ పవర్ డెవలపర్స్' రాజస్థాన్, గుజరాత్‌లలో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు' అని డిస్కమ్‌లు పేర్కొన్నాయి. ఇక్కడ 'సోలార్ పవర్ డెవలపర్స్' ఎవరో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీనికి ముందు ...'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌లు కలిసి కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'సెకి'తో విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నాయి' అని రాశారు. ఇది గత ప్రభుత్వ పెద్దలు చేస్తున్న వాదనే కావడం గమనార్హం.

జాప్యం ఎందుకంటే....

యూనిట్ రు.2.45 వంతును 25 సంవత్సరాల పాటు విద్యుత్ సరఫరాకు ఉద్దేశించిన ఈ ఒప్పందం ఈ ఏడాది అక్టోబర్ నెల నుండే అమలులోకి రావాల్సిఉందని డిస్కమ్‌లు ఇఆర్‌సికి నివేదించాయి. 2024 అక్టోబర్‌లో 3వేల మెగావాట్లు, 2025 అక్టోబర్‌లో 3వేల మెగావాట్లు, 2026లో వెయ్యి మెగావాట్ల చొప్పున మొత్తం ఏడు వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా కావాల్సిఉందని పేర్కొన్నాయి. అయితే, 'పవర్ డెవలపర్స్' ప్లాంట్ల నుండి గ్రిడ్‌కు అనుసంధాన పనులు పూర్తికాకపోవడంతో ఒప్పందం అమలులో జాప్యం జరిగిందని తెలిపాయి. దీంతో తొలి దశ కింద అక్టోబర్‌లో సరఫరా చేయాల్సిన 3వేల మెగావాట్లకు బదులు వెయ్యి మెగావాట్లను 2025 జనవరిలో సెకి అందిస్తుందని డిస్కమ్‌లు తెలిపాయి. రెండో దశ కింద 2025-26 3వేల మెగావాట్లు, మూడో దశ కింద 3వేల మెగావాట్లను 2026-27లో సరఫరా చేస్తాయని వివరించాయి.

సర్కారు గ్రీన్ సిగ్నల్...?

'అధ్యయనం చేస్తాం' అని ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క సమీక్షను కూడా ఈ ఒప్పందంపై నిర్వహించకపోవడం గమనార్హం. . విద్యుత్ శాఖ నుంచి కనీసం ఒప్పంద వివరాలను కూడా కోరిన దాఖలాలు కనిపించడం లేదు. అవకాశం దొరికితే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై విరుచుకుపడే టిడిపి కూటమి పార్టీల నేతలు, మంత్రులు ఈ వ్యవహారంలో పెదవి విప్పడం లేదు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కూడా దీనిపై స్పందించేందుకు సిద్ధపడటం లేదు. దీంతో సెకి ఒప్పందానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ లభించి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వచ్చిన తరువాతే డిస్కమ్‌లు ఇంత వివరంగా ప్రతిపాదన లను సమర్పించి ఉంటారని భావిస్తున్నారు.

ఫాసిజాన్ని ఆదిలోనే అడ్డుకోవాలి

ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలి :'ముఖాముఖి'లో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జనరల్ సెక్రెటరీ దీపాంకర్ భట్టాచార్య



నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

అధికారంలోకి వస్తే అనర్థాలే

ఫాసిజం అధికారంలోకి వస్తే దాన్ని తప్పించడం చాలా కష్టమనీ, ప్రారంభంలోనే దాన్ని అడ్డుకోవాలని సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ జనరల్ సెక్రటరీ దీపాంకర్ భట్టాచార్య చెప్పారు. ఆపార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడిక్కడి ప్రెస్‌క్లబ్‌లో మేధావులు, ప్రజా స్వామికవాదులతో 'ముఖాముఖి' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శంకర్, కేంద్రకమిటీ సభ్యులు ఎస్ మూర్తి, తెలంగాణ, కర్నాటక రాష్ట్ర శాఖల కార్యదర్శులు మామిండ్ల రమేష్‌రాజా, క్లిఫ్టన్‌తో పాటు సీనియర్ జర్నలిస్ట్ ఎస్ రామచంద్రమూర్తి, మల్లేపల్లి లక్ష్మయ్య, హెచ్చార్కే, పట్టు వెంకటేశ్వర్లు, బీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపాంకర్ భట్టాచార్య మాట్లాడుతూ దేశంలో బీజేపీ విస్తరణ ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదమని చెప్పారు. సమాజంలో లెఫ్ట్ ఫోర్స్‌ల ప్రభావం పెరగాల్సి ఉందన్నారు. ప్రజా పోరా టాలు, ఉద్యమాలు మరింత పటిష్టం గా నిర్మితమవ్వాలని చెప్పారు. రాజ్య విస్తరణ కోసం బీజేపీ కులాన్ని ప్రాతిపదికగా తీసుకుంటున్నదనీ, దాని అమల్లో భాగంగా మొదట ప్రజల్లో మత ప్రాతిపదికన విభజన సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నదని వివరించారు.

ఫాసిజం అధికారంలోకి వస్తే, క్రోనీ క్యాపిటలిజం పెరుగుతుం దనీ, ఇప్పుడు దేశంలో జరుగుతున్నది అదేనని విశ్లేషించారు. అన్ని రాష్ట్రా ల్లోనూ నిలువెత్తు అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్టిస్తు న్నారనీ, కానీ ఆయన చెప్పిన విధానాలను ఎక్కడా అమలు చేయట్లేదని ఆక్షేపించారు. కులరహిత ఎన్నికలు, సమాజాన్ని అంబేద్కర్ కాంక్షించారని గుర్తు చేశారు. ప్రయివేటీకరణను వ్యతిరేకిం చి, జాతీయా కరణను కోరుకున్నారని చెప్పారు. వీటిని పాలక వర్గాలు పట్టించుకోవట్లేదన్నారు. చివరకు భారత రాజ్యాంగ పీఠిక నుంచి సోషలిస్ట్, సెక్యులరిజం అనే పదాలను ఫాసిస్టులు తొలగించారని ఉదహరిం చారు. దేశంలో బీజేపీ విస్తరణను నిలువరించాలనీ, దీనికోసం వామపక్ష, ప్రజాస్వామిక, లౌకికవాద శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.